ప్రభాతనవ
SINGIDI
తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 సంచిక: 88 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



2



## భారీగా పెరిగిన ఎంబీబీఎస్ సీట్లు
2

కొత్తగా 1,010 సీట్లు అందుబాటులోకి
10,450కి చేరిన మొత్తం సీట్ల సంఖ్య

# ఈ పోలీసులకేమయింది?
ఓ పక్క అవినీతి కేసులు | మరో పక్క అక్రమ సంబంధాల ఆరోపణలు

ఇంకో వైపు బలవన్మరణాల కలకలం.. అత్యుత్తమ శిక్షణ కూడా నిర్వీర్యమవుతున్నదా..?
బలహీనతలకు రక్షకుడూ దాసోహమేనా..?... డిపార్ట్‌మెంట్ అంటే జనానికి చులకన అవుతున్నదా..?

ఖాకీ అంటే కేవలం ఓ యూనిఫాం కాదు. అది బాధ్యతకు ప్రతీక. క్రమ శిక్షణకు చిరునామా. చట్టాన్ని అమలు చేసే శక్తి. తప్పు చేసిన వారిని నిలదీసే అధికారం. అవసరమైతే దండించాల్సిన సమయం. అందుకే సామాన్యుడి తో పాటు సెలబ్రిటీలకు సైతం ఏదైనా ఆపద వస్తే ముందుగా గుర్తొచ్చేది పోలీసే. అలాంటి పోలీసు వ్యవస్థలో పనిచేసే వ్యక్తి తప్పటడుగు వేస్తే.. అది అతని వ్యక్తిగత వ్యవహారంగా మాత్రమే మిగలదు. ఆ ప్రభావం మొత్తం శాఖ ప్రతిష్ఠపైనే పడుతుంది.

(మోహన్ పూసాల)



### బలవన్మరణాల కలకలం
మరోవైపు పోలీసు శాఖలో బలవన్మరణాలకు సంబంధించిన ఘటనలు వచ్చినప్పుడు ప్రశ్నలు మరింత తీవ్రమవుతాయి.ఎంతో కఠినమైన శిక్షణ పొందిన వ్యక్తి.. ఒత్తిడిని తట్టుకోవడం నేర్చుకున్న వ్యక్తి.. అత్యవసర పరిస్థితుల్లో ఇతరులకు ధైర్యం చెప్పాల్సిన వ్యక్తి.. తానే జీవితంపై విరక్తి చెందే పరిస్థితి ఎందుకు వస్తోంది..?ఇది కేవలం వ్యక్తిగత బలహీనతగా కొట్టిపారేయలేని అంశం.డ్యూటీ ఒత్తిడి ఎంత ఉంది..? కుటుంబ సమస్యలు ఎంత ప్రభావం చూపుతున్నాయి..? రాజకీయ, అధికార ఒత్తిళ్లు ఉన్నాయా..? అంతర్గత వేధింపులు ఉన్నాయా..? సహచరుల నుంచి మద్దతు లభిస్తున్నదా.., లేదా.. ఇలాంటి ప్రశ్నలకు శాఖలోనే సమాధానాలు వెతకాల్సిన అవసరం ఉంది.

ఇటీవలి కాలంలో పోలీసు శాఖకు సంబంధించిన కొన్ని పరిణామాలు ఇదే ప్రశ్నను ప్రజల ముందుకు తెస్తున్నాయి. అవినీతి ఆరోపణలు.. వ్యక్తిగత సంబంధాలకు సంబంధించిన వివాదాలు.. బలవన్మరణాలు.. విధి నిర్వహణపై వివాదాలు.. ఇలా ఒక్కో ఘటన ఒక్కో ప్రశ్నను సంధిస్తోంది.అయితే ఇవన్నీ కొన్ని వ్యక్తుల వ్యవహారాలేనా..? లేక వ్యవస్థలో ఎక్కడో ఒకచోట లోపం పెరుగుతోందా..? అత్యుత్తమ శిక్షణ పొందిన ఖాకీలు వ్యక్తిగత బలహీనతలకు ఎందుకు లోనవుతున్నారు..? ఒక పోలీసు తప్పటడుగు వేస్తే దాన్ని అడ్డుకోవాల్సిన అంతర్గత వ్యవస్థ ఏమి చేస్తోంది..?

### అవినీతి నీడలో ఖాకీ
ప్రజల నుంచి ఒక్క రూపాయి అక్రమంగా తీసుకున్నా చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని విచారించే శాఖలోనే అవినీతి ఆరోపణలు వినిపిస్తే ప్రజల్లో అనుమానాలు తలెత్తడం సహజం.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి పోలీసు తప్పు చేశాడని చెప్పలేం. ఆరోపణ రుజువయ్యే వరకు ఎవరినీ దోషిగా చూడలేం. కానీ ఇలాంటి ఆరోపణలు పదేపదే వినిపించడం మాత్రం శాఖ ప్రతిష్ఠకు మంచిది కాదు.పోలీసు స్టేషన్‌కు వచ్చిన సామాన్యుడికి న్యాయం దొరుకుతుందా లేక డబ్బున్న వారికే ప్రాధాన్యం ఉంటుందా అనే సందేహం కలిగితే.., అక్కడే పోలీసు వ్యవస్థపై నమ్మకానికి అనుమాన బీజాలు పడతాయి.

### వ్యక్తిగత వ్యవహారాలు.. శాఖకు తలనొప్పులు..
పోలీసు కూడా మనిషే. అతనికీ వ్యక్తిగత జీవితం ఉంటుంది. కుటుంబ సమస్యలు ఉంటాయి. భావోద్వేగాలు ఉంటాయి. అయితే ఖాకీ ధరించిన తర్వాత వ్యక్తిగత ప్రవర్తనకు కూడా ఒక సామాజిక బాధ్యత ఉంటుంది.పోలీసు అధికారులపై అక్రమ సంబంధాలకు సంబంధించిన ఆరోపణలు, వ్యక్తిగత సంబంధాల వివాదాలు వెలుగులోకి వచ్చినప్పుడు అవి కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య సమస్యగా ఉండిపోవు. సోషల్ మీడియా కాలంలో క్షణాల్లో ప్రజల్లోకి వెళ్తాయి. దీంతో మొత్తం పోలీసు వ్యవస్థపైనే చర్చ మొదలవుతుంది.ఇటీవలి కాలంలో పోలీసు సిబ్బందికి సంబంధించిన వ్యక్తిగత సంబంధాల ఆరోపణలు వార్తల్లోకి రావడం కూడా ఇలాంటి చర్చకు కారణమైంది. అయితే ఆరోపణలు వేరు..

...మిగతా 2లో



## 'ఢిల్లీ డిక్లరేషన్'కు
2

# ఆమోదముద్ర
బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం

- డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ
- పహల్గామ్ దాడిని ఖండిస్తూ బ్రిక్స్ ప్రకటన
- ప్రధాని నరేంద్ర మోదీ దౌత్య విజయం
- భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు
- ఘనంగా ప్రారంభమైన బ్రిక్స్ సమావేశాలు
- పుతిన్, జిన్‌పింగ్ లకు మోదీ ఘన స్వాగతం

భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశంలో న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026 కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావేశానికి ఆతిథ్య భారత్ కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (సింగిడి)

## భారత్, చైనా కలిసి నడవాలి



2

- పరస్పరం సహకరించుకోవాలి
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వెల్లడి
- నిర్మాణాత్మక చర్చలకు మేం సిద్ధం
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- భారత ప్రధాని మోదీ ద్వైపాక్షిక భేటీ
- సరిహద్దు వివాదంపై ఇరువురు చర్చ
- ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ పర్యటన



## బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ
- తెలంగాణ భవన్‌లో 'నమూనా అసెంబ్లీ' నిర్వహణ
- కొండా సురేఖ తొలగింపుపై తలసాని తీవ్ర సెటైర్లు
- సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగానూ వ్యంగ్యాస్త్రాలు
- 100 రోజుల హామీల అమలుపైనా చురకలు

2

## ధరణి పోర్టల్‌తో
# వేలాది ఎకరాలు చెర
నిషేధిత భూముల జాబితా కొత్తది కాదు

- భూములను కొల్లగొట్టకూడదనే చట్టం
- ధరణిలో 23 వేల ఎకరాల అక్రమాలు..
- భూభారతి ఆషామాషీగా తీసుకురాలేదు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి
- 22ఏపై అసెంబ్లీలో వాడీవేడీగా చర్చ
- ఈనెల 16కు శాసనసభ వాయిదా

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు భూముల వ్యవహారం హాట్‌టాపికగామారింది. ముఖ్యంగా 22ఏ నిషేధిత భూముల జాబితా అంశం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. 22ఏకారణంగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని, భూముల రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది.

- హైదరాబాద్, సెప్టెంబర్ 12 (సింగిడి)

2





## బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా
# హైదరాబాద్
- హైదరాబాద్ వైభవాన్ని కాపాడుతాం
- సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం
- మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాక్యలు
- శాసనసభలో క్యూర్-2026 బిల్లు..

2

కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లు–2026ను మంత్రి శ్రీధర్‌బాబు శాసన సభలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్‌ను బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బిల్లు తెచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు.

- హైదరాబాద్, సెప్టెంబర్ 12 (సింగిడి)

## విదేశాల్లో చదివే విద్యార్థులకు
# గుడ్‌న్యూస్
రూ.180 కోట్లు విడుదల చేసిన తెలంగాణ సర్కార్

2



తెలంగాణ ప్రభుత్వం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భారీ ఊరట కల్పించింది. పెండింగ్‌లో ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.179.9 కోట్లను తాజాగా విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధుల కేటాయింపు జరిగింది.

- హైదరాబాద్, సెప్టెంబర్ 12 (సింగిడి)

## వినాయక మండపాలకు
# ఉచిత విద్యుత్
- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష

2



వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు.

హైదరాబాద్ (సింగిడి)

# ఎన్టీఆర్ బాటలో కేసీఆర్.. కానీ
ప్రతిపక్ష నేతగా సభకు దూరం

- రేవంత్ బూతులు వినడానికా అంటూ కేసీఆర్ వ్యాఖ్యలు
- అసెంబ్లీ బయటే ప్రజల్లోకి వెళ్లే వ్యూహమా
- సభలో ఉండాలా.. ప్రజల్లో ఉండాలా
- కేసీఆర్ ముందున్న రాజకీయ ప్రశ్న

2



తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకూడదన్న నిర్ణయానికి వచ్చినట్టుగా కనిపిస్తోంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అనుసరించిన విధానాన్ని.. ఇప్పుడు కేసీఆర్ కూడా ఎంచుకుంటున్నారా అన్న చర్చ మొదలైంది. అయితే అప్పటి పరిస్థితులు వేరు.. ఇప్పటి రాజకీయ పరిస్థితులు వేరు. మరి ఈ రెండు సందర్భాల మధ్య సంబంధం ఏంటి.. కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయం వెనుక రాజకీయ వ్యూహం ఏంటి అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

- హైదరాబాద్ బ్యూరో - సింగిడి

## 2022 నాటి ఉద్యోగాల
# నోటిఫికేషన్ రద్దు
- నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్
- త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల



**హైదరాబాద్,, సెప్టెంబర్ 12 (సింగిడి):** తెలంగాణ పబ్లిక సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి 2022లో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

2




# 'ఢిల్లీ డిక్లరేషన్'కు ఆమోదముద్ర

భారత్ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఏకాభిప్రాయం లభించడం భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందని అన్నారు. అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటి చెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదని మోదీ స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని సూచించారు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకే ప్రయత్నిస్తామని ప్రధాని తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. అధికారాలు, విశేషాధికారాలు ఉన్న అగ్ర దేశాల వ్యవస్థను రాబోయే 20 ఏళ్లలో ఒక భాగస్వామ్య వేదికగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ సభ్య దేశాల కోసం ఒక సురక్షితమైన డిజిటల్ రిపోజిటరీ (డేటాబేస్) స ష్టించగలమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సంస్కరణల దిశానిర్దేశం చేయడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను, అంగీకరించిన అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి 'బ్రిక్స్ కంటిన్యూటీ, ఇంప్లిమెంటేషన్ మెకానిజం' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కష్టకాలంలో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలకు ఈ కూటమి ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విభేధాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది. న్యూ దిల్లీ డిక్లరేషన్ లోని కీలక విషయాలు చూస్తే.. ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధనలకు విరుద్ధంగా, వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్ష సుంకాలు పెరగడంపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి ఏకపక్ష చర్యలను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధాలు, ఘర్షణలను శాంతి యుతంగా, దౌత్య పరంగా మాత్రమే పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ కూటమి స్పష్టం చేసింది. అలాగే ప్రపంచంలో నెలకున్న సమస్యలపై వివిధ దేశాలు చూసే ద క్కోణాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపాయి. దాంతోపాటు అంతర్జాతీయ సమస్యలపై శాంతి యుత చర్చలు, భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పాయి. అలాగే గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది క్రిమినల్ చర్య అని ఎప్పటికీ క్షమించరానిదాని తెలిపాయి.

## భారత్, చైనా కలిసి నడవాలి

బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దిల్లీకి వచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భారత మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఈ క్రమంలో సరిహద్దు వివాదం, వాణిజ్యం సహా పలు అంశాలపై ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో దీర్ఘకాలిక, వ్యూహాత్మక ఒప్పందాలు చేసుకుంటామని అన్నారు. అతిపెద్ద దేశాలుగా ఉన్న భారత్, చైనా కలిసి నడవాలని, అనేక విషయాల్లో పరస్పరం సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆధునిక టెక్నాలజీ సాయంతో వేగంగా పురోగతి సాధించాలని అభిప్రాయపడ్డారు. ద్వైపాక్షిక సంబంధాల దీర్ఘకాలిక అభివ ద్ధిని వ్యూహాత్మక కోణంలో ఇరుపక్షాలు ద ష్టిలో ఉంచుకోవడంతోనే చైనా-భారత్ సంబంధాలు అభివ ద్ధి చెందాయి. చైనా, భారత్‌లు భిన్నమైనవి. అయినప్పటికీ ఉమ్మడి అభివ ద్ధిని సాధించడానికి ఇరు దేశాలు పరస్పరం మద్దతు ఇచ్చుకున్నాయి. సహాయం చేసుకున్నాయి. దిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు హాజరవడం, ప్రధాని మోదీని మరోసారి కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. భారత్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు విజయవంతమైనందుకు మోదీకి నా హ దయపూర్వక అభినందనలు తెలిపారు. గత 12 ఏళ్లలో దిల్లీలో తాను పర్యటించడం ఇది రెండోసారని చైనా అధినేత షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. అదే సమయంలో భారత ప్రధాని మోదీని ఇప్పటివరకు 21 సార్లు కలిశానని గుర్తు చేసుకున్నారు. తత్ఫలితంగా తమ ఇద్దరి మధ్య అనేక ముఖ్యమైన ఏకాభిప్రాయాలు కుదిరాయని స్పష్టం చేశారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా, గ్లోబల్ సౌత్‌లో సభ్యులుగా ఇరు దేశాల ఉమ్మడి స్థానాన్ని ఈ సందర్భంగా షీ జిన్‌పింగ్ హైలైట్ చేశారు. మానవాళి ఉమ్మడి భవిష్యత్తు కోసం చైనా, భారత్‌లకు ముఖ్యమైన బాధ్యతలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. చైనా, భారత్‌లు ఒకరి సామర్థ్యాల నుంచి మరొకరు నేర్చుకుంటూ, ఉమ్మడి అభివ ద్ధిని సాధించగలవని అన్నారు. "భారత్, చైనాలు భిన్నమైన దేశాలు అయినప్పటికీ, ఉమ్మడి అభివ ద్ధిని సాధించడానికి పరస్పరం మద్దతు ఇచ్చుకున్నాయి. చైనా, భారత్ ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు. అలాగే గ్లోబల్ సౌత్‌లో కీలకమైనవి. మానవాళికి ఉమ్మడి భవిష్యత్తు కోసం ఈ రెండు దేశాలపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. నాణ్యమైన సహకారాన్ని ఇరుదేశాలు కొనసాగించాలి. మరింత సమానత్వం, సమ్మిళితత్వం, స్వేచ్ఛాయుతమైన, ఆర్థికంగా ఏకీక తమైన ప్రపంచం కోసం క షి చేయాలి. తద్వారా ప్రపంచ శాంతి, స్థిరత్వం, అభివ ద్ధికి సానుకూల శక్తిని అందించాలి. ఇరు దేశాలు ఆధునిక టెక్నాలజీ సాయంతో వేగంగా పురోగతి సాధించాలి" అని షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం అనంతరం ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించిన భారత్‌కు చైనా అందించిన మద్దతు, సహకారానికి క తజ్ఞతలు తెలియజేశారు. షీ జిన్‌పింగ్‌తో పలు అంశాలపై చర్చించానని వెల్లడించారు. నిర్మాణాత్మక చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. "మీకు (జిన్‌పింగ్‌ను ఉద్దేశించి) హ దయపూర్వక స్వాగతం పలకడం నాకు చాలా ఆనందంగా ఉంది. బ్రిక్స్ సదస్సులో మీరు చేసిన సానుకూల వ్యాఖ్యలకు ధన్యవాదాలు. బ్రిక్స్ సమిట్‌కు అధ్యక్షత వహించిన భారత్‌కు చైనా అందించిన మద్దతు, సహకారానికి నేను క తజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు మనకు ద్వైపాక్షిక సహకారంపై చర్చించే అవకాశం లభించింది" అని మోదీ స్పష్టం చేశారు. చివరిసారిగా 2019లో భారత్‌లో పర్యటించిన షీ జిన్‌పింగ్, మళ్లీ ఏడేళ్ల తర్వాత ఇండియా టూర్‌కు వచ్చారు. అంతకుముందు 2016, 2014 జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. అయితే, 2020లో గల్వాన్ లోయ ఘర్షణలతో భారత్- చైనా మధ్య సంబంధాలు తీవ్రంగా క్షీణించాయి. దీంతో 2019 తర్వాత భారత పర్యటనకు జిన్‌పింగ్ రాలేదు. ఏడేళ్ల తర్వాత మళ్లీ బ్రిక్స్ సదస్సు కోసం ఇండియాకు వచ్చారు.

## దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

**హైదరాబాద్,, సెప్టెంబర్ 12 (సింగిడి):**

తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖరారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పింఛన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కవకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి

# ఈ పోలీసులకేమయింది..?

మొదటి పేజీ తరువాయి

నేరం రుజువు కావడం వేరు అన్న విషయాన్ని మరిచి పోకూడదు.

**అత్యుత్తమ శిక్షణ.. ఆచరణలో ఎక్కడ..?**

పోలీసులకు శిక్షణలో క్రమశిక్షణ నేర్పుతారు. చట్టంపై అవగాహన కల్పిస్తారు. ఒత్తిడిని ఎదుర్కోవడం నేర్పుతారు. ప్రజలతో ఎలా వ్యవహరించాలో చెబుతారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని పెంచుతారు.అయితే శిక్షణ పూర్తయిన తర్వాత అసలు పరీక్ష మొదలవుతుంది. పోస్టింగ్.. రాజకీయ ఒత్తిళ్లు.. వ్యక్తిగత సమస్యలు.. విధి భారం.. కుటుంబ బాధ్యతలు.. అధికార వ్యవస్థలోని ఒత్తిడులు..ఇవన్నింటి మధ్య ఆ శిక్షణలో నేర్చుకున్న విలువలు ఎంతవరకు నిలుస్తున్నాయన్నదే అసలు ప్రశ్న.

**బలహీనతలకు దాసోహమేనా..?**

ఒక శాఖలో తప్పు చేసే వ్యక్తి కంటే.. ఆ తప్పును తెలిసి కూడా పట్టించుకోని వ్యవస్థ ప్రమాదకరం. పోలీసు శాఖలో ఒక అధికారి లేదా సిబ్బంది వ్యక్తిగతంగా తప్పు చేస్తే, దాన్ని సకాలంలో గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం.. ఇవన్నీ శాఖ బాధ్యత. కానీ తప్పులను కప్పిపుచ్చడం మొదలైతే..?అక్కడి నుంచే వ్యవస్థ బలహీనపడుతుంది.చిన్న తప్పును మొదట్లోనే నిలువరించకపోతే అది పెద్ద సమస్యగా మారుతుంది. ఒకరి బలహీనతకు మరో వ్యక్తి అండగా నిలిస్తే.. చివరకు ఆ బలహీనతే వ్యవస్థను బలహీనపరుస్తుంది.

**ఖాకీకి ప్రత్యేకమైన బాధ్యత**

సాధారణ ఉద్యోగి తప్పు చేస్తే అది అతని వ్యక్తిగత తప్పిదంగా మిగిలిపోయే అవకాశం ఉంది. కానీ పోలీసు తప్పు చేస్తే దాని ప్రభావం ఎక్కువ. ఎందుకంటే ప్రజలు పోలీసును కేవలం ఉద్యోగిగా చూడరు."ఈ వ్యక్తి చట్టాన్ని కాపాడతాడు" అని చూస్తారు.అందుకే పోలీసు వ్యక్తిగత ప్రవర్తన కూడా ప్రజల దృష్టిలోకి వస్తుంది. ఒక పోలీసు అవినీతికి పాల్పడితే.. "పోలీసులంతా ఇలాగే ఉంటారా?" అనే ప్రశ్న వస్తుంది. ఒక అధికారి అనైతిక వ్యవహారంలో చిక్కుకుంటే.. "ఇలాంటి వారేనా మనలను కాపాడేది?" అనే అనుమానం మొదలవుతుంది.కొద్దిమంది తప్పిదాలకు మొత్తం శాఖ మూల్యం చెల్లించాల్సి రావడం ఇదే ప్రమాదం.

**'డిపార్ట్‌మెంట్' జనానికి చులకన అవుతున్నదా..?**

పోలీసులంటే ఒకప్పుడు ప్రజల్లో భయం మాత్రమే కాదు.. ఒక రకమైన గౌరవం కూడా ఉంటుంది.

ఆపదలో పోలీసు వస్తే సమస్య పరిష్కారం అవుతుందని నమ్మకం ఉండేది. ఇప్పుడు ఆ నమ్మకంలో ఎక్కడైనా అప నమ్మకం చోటు చేసుకుంటున్నదా .. అనేదే అసలైన ప్రశ్న. సోషల్ మీడియా కాలంలో ఒక పోలీసు తప్పిదం దాచిపెట్టడం అంత సులువు కాదు. ఒక వీడియో.. ఒక ఆడియో.. ఒక ఫిర్యాదు.. ఒక ఆరోపణ.. నిమిషాల్లో వేల మందికి చేరుతుంది. నిజానిజాలు తేలకముందే తీర్పులు కూడా వచ్చేస్తాయి. అందుకే పోలీసు శాఖకు న్యాయబద్ధమైన చర్యలతో పాటు పారదర్శకత కూడా అత్యవసరం.

**పోలీస్ ను బలహీనపరిచేది ఎవరు..?**

ఇది కేవలం పోలీసులనే నిందించే కథ కాదు. పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు ఉంటే.. అది కూడా వ్యవస్థను దెబ్బతీస్తుంది. పోస్టింగ్‌ల కోసం పైరవీలు ఉంటే.. నిజాయితీ దెబ్బతింటుంది. వ్యక్తిగత విధేయతకు ప్రాధాన్యం పెరిగితే.. వృత్తి నైపుణ్యం వెనక్కి వెళ్తుంది.అదే సమయంలో పోలీసు సిబ్బంది కూడా తమ బాధ్యతను మరిచిపోవడానికి ఎలాంటి కారణం లేదు.ప్రజల కోసం పనిచేసే శాఖ.. ప్రజల నమ్మకాన్ని కోల్పోయేలా చేసే ప్రతి చర్యను తానే ముందుగా ప్రశ్నించుకోవాలి.

**ప్రజల ప్రశ్నలకు సమాధానం..?**

పోలీసులు నేరస్తులను పట్టుకుంటున్నారు. క్లిష్టమైన కేసులను ఛేదిస్తున్నారు. ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్నారు. అడవుల్లో ఆపరేషన్లు చేస్తున్నారు. మత్తు పదార్థాలపై పోరాడుతున్నారు. సైబర్ నేరాలను ఛేదిస్తున్నారు. అందుకే పోలీసు శాఖలో సామర్థ్యం లేదని చెప్పలేం. ఎంతో సామర్థ్యం ఉంది. శిక్షణ ఉంది. సాంకేతికత ఉంది. అనుభవం ఉంది. అయితే అప్పుడప్పుడూ బయటకు వస్తున్న కొన్ని పరిణామాలు మాత్రం మరో ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి.ఒకప్పుడు పోలీసు స్టేషన్ గుమ్మం కనిపిస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావించేవారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం పోలీసు శాఖకు ఉన్న అతి పెద్ద బాధ్యత.అవినీతి ఆరోపణలు వచ్చినా.. వ్యక్తిగత వ్యవహారాలు వివాదాస్పదమైనా.. బలవన్మరణాలు జరిగినా.. విధి నిర్వహణపై ప్రశ్నలు వచ్చినా.. ప్రతి ఘటనను "అది వ్యక్తిగత విషయం" అంటూ పక్కన పెట్టడం సరైన విధానం కాదు.

**నిజం తేలాలి.**

నిజం ఏదో తేల్చాలి. తప్పు ఉంటే చర్య తీసుకోవాలి. బలహీనత ఉంటే దిద్దాలి. ఒత్తిడి ఉంటే తొలగించాలి. వ్యవస్థలో లోపం ఉంటే సరిచేయాలి.లేకపోతే.. ఖాకీపై ప్రజల నమ్మకమే ప్రశ్నార్థకమవుతుంది.అందుకే ఇప్పుడు ప్రజల మనసుల్లో మెదులుతున్న ప్రశ్న ఒక్కటే—

**"ఈ పోలీసులకు ఏమయ్యింది..?"**

ఖాకీ బలహీనపడిందా..?

**లేక ఖాకీని నడిపించే వ్యవస్థలోనే ఎక్కడో బలహీనత మొదలైందా..?**

**సమాధానం చెప్పాల్సింది పోలీసులు మాత్రమే కాదు.. మొత్తం వ్యవస్థ.**

# ఎన్టీఆర్ బాటలో కేసీఆర్.. కానీ

**అప్పుడు ఎన్టీఆర్..**

గతంలో సీనియర్ ఎన్టీఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో.. సుమారు రెండేళ్లపాటు అసెంబ్లీకి హాజరయ్యారు. అయితే ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆరోపిస్తూ.. ఇక సభకు రానని తేల్చి చెప్పారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబును ఉంచి.. తాను అసెంబ్లీకి దూరంగా ఉండి ప్రజల్లోకి వెళ్లారు. చైతన్య రథంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యారు.

**ఇప్పుడు కేసీఆర్..**

ఇటీవల కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు కూడా ఇదే దిశగా సంకేతాలు ఇస్తున్నాయి. రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడే భాషపై స్పందిస్తూ.. "రేవంత్ బూతులు వినడానికి అసెంబ్లీకి రావాలా" అంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు. అంటే.. అసెంబ్లీకి రావడం లేదన్న విషయాన్ని ఆయన చెప్పకనే చెప్పినట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ఎన్టీఆర్‌తో సంబంధం ఏంటి..**

అయితే ఇప్పుడు అసలు ప్రశ్న ఇదే. అప్పటి సందర్భం వేరు కదా.. మరి ఇప్పటి పరిస్థితిని ఎన్టీఆర్ నిర్ణయంతో ఎందుకు పోల్చాలి? ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని రాజకీయాలు చేసిన నేతగా కేసీఆర్‌కు ఉన్న అనుబంధం ఇక్కడ ప్రస్తావనకు వస్తోంది. అంతేకాదు.. ఎన్టీఆర్ పేరునే తన కుమారుడికి పెట్టడం కూడా ఆయనకు ఉన్న ఆ అభిమానానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. అలాంటి ఎన్టీఆర్‌ను రాజకీయంగా ఆదర్శంగా తీసుకున్న కేసీఆర్.. ఆయన అనుసరించిన విధానంలోనే ఇప్పుడు అడుగులు వేస్తున్నారా అన్న చర్చ మొదలైంది. అయితే ఇక్కడ ఒక కీలకమైన తేడా ఉంది. ఎన్టీఆర్ సభకు దూరంగా వెళ్లిన సమయంలో.. ప్రతిపక్ష నేతగా చంద్రబాబును కొనసాగించారు. కానీ ఇప్పుడు కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఉండగానే అసెంబ్లీకి దూరంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది.

**కేసీఆర్‌కు నష్టం తెలుసా..**

ఓ ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రాకపోతే వచ్చే నష్టమేంటో కేసీఆర్‌కు తెలియదా అన్నదీ మరో ప్రశ్న. ప్రతిపక్ష నేతగా సభలో ఉండటం.. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం.. ప్రజా సమస్యలను ప్రస్తావించడం ఎంత కీలకమో ఆయనకు బాగా తెలుసన్న అభిప్రాయం ఉంది. అయినా.. అసెంబ్లీకి దూరంగా ఉండే మార్గాన్ని ఎంచుకుంటే.. దాని వెనుక ఏదో ఒక రాజకీయ ఆలోచన ఉండొచ్చన్న చర్చ సహజంగానే మొదలవుతోంది.

**అసలు ప్రశ్న ఇదే..**

కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదా రాకపోవడం మాత్రమే అసలు అంశం కాదు. ప్రతిపక్ష నేతగా ఆయన ఎంచుకున్న ఈ మార్గం ప్రజలకు ఎంత ఉపయోగం చేస్తుంది అన్నదే కీలకమైన ప్రశ్న. ఎన్టీఆర్ అప్పట్లో సభను బహిష్కరించి ప్రజల్లోకి వెళ్లారు. కేసీఆర్ కూడా ఇప్పుడు అదే బాటను ఎంచుకుంటున్నారా అన్న చర్చ అందుకే తెరపైకి వస్తోంది.

**అప్పటి పరిస్థితులు వేరు..**

అయితే రెండు సందర్భాలను పూర్తిగా ఒకేలా చూడలేం. అప్పటి రాజకీయ పరిస్థితులు వేరు.. ఇప్పుడు పరిస్థితులు వేరు. ప్రస్తుతం అధికారాన్ని ప్రశ్నించాల్సిన ప్రధాన వేదిక అసెంబ్లీ. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రతిపక్ష నేతపై ఉంటుంది. ఆ బాధ్యతను సభలో ఉండి నిర్వర్తించాలా.. లేక సభ బయట ప్రజల్లో ఉండి నిర్వర్తించాలా అన్నది ఇప్పుడు కేసీఆర్ ముందున్న రాజకీయ ప్రశ్న.

**ఎందుకు ఈ నిర్ణయం..**

అయితే కేసీఆర్ తీసుకుంటున్న ఈ నిర్ణయం వెనుక కారణమేంటి అన్నదే ఇప్పుడు ఆసక్తిని పెంచుతోంది. ఇది రేవంత్‌రెడ్డిపై అలకతో తీసుకున్న నిర్ణయమా.. లేక రాజకీయ వ్యూహంలో భాగమా.. లేక తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నమా అన్నది చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీకి దూరంగా ఉండటం ద్వారా ప్రజల్లోకి మరింతగా వెళ్లాలని కేసీఆర్ భావిస్తున్నారా.. లేక సభలోనే ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన రాజకీయ బాధ్యతకు భిన్నమైన మార్గాన్ని ఎంచుకుంటున్నారా అన్నది ఇప్పుడు చూడాలి. కేసీఆర్ నిర్ణయం వెనుక అసలు ఉద్దేశం ఏంటన్నదానికి.. రాబోయే రోజుల్లో చోటుచేసుకునే రాజకీయ పరిణామాలే సమాధానం చెప్పాలి.

## భారీగా పెరిగిన ఎంబీబీఎస్ సీట్లు

**హైదరాబాద్,, సెప్టెంబర్ 12 (సింగిడి):**

తెలంగాణ వైద్య విద్యలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో కొత్తగా 1,010 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో 2026--27 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 66 మెడికల్ కాలేజీల్లో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 10,450కి చేరింది. దేశవ్యాప్తంగా మెడికల్ సీట్ల వివరాలతో మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన సీట్ మ్యాట్రిక్స్‌లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. తాజా పెంపుతో అత్యధిక ఎంబీబీఎస్ సీట్లు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఐదో స్థానానికి చేరింది. రాష్ట్రంలో ప్రస్తుతం 36 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 4,400 సీట్లు ఉన్నాయి. వీటిలో 4,290 సీట్లు గత సీట్లకు రెన్యువల్ కాగా.. కొత్తగా మరో 110 సీట్లు పెరిగాయి. మహబూబ్‌నగర్, సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 25 చొప్పున, నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆదిలాబాద్ రిమ్స్‌లో 30 చొప్పున సీట్లు పెరిగాయి. రాష్ట్రంలోని 30 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో మొత్తం 6,050 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 5,150 సీట్లు రెన్యువల్ కాగ.., కొత్తగా 900 సీట్లు చేరాయి.

## విదేశాల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్

ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,008 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విడుదలైన నిధుల్లో అత్యధికంగా ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 1,063 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.76.1 కోట్లు కేటాయించారు. అలాగే, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా 1,193 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.48.4 కోట్లు, 573 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.36.9 కోట్లు, మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యా నిధి కింద 179 మంది బీసీ విద్యార్థులకు రూ.18.4 కోట్లు అందజేయనున్నారు. ఇప్పటికే స్కాలర్‌షిప్‌లు మంజూరైన లబ్ధిదారులందరికీ చెల్లింపులు పూర్తయ్యాయని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో తమ చదువును ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు ఈ నిధులు దోహదపడతాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

## 2022 నాటి ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

మొత్తం 544 ఖాళీల భర్తీకి ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కమిషన్ వెబ్‌నోట్ ద్వారా వెల్లడించింది. తెలంగాణ పబ్లిక సర్వీస్ కమిషన్ 2022 డిసెంబర్ 31వ తేదీన కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీ కోసం బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 544 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. అన్ని పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన తర్వాత 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో ఈ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. కొత్త నోటిఫికేషన్‌ను ప్రస్తుత నిబంధనలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా రూపొందించే అవకాశం ఉంది. కమిషన్ వెబ్‌నోట్ ప్రకారం.. 2022 డిసెంబర్ 31వ తేదీన జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను తక్షణమే రద్దు చేశారు. 544 ఖాళీలకు సంబంధించిన ఈ నోటిఫికేషన్ ఇక చెల్లుబాటు కాదని అభ్యర్థులు గుర్తించాలని కమిషన్ సూచించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో గతంలో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ ఆధారంగా నియామక ప్రక్రియ కొనసాగదని అభ్యర్థులు గమనించాలి.

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివ ద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా హైదరాబాద్

రాబోయే 30 ఏళ్ల అవసరాల ద ష్ట్యా క్యూర్ చట్టంలో మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడే విధంగా చేయాలనే ఉద్దేశంతో మూసీ పునరుజ్జీవం చేపట్టామని తెలిపారు. బెంగుళూరు, ముంబై, దిల్లీ మాదిరిగా హైదరాబాద్ మహా నగరపాలిక సంస్థ చట్టంలో సెక్షన్లు తగ్గించే ప్రణాళిక చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్ విస్తరణ పెద్ద ఎత్తున జరుగుతోందని, రాబోయే 30 ఏళ్ల అవసరాల ద ష్ట్యా మరింత సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం తీసుకువచ్చినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ గత వైభవాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపొందించుకుని ముందుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. లక్ష్య సాధనకు హైదరాబాద్ మరింత అధునాతనంగా అంతర్జాతీయ స్థాయికి చేరాలని అన్నారు. ప్రపంచ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్ ఎదగాలన్నారు. పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించే స్థాయికి మనం ఎదగాలని పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ నినాదంతో రాష్ట్ర అభివ ద్ధికి చర్యలున్నాయని గుర్తు చేశారు.క్యూర్' తెలంగాణ ఆర్థిక ప్రగతికి అత్యంత కీలక ప్రాంతమని, రాష్ట్ర విస్తీర్ణంలో చిన్నదైనా తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో క్యూర్ పాత్ర పెద్దదని శ్రీధర్ బాబు వివరించారు. 2025-26లో తెలంగాణ జీఎస్‌డీపీ రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, క్యూర్ పరిధిలో 10.7 శాతం వ ద్ధి నమోదైనట్లు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ సేవా రంగానికి సంబంధించి 68.6 శాతం వ ద్ధి నమోదైందని అన్నారు. సేవా రంగం, పెట్టుబడులు, ఉపాధికి ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ ఉందని అన్నారు. క్యూర్ పరిధి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు ఆర్థిక ఉత్పత్తిలో తొలి 3 స్థానాల్లో ఉన్నాయన్నారు. క్యూర్ ప్రాంతంలో పరిపాలన వ్యవస్థను భవిష్యత్ అవసరాల మేరకు పునర్నిర్మించాలన్నారు. హైదరాబాద్‌లో రవాణా కోసం కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ చేశామని శ్రీధర్ బాబు తెలిపారు. రాబోయే 30 ఏళ్ల అవసరాల ద ష్ట్యా క్యూర్ చట్టం పని చేస్తుందని అన్నారు. మూసీ పునరుజ్జీవం తొలి దశకు రూ.7,345.12 కోట్లతో అనుమతులు తీసుకున్నట్లు వివరించారు. 20 టీఎంసీల గోదావరి జలాలు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

**హైదరాబాద్,, సెప్టెంబర్ 12 (సింగిడి):**

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, 3 రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచి వేసి వచ్చాను. బీసీ బిడ్డనైన నేను సీఎం అయ్యాక, ఆమెను కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించారు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు. తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల ప్రవర్తన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై చర్చకు పట్టుబట్టినందుకు గాను, సెప్టెంబర్ 9న కేటీఆర్‌తో సహా 22 మంది ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌కు నిరసనగానే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ వేదికపై, ప్రభుత్వం చర్చకు అనుమతించని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

## ధరణి పోర్టల్‌తో వేలాది ఎకరాలు చెర

తాజాగా అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గణాంకాలతో బీఆర్ఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 22ఏ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా అభివ ద్ధి చెందిందని, భూముల విలువలు భారీగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతోందని విమర్శించారు. ఈ ఆరోపణలకు అసెంబ్లీ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమాధానమిచ్చారు. 22ఏ కారణంగా రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రాబడి తగ్గిపోయాయన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన గణాంకాలను వెల్లడించారు. మంత్రి అసెంబ్లీకి తెలిపిన వివరాల ప్రకారం.. 2025 ఏప్రిల్, మే, జూన్, జులై, ఆగస్టు ఐదు నెలల కాలంలో రాష్ట్రంలో మొత్తం 4,90,478 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యాయన్నారు. అదే ఐదు నెలల కాలాన్ని 2026లో పరిశీలిస్తే 5,10,273 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. అంటే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 19,795 డాక్యుమెంట్లు అదనంగా రిజిస్టర్ అయ్యాయని మంత్రి వివరించారు. ఇక రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని పరిశీలించినా తగ్గుదల కనిపించలేదని మంత్రి పొంగులేటి తెలిపారు. 2025లో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలల్లో రూ.6,216 కోట్ల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. అదే 2026లో ఐదు నెలల కాలంలో రూ.7,575 కోట్ల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. అంటే గత ఏడాదితో పోలిస్తే రూ.1,359 కోట్ల అదనపు ఆదాయం వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ గణాంకాలను ప్రస్తావిస్తూ 22ఏ వల్ల రిజిస్ట్రేషన్లు, ఆదాయం తగ్గిపోయాయన్న బీఆర్ఎస్ ఆరోపణలను మంత్రి పొంగులేటి తిప్పికొట్టారు.

ప్రభాతవన సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 13-9-2026

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఉత్సవ కమిటీ



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సింగిడి):** వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉత్సవ కమిటీ, పోలీసులు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా చర్యలు కోవాలని సమాలోచన చేశారు. నిమజ్జనం కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టడానికి సహకరించాలని తెలంగాణ శాసన సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరిన ఉత్సావ కమిటీ సభ్యులు సానుకూలంగా స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. వికారాబాద్ పట్టణంలో జరగబోయే వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని వికారాబాద్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులను కోరడం జరిగింది. ఇందులో భాగంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాధవ రెడ్డి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కమిటీ సభ్యులు శివరాజ్ అనిల్, వివేకానంద్ రెడ్డి, వికారాబాద్ పట్టణ సీ ఐ రఘు కుమార్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహా రెడ్డి, మున్సిపల్ డి ఈ, ఆర్ అండ్ బి శాఖ, ఏ ఈ సిబ్బంది, విద్యుత్ శాఖ ఏ ఈ సిబ్బంది, తదితరులు పాల్గొని వికారాబాద్ పట్టంలోని వినాయక నిమజ్జనం రూట్ మ్యాప్ ప్రాంతంలోని రోడ్లను, విద్యుత్ వైర్ల పరిశీలన, ఎబ్బమూరు చెరువు దగ్గర నిమజ్జనం ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. గుంతల రోడ్ల మరమ్మతులు, విద్యుత్ వైర్ల సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం వివిధ శాఖల అధికారులు ఉత్సాహ కమిటీకి సహకరించాలని కోరడం జరిగింది. అదేవిధంగా వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య నిమజ్జనం కార్యక్రమాన్ని పగడ్బందీగా చేపట్టడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వబడం జరిగిందని కమిటీ అధ్యక్షుడు మాధవరెడ్డి తెలిపారు.

## బస్సు సెల్టర్ ప్రారంభించిన మున్సిపల్ ఛైర్పర్సన్ అనన్య



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సింగిడి):** ప్రజలకు ప్రయాణ సౌకర్యార్థం వికారాబాద్ పట్టణంలోని వార్డు నెంబర్ 29 ప్రాంగణంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి తో పాటు ఇతర కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షించేందుకు సెల్టర్ లేక ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ఈ సెల్టర్ నిర్మాణం చేయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాపు శశిరేఖ, మధుకర్ తోపాటు ఇతర కౌన్సిలర్లు హీరేకర్ రాకేష్, దుర్గం మల్లికార్జున్ గౌడ్, మున్నూరు పుష్పలత, శ్రీకాంత్, కాకి విజయలక్ష్మి, నాగరాజ్, వినోద్, ఎరుకల సుధాకర్, మునిసిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై కృషి చేద్దాం

### మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్



**జవహర్ నగర్, సెప్టెంబర్ 12 (సింగిడి):** సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని, ఓపెన్ నాలాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్లో జోనల్ కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు సాఫీగా వెళ్ళేందుకు తక్షణమే నిధులు కేటాయించి అభివృద్ధిచేస్తామని అన్నారు. అనంతరం న్యూ వెంకటేశ్వరకాలనీ, ముత్తుస్వామికాలనీ ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మాధవాచారి, మాజీ కార్పొరేటర్ బాబు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ బాధితుల ఎక్స్‌గ్రేషియా నిధులు అందించాలి



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సింగిడి):** కులాంతర వివాహితుల ప్రోత్సాహకాల నిధులు విడుదల చేయాలనీ కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ గవినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గత మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ దౌర్జన్యాల నిరోధక చట్టం ( పి వో ఏ యాక్ట్ ) కింద నమోదైన కేసుల బాధితులకు అందాల్సిన ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియా మరియు కులాంతర వివాహం చేసుకున్న జంటలకు అందాల్సిన ఆర్థిక సహాయం అందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాధితులు జిల్లాలో వివిధ ఘటనల్లో బాధితులుగా మారిన కుటుంబాలకు చట్ట ప్రకారం వెంటనే అందాల్సిన పరిహారం మూడేళ్లుగా బడ్జెట్ విడుదల కాక నిలిచిపోయిందని అన్నారు. దీనివల్ల నిరుపేద బాధితులకు ఆర్థికపరమైన వె సలు బాటు లేకుండాపోయిందని అన్నారు. కులాంతర వివాహితుల ప్రోత్సాహకాలు సమాజంలో కుల నిర్మూలనను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రకటించిన కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతులు (ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ బెనిఫిట్స్ ) కూడా గత మూడేళ్లుగా బకాయిలుగానే మిగిలిపోయాయని తెలిపారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిధుల మంజూరులో జరుగుతున్న జాప్యం వల్ల వందలాది మంది లబ్దిదారులు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కర్రే మంజునాథ్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్టు




**కొల్చారం సెప్టెంబర్ 12 (సింగిడి):** ముదిరాజ్ లను బీసీ డీ నుండి , బీసీఏలోకి మార్చాలని రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులందరూ అసెంబ్లీ ముట్టడిని చేస్తున్న సందర్భంలో మండల కేంద్రమైన కొల్చారంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ముదిరాజ్ నాయకుల ను ముందస్తు అరెస్టు చేశారు. ఇలాంటి ముందస్తు అరెస్టులు చేయడం ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని, రాష్ట్రంలోని ముద్దిరాజులందరికీ సరియైన న్యాయం జరిగేంత వరకు తమ వంతు పోరాటాన్ని సాగిస్తామని శాంతియుతంగా జరిగే ఈ కార్యక్రమాన్ని పోలీసు యంత్రాంగం చేత అనగదొక్కే విధంగా సరియైన పద్ధతి కాదని, కొల్చారం మండల ముదిరాజ్ సంగం యువత అధ్యక్షుడు రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రమేష్, మహేష్, పుల్లబోయిన దుర్గేష్, సారా సుదర్శన్, చింతల యాదగిరి, ఉషయ్య, నర్సింలు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు .

# వసూళ్లు, బకాయిల వివరాలు గ్రంథాలయ సంస్థకు అందజేయాలి

### మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి

### గ్రంథాలయ సెస్ వసూళ్లపై సమీక్షా సమావేశం





**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 12 (సింగిడి):** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో గ్రంథాలయ సెస్ వసూళ్లు, పెండింగ్ బకాయిల చెల్లింపులు గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై సమీక్షా సమావేశం ఉదయం 11.30 గంటలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఫైజన్ అహ్మద్ అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఛైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా, సంబంధిత మున్సిపాలిటీల కమిషనర్లు కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ పేరం సురేష్ బాబు పాల్గొన్నారు. మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలు ఇతర స్థానిక సంస్థల నుండి గ్రంథాలయ సెస్‌ను సక్రమంగా, సకాలంలో వసూలు చేసి జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ చేయవలసిన అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సెస్స్ కమిటి ఛైర్మన్ ఫైజన్ అహ్మద్ మాట్లాడుతూ, వివిధ మున్సిపాలిటీల వద్ద పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్ బకాయిలను ప్రాధాన్యతతో చెల్లించాలని సూచించారు. ముఖ్యంగా బకాయిలను ప్రతి నెల రూ. 2.00 లక్షల చొప్పున చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధిత మున్సిపాలిటీల అధికారులు అంగీకరించి, నిర్ణీత విధానంలో బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రతి మున్సిపాలిటీ గ్రంథాలయ సెస్ వసూళ్లు, బకాయిలు చెల్లింపుల వివరాలను క్రమం తప్పకుండా జిల్లా గ్రంథాలయ సంస్థకు అందజేయాలని నిర్ణయించబడింది. పెండింగ్‌లో ఉన్న బకాయిల వివరాలను సంస్థల వారీగా సేకరించి, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా వాటిని సకాలంలో వసూలు చేయాలని సూచించారు. సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి గతంలో ప్రతి నెల సుమారు రూ. 5.00 లక్షలు గ్రంథాలయ సెస్‌గా చెల్లించబడుచుండగా, ఏప్రిల్, 2026 నుండి ఇప్పటి వరకు సంబంధిత సెస్ మొత్తం అందకపోవడంపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయవలసిందిగా సంబంధిత అధికారులకు లేఖలు రాసి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ. 4.00 కోట్లు గ్రంథాలయ సెస్ వసూలు చేయాలని బడ్జెట్‌లో లక్ష్యంగా నిర్ణయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, 2026 నుండి ఆగస్టు, 2026 వరకు రూ. 5.00 కోట్లకు పైగా గ్రంథాలయ సెస్ వివిధ స్థానిక సంస్థల నుండి వసూలు కావడం పట్ల సమావేశం సంతృప్తి వ్యక్తం చేసింది. మిగిలిన ఆర్థిక సంవత్సరంలో కూడా వసూళ్లను మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన బడ్జెట్ లక్ష్యాన్ని మించి అధిక మొత్తంలో గ్రంథాలయ సెస్ వసూలు చేయుటకు అన్ని స్థానిక సంస్థలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా చెల్లించబడుతున్న గ్రంథాలయ పన్ను/సెస్‌కు సంబంధించి కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఈ-సేవా కేంద్రాల ద్వారా చెల్లించబడిన గ్రంథాలయ పన్ను వివరాలు సంబంధిత మొత్తాలపై అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఈ-సేవా అధికారులకు లేఖలు పంపేందుకు తగిన ఫైల్‌ను సమర్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పేరం సురేష్ బాబు కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్లను కోరారు. ప్రజలకు చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం, వార్తాపత్రికలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మరియు ఇతర ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక సంస్థలు సహకరించాలని సూచించారు. గ్రంథాలయ సెస్ ద్వారా లభించే ఆదా యం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు మెరుగైన సౌకర్యాల కల్పన, నూతన గ్రంథాలయ సేవల విస్తరణ, విద్యార్థులు యువతకు అవసరమైన అధ్యయన సదుపాయాల కల్పనకు ఎంతో ఉపయోగపడుతుందని ఛైర్మన్ శ్రీ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రంథాలయ సెస్ వసూళ్ల పురోగతి, పెండింగ్ బకాయిలు మరియు చెల్లింపుల పరిస్థితిని ప్రతి మూడు నెలలకు ఒకసారి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పరిశీలించాలని సమావేశంలో నిర్ణయించబడింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సంబంధిత అధికారులు సమర్థవంతంగా అమలు చేసి, గ్రంథాలయ సెస్‌ను పూర్తిస్థాయిలో సకాలంలో వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజన్ అహ్మద్ సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధి ద్వారా విద్యార్థులు, యువత ప్రజలకు మెరుగైన విజ్ఞాన సేవలు అందించాలనే లక్ష్యంతో అన్ని స్థానిక సంస్థలు జిల్లా గ్రంథాలయ సంస్థతో సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### సిపి రష్మీ పెరుమాళ్



**సిద్ధిపేట బ్యూరో, సెప్టెంబర్ 12 (సింగిడి):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ , ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల మార్గదర్శకాలను పాటించాలని స్పష్టం చేశారు. వినాయక మండపాలను ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా ముందస్తు సమాచారం అందించి, సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఇంటిమేషన్ ఫారంలను సబ్మిట్ చేయాలన్నారు. రహదారులు, ప్రజల వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మండపాలను ఏర్పాటు చేయరాదన్నారు. ప్రతి మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందాలన్నారు. షార్ట్ సర్క్యూట్ , అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజెలు మరియు అధిక శబ్దంతో కూడిన లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదన్నారు. ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం, వివాదాస్పద పాటలు ప్రసారం చేయకూడదు అని సూచించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాల నిమజ్జనానికే ప్రాధాన్యత ఇవ్వాలి అని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దన్నారు. నిర్ధారణ లేని సందేశాలు, వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దన్నారు. మండపం బాధ్యతలు చూసుకోవడానికి ఎల్లవేళలా ప్రత్యేక వాలంటీర్లు అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితి ఎదురైతే లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్-112 నంబరుకు లేదా సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 12 (సింగిడి):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సూచనల మేరకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నేరేడ్‌మెట్ చౌరస్తా లో వడ్డే ఓబన్న విగ్రహంను ఏర్పాటు చేయలని కోరుతూ శుక్రవారం వడ్డెర సంఘం, వడ్డే ఓబన్న కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం, వడ్డే ఓబన్న కమిటీ సభ్యులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని, ఆయన సేవలు, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసేలా నేరేడ్‌మెట్‌లో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయమని కోరగా వడ్డెర సమాజం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు అధికారులు సానుకూలంగా స్పందించి, అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న కమిటీ సభ్యులు వేముల రాజు, వేముల నర్సింహా, ఓర్స్ పరుశరామ్, గిరిశెట్టి రాజు, వేముల శ్రీను, బొంత శ్రీను, మల్కాజిగిరి వడ్డెర సంఘం, వడ్డే ఓబన్న కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి



**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 12 (సింగిడి):** రాబోయే ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు తదితర సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కనీస మద్దతు ధర, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానానికి సంబంధించిన వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం గుర్తించిన సన్న రకం ధాన్యం వివరాలను పోర్టల్‌లో ఖచ్చితంగా నమోదు చేసి, సంబంధిత కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ఎటువంటి జాప్యం లేకుండా కల్పించాలన్నారు. డీఆర్డీవో, సహకార శాఖలు సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కేంద్రాలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన 16 మౌలిక సదుపాయాల ప్రమాణాలు తప్పనిసరిగా అమలయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులతో ముందస్తు సమన్వయం చేసుకుని, ప్రారంభంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన హమాలీలు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిబంధనలు, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, గ్రేడింగ్ తదితర అంశాలను కచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని చెప్పారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, ఇన్‌చార్జి డీఎం సివిల్ సప్లైస్ స్వప్న, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి మహమ్మద్ రియాజుద్దీన్, డీసీసీవో సుధాకర్ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 18--55 ఏళ్ల బీసీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ

### ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12 (సింగిడి):** జిల్లాలోని బీసీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం అందించేందుకు ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథకం కింద ఉచిత కుట్టుమిషన్ల పంపిణీకి అర్హులైన మహిళలు సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మహిళలు http://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 15 చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు 18 నిండి 55 సంవత్సరాల లోపు ఉండాలని, నిరుద్యోగ మహిళలు, నిరుపేదలు, నిరాధారణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులు, అనాధ మహిళలకు, టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. నివాసం, కులం, ఆదాయం, ఆధార్, విద్యార్హత, టైలరింగ్ శిక్షణకు సంబంధించిన ధ్రువపత్రాలు, తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత తప్పనిసరి అని, ఎక్కువ దరఖాస్తులు వస్తే కనీస విద్యార్హత ఐదవ తరగతి పాసైన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణులకు 1.50 లక్షలు, పట్టణ వాసులకు రెండు లక్షల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీసీ స్వయం ఉపాధి పథకం కింద ఆర్థిక లబ్ధి పొందిన వారు అర్హులు కాదని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు దరఖాస్తులను సంబంధిత వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని కుల, ఆదాయ, నివాస, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, విద్యార్హతలు, టైలరింగ్ శిక్షణ, అనుభవం తదితర ధ్రువీకరణ పత్రాలతో గ్రామీణులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, పట్టణ ప్రాంతవాసులు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ఈ నెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# యుసిఎఫ్ఐ 40వ వార్షిక కన్వెన్షన్‌లో టీజీఎస్ ఆర్టీసీకి అవార్డుల పంట

- విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి అభినందన
- ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (సింగిడి):** సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా (క్యూసిఎఫ్ ఐ) హైదరాబాద్ చాప్టర్ నిర్వహించిన 40వ వార్షిక కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్స్ ( సీసీ క్యు సి 2026) సెప్టెంబర్ 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లోని హోటల్ మేరీగోల్డ్‌లో ఘనంగా ముగిశాయి. ఈ రెండు రోజుల సదస్సులో వివిధ సంస్థల నుండి 200 కంటే ఎక్కువ బృందాలు పాల్గొని నాణ్యతా ప్రమాణాల పెంపు, పని ప్రదేశంలో వినూత్న మార్పులు, ఉత్పాదకత పెరుగుదల , అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించాయి. ఈ కన్వెన్షన్‌లో టీజీఎస్ ఆర్టీసీ ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్ నుండి పాల్గొన్న 4 బృందాలు విశేష ప్రతిభ కనబరిచాయి. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా వ్యయ నియంత్రణ (కాస్ట్ కంట్రోల్) పై టీజీఎస్ ఆర్టీసి అవలంబిస్తున్న ఉత్తమ విధానాలను ప్రదర్శించి, 4 బృందాలు ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డులను గెలుచుకున్నాయి. త్వరలోనే ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో ఈ బృందాలు టీజీఎస్ ఆర్టీసీ తరపున ప్రాతినిధ్యం వహించనున్నాయి. ఈ ముగింపు సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ ఆర్‌టీఐ కమీషనర్ బి. అయోధ్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు అభినందనలు తెలిపారు. సామూహిక ఆలోచనలు, జట్టుకృషి, ఉద్యోగుల భాగస్వామ్యంతో అసాధారణ ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. నాణ్యతను కేవలం ఒక లక్ష్యంగా కాకుండా రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని, ఉత్తమ విధానాలను పంచుకోవడానికి వివిధ పరిశ్రమల మధ్య సహకారం పెరగాలని, సంస్థాగత లక్ష్యాలను 'ఆత్మనిర్భర్ వికసిత్ భారత్' ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. అవార్డులు సాధించిన సిబ్బందిని టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి అభినందించారు. నాణ్యత ప్రమాణాలను పెంపొందించి తెలంగాణలో మెరుగైన ప్రజా రవాణా ను ప్రజలకు చేరువ చేస్తామని ఎండీ నాగిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఈడీ సిహెచ్. వెంకన్న, సిఎమ్ఈ జానీరెడ్డి, డబ్ల్యూఎం జి. ఎన్ పవిత్ర, , క్యూ సి ఎఫ్ ఐ హైదరాబాద్ ఛైర్మన్ దయానంద్ రెడ్డి, బాలకృష్ణ రావు, డైరెక్టర్ కె. మనోహర్ హెగ్డే తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
13-9-2026

# ఎడిటోరియల్

Editorial

## మన దేశ గుండె సవ్వడి : హిందీ భాష

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక నా భారతం. బహుభాషా పౌర సమాజంలో ప్రజలు శాంతియుతంగా, సహకార భావంతో, సహనశీలత ఉట్టి పడే విధంగా విరాజిల్లుతున్న భారతాన్ని ఐక్యతగా బంధిస్తున్నది రాష్ట్ర భాష హిందీ. స్వాతంత్ర్యభారతంలో 22 భాషలను అధికారిక భాషలుగా గుర్తించి పెద్ద పీట వేసింది పరమ పవిత్ర భారత రాజ్యాంగం. దేవనగరీ లిపిలో హిందీ భాషను దేశంలో అత్యధిక ప్రజలు మాట్లాడుతున్నారు. భాషతో సమాజ ఏకీకరణ, సంస్కృతి వారసత్వాలు, కళలు, సమాచార వితరణలు, శాంతియుత సహజీవనాలు, ప్రపంచ మానవాళి గుర్తింపును పొందడం లాంటి ప్రయోజనాలు భాష వల్ల కలుగుతున్నాయి.

జాతీయ హిందీ దినోత్సవం:

14 సెప్టెంబర్ 1949 రోజున నాటి భారత రాజ్యాంగ సభ హిందీ భాషకు అధికార హోదా కట్టబెడుతూ, ఆ తర్వాత రాజ్యాంగంలో ఆర్టికల్ 363 ద్వారా చేర్చబడింది. ఈ ప్రధాన అంశానికి గుర్తుగా ప్రతి ఏట 14 సెప్టెంబర్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ హిందీ దినోత్సవం (నేషనల్ హిందీ డే)" లేదా "హిందీ దివస్"ను పాటించడం ఆనవాయితీగా మారింది. భాషా సమైక్యత, కల్చరల్ గుర్తింపు, వారసత్వ సంపదలకు హిందీ భాషా మాధ్యమం దోహదపడుతున్నది. నేడు దాదాపు 60 కోట్ల ప్రజలు హిందీని మాట్లాడుతున్నారు. ప్రపంచ భాషల్లో మాంటరిన్ చైనాస్, ఆంగ్ల భాషల తర్వాత మూడవ అత్యధిక ప్రజలు మాట్లాడే భాషగా హిందీకి సుస్థిర స్థానం ఇవ్వబడింది. 14 సెప్టెంబర్ రోజున "జాతీయ హిందీ దినం" పాటించడం, 10 జనవరి రోజున "ప్రపంచ హిందీ దినం" పాటిస్తున్నాం. 10 జనవరి 1975 రోజున నాగపూర్‌లో నిర్వహించిన ప్రపంచ హిందీ మహాసభలకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. జాతీయ హిందీ దినోత్సవ వేదికగా హిందీ వారసత్వ సంపదను కాపాడడం, జాతీయ సమైక్యత సాధించడం, భాషను ఆచరణలో పెట్టుకుంటూ పరిరక్షించుకోవడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది.

భారతాన్ని ఏకం చేసే దారం – హిందీ భాష:

దేశాభివృద్ధిలో భాష నిర్వహించే పాత్ర విడదీయరానిది. జాతీయ సమైక్యత, సాంస్కృతిక వారసత్వం, పరిపాలనా భాష, విద్యాభివృజద్ధి, సామాజిక సమగ్రాభివృద్ధి, కళల వ్యాప్తి, జాతి ప్రత్యేక గుర్తింపు, సాహిత్య కృషి లాంటి అనేక ప్రయోజనాలు భాష వల్ల ఒనగూడుతాయి. నిన్న, నేడు, రేపులను అనుసంధానం చేస్తూ, జీవ నదిలా సాగుతున్నది తియ్యని జాతీయ భాష హిందీ. మన భాష మాత్రమే మన ఉనికిని ప్రపంచానికి చాటుతుంది. భాషను గౌరవిస్తేనే ఆ భాష మనల్ని కాపాడుతుంది. మాతృభాషతో పాటు జాతీయ భాషగా హిందీ, అంచర్జాతీయ భాషగా ఆంగ్లాన్ని నేర్చుకోవడం మన కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. జాతీయ హిందీ దినం సందర్భంగా విద్యాలయాల్లో హిందీ భాష ఆధార పోటీలను నిర్వహించడం, భాష ప్రతిజ్ఞ, నిపుణుల ప్రసంగాలు, సృజనశీల రచనలు చేయడం, సాహితీ వేత్తలను గౌరవించడం, కవిత్వ రచన లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు.


భారత దేశవ్యాప్తంగా 22 అధికారిక భాషలు ఉండగా దాదాపు 1,500 భాషలు లేదా యాసలు మాట్లాడే ప్రజలు ఉన్నారు. ఇంతటి భాష వైవిధ్యం కలిగిన భారతంలో దాదాపు 60 కోట్ల ప్రజలు హిందీని మాట్లాడుతున్నారని, దానిని జాతీయ భాషగా గుర్తించి నేర్చుకోవడం జరగాలి. నేటి యువత దృష్టిని ఈ భాష వైపుకు మరల్చాలి. హిందూస్థాన్ అంతా హిందీ భాష దద్దరిల్లే విధంగా చూడడం మన సకనీస కర్తవ్యం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## "రైతు బాంధవుడు బలభద్రుడు"

### భాద్రపద శుక్ల తృతీయ బలరామ జయంతి

మహా విష్ణువు అంశావతారుడు బలరాముడు. శ్రీహరి అంశతో జన్మించిన బలరాముడుహలధారియై, రైతుజన బాంధవునిగా భావించి,పూజించ బడుతున్నాడు. హలం చేతబూనిన హాలికుడే రైతు కనుక, నాగలితో నేలను తవ్వగాపుట్టిన నాగావళి నది బలరాముని వరదాయిని అని ప్రజల విశ్వాసం. బలరాముని మరో ఆయుధం రోకలి. రోకలిని కూడా మహా శుభ కార్యాలయాలలో గృహ జీవనంలో, వివాహాలలో, శుభా శుభాలకు వినియోగిస్తారు. ఆది శేషుడు, శ్రీహరి... బంధం, అనుబంధం అద్వితీయ, అసమాన, సనాతనమైనది. 'సంభవామి యుగే యుగే అని దుష్ట



శిక్షణ, శిష్ట రక్షణకై శ్రీమహా విష్ణువు అవతారాలు దాల్చగా,

ఆయనకు తోడు, నీడై, ధర్మ సంస్థాపనలో ఆదిశేషుడు వెన్నంటే ఉన్నాడు. శేష తల్పుడైన వైకుంఠ దామునితో శాశ్వత బంధాన్ని ఏర్పరుచుకుని, వేరు చేయని స్థితిని పొందాడు శేషుడు, త్రేతాయుగంలో విష్ణువు రామావతారియైతే, ఆది శేషుడు ఆదర్శ తమ్మునిగా లక్ష్మణుడు వెనువెంటే ఉన్నాడు. కృష్ణావ తారంలో శేషుడు, తన స్వామికి అగ్రజునిగా బలరాముడు గౌరవప్రదుడైనాడు. ఏడుకొండల స్వామికి, ఆది శేషుడు గోవిందరాజ స్వామి అన్నగా తిరుపతిలో నిలిచాడు. బల పరాక్రమంతో ప్రపంచాన్ని భద్రంగా చూసేవాడు, శుభాన్ని కలిగించే వాడు అయినందున బలభద్రుడు, ప్రజా హితం కోరే వాడై బలరాముడు, దేవకి గర్భాన పిండ మార్పిడి వల్ల జన్మించినందున సంకర్షణుడని,రోహిణీ సుతుడైనందున రౌహిణీయుడని, హలాయుధుడని, రేవతీ రమణుడు, పిలువబడు తున్నాడు. అలాగే బల రాముడు... బల భద్రుడు, ప్రలంభఘ్నుడు, బల దేవుడు, అచ్యుతా గ్రజుడు రేవతీ రమణుడు, కామ పాలుడు, హలాయుధుడు, నీలాంబరుడు, రోహిణేయుడు, తాలాంకుడు (తాటి చెట్టు గుర్తు కలవాడు), సంకర్షణుడు (ఒక గర్భము నుండి మరియొక గర్భమునకు లాగబడిన వాడు), సీరపాణి, కాళినేఛేదనుడు (కాళిందిని భంగ పరిచిన వాడు) అనే పేర్లు ఉన్నాయి. బలరామ కృష్ణుల బాల్య క్రీడలు లీలలుగా చిరస్మరణీయాలు. లోక కళ్యాణార్థం తమ వంతు కర్తవ్యంగా ప్రలంబాసురుని, చాణూర ముష్టికులనే మల్లురను సోదరులు హత మార్చారు. మహాబల పరాక్రముడు, వీరాధివీరుడు బలదేవుని వద్ద కురు సార్వ భౌముడు దుర్యోధనుడు గదా కౌశలాన్ని నేర్చుకుని, ప్రియ శిష్యుడైనాడు. ఒకసారి కోపోద్రిక్తుడైన బలరాముడు యమునా నది దిశనే మార్చాడు. మరోమారు హస్తినాపురాన్ని తన హలాయుధంతో యమునా నదిలో కలపడానికి ఉద్యుక్తుడు అయినాడు. కురుక్షేత్ర యుద్ధ సమయాన శాంతికాము
కుడై తీర్థయాత్రలకు వెళ్ళాడు. బ్రహ్మ, పరమేశ్వరుడు, తాను పరమాత్మ అంశాల నుండి పుట్టామని ప్రకటించిన బలరాముడు, యదు వంశంలోపుట్టిన ముసలం కారణంగా, పరస్పర పోరులో, యోగంతో తనువు చాలించాడు. తన ఆత్మ పరమాత్మలో, మూలరూపాన్ని శేషునిలో లీనం గావించాడు.

**...రామ కిష్టయ్య సంగన భట్ల ...**
**9440595494**

## ధర్మపురి ఆలయ నిర్మాణంలో

# స్మార్త ఆగమ సంప్రదాయం

## శిల్పం, వాస్తు, పూజా విధానాల సమన్వయం

తెలంగాణ ఆధ్యాత్మిక చరిత్రలో ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి విశిష్టమైన స్థానం ఉంది. గోదావరి దక్షిణ తీరాన వెలసిన ఈ పుణ్యక్షేత్రం భక్తి, పురాణం, శిల్పకళ, ఆలయ వాస్తు, వేద సంప్రదాయం, ఆధ్యాత్మిక జీవన విధానాల సమ్మేళనంగా శతాబ్దాల చరిత్రను మోస్తోంది. ధర్మపురిని కేవలం ఒక నరసింహ క్షేత్రంగా మాత్రమే చూడటం దాని వైభవాన్ని పరిమితం చేయడమే అవుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణాల్లో కనిపించే రాతి స్తంభాలు, శిలా దూలాలు, మండప వ్యవస్థ, అధిష్ఠాన నిర్మాణం, విమాన––శిఖర రూపకల్పన వంటి అంశాలు దక్షిణ భారతీయ దేవాలయ నిర్మాణ సంప్రదాయాల పరిణామాన్ని మన కళ్లముందుంచుతాయి. ఆలయ వాస్తు ఒక అంశం కాగా, ఆగమ సంప్రదాయం, ప్రతిష్ఠా విధానం, నిత్యారాధనా క్రమం, ఉత్సవ వ్యవస్థ, అర్చక పరంపర మరో అంశం. ఈ రెండింటి మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని అర్థం చేసుకున్నప్పుడే ధర్మపురి క్షేత్ర ప్రత్యేకతను సమగ్రంగా గ్రహించగలం.



ప్రాచీన ఆలయ నిర్మాణంలో ప్రతి రాయి ఒక నిశ్శబ్ద చరిత్ర. ధర్మపురి ఆలయ ప్రాంగణంలో కనిపించే రాతి స్తంభాలు, దూలాలు కేవలం భవనాన్ని మోసే నిర్మాణ భాగాలు కావు. వాటిలో శిల్పుల చేతివృత్తి, ఆనాటి నిర్మాణ పరిజ్ఞానం, కళాత్మక అభిరుచి, ధార్మిక భావనల ముద్ర కనిపిస్తుంది. గర్భగృహానికి ఎదురుగా ఏర్పడే మండపం భక్తుల సమూహారాధనకు, వేదపఠనానికి, ఉత్సవ కార్యక్రమాలకు, వివిధ సేవలకు అనుకూలంగా ఉండేలా ఆలయ నిర్మాణ సంప్రదాయంలో కీలక భాగంగా అభివృద్ధి చెందింది. స్తంభాల మధ్య దూరం, దూలల అమరిక, పైకప్పు నిర్మాణం, అధిష్ఠాన స్థాయి వంటి అంశాలు నిర్మాణ స్థిరత్వంతో పాటు ఆలయానికి ఒక ప్రత్యేకమైన దృశ్య సౌందర్యాన్ని అందిస్తాయి.

దక్షిణ భారతీయ దేవాలయ వాస్తులో గర్భగృహం అత్యంత పవిత్రమైన కేంద్రము. అక్కడే మూలవిరాట్టు ప్రతిష్ఠితుడై ఉంటాడు. గర్భగృహానికి వెలుపల అంతరాళం, మండపం, ప్రాకారాలు, ప్రవేశ మార్గాలు వంటి నిర్మాణాలు ఒక క్రమంలో ఏర్పడతాయి. భక్తుడు బాహ్య ప్రపంచం నుంచి ఆలయంలోకి ప్రవేశించి క్రమంగా అంతర్గత పవిత్రత వైపు ప్రయాణించే విధంగా ఆలయ నిర్మాణం ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. అందుకే ఆలయ వాస్తును కేవలం రాళ్లతో నిర్మించిన భవన శాస్త్రంగా చూడలేం. అది భౌతిక నిర్మాణానికి ఆధ్యాత్మిక అర్థాన్ని జోడించిన భారతీయ మేధస్సు ప్రతిఫలం.

ధర్మపురి క్షేత్రానికి మరో ప్రత్యేకత నరసింహారాధనలోని వైవిధ్యం. యోగ నరసింహస్వామి, ఉగ్ర నరసింహస్వామి రూపాలు క్షేత్ర ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. నరసింహారాధనలో భక్తి, శక్తి, రక్షణ, యోగతత్త్వం వంటి అనేక భావనలు అంతర్లీనంగా ఉంటాయి. అందువల్ల ఆలయంలోని విగ్రహ స్వరూపం, గర్భగృహ నిర్మాణం, ఆరాధనా విధానం, ఉత్సవ సంప్రదాయాలను పరస్పర సంబంధంతో పరిశీలించాల్సి ఉంటుంది.

స్మార్త సంప్రదాయం విషయానికి వస్తే మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. 'స్మార్తం' అనేది కేవలం ఒక నిర్మాణ శైలి కాదు. వేద––స్మృతి సంప్రదాయాల ఆధారంగా అభివృద్ధి చెందిన విస్తృత ధార్మిక వ్యవస్థ. అందువల్ల ఏదైనా ఆలయంలో స్మార్త ఆచారాలు కొనసాగుతున్నాయని చెప్పడానికి అక్కడి పూజా క్రమం, అర్చక సంప్రదాయం, ఆగమ గ్రంథ అనుసరణ, ప్రతిష్ఠా విధానం, దేవస్థాన పత్రాలు వంటి ఆధారాలను కూడా పరిశీలించాలి.

ధర్మపురి ఆలయ సంప్రదాయంలో వేదపఠనం, మంత్రోచ్చారణ, వైష్ణవ ఆరాధనా విధానాలు కొనసాగుతున్నాయని చెప్పబడుతున్న నేపథ్యంలో ఇక్కడ ఒక ఆసక్తికరమైన సమన్వయం కనిపిస్తుంది. వేద సంప్రదాయం, స్మార్త ఆచార ధోరణులు, వైష్ణవ అర్చనా పద్ధతులు పరస్పర విరోధకాలు కాకుండా ఒక క్షేత్ర ఆధ్యాత్మిక జీవనంలో భిన్న పార్శ్వాలుగా సహజీవనం చేయవచ్చు. భారతీయ దేవాలయ సంప్రదాయం యొక్క అసలు బలం కూడా ఈ సమన్వయంలోనే ఉంది. ఒకే ఆలయంలో వేదఘోష వినిపిస్తూనే, వైష్ణవ అర్చకులు స్వామివారికి శాస్త్రోక్త సేవలు నిర్వహించడం భారతీయ ధార్మిక సంస్కృతిలోని సమగ్రతకు నిదర్శనం.

పంచోపనిషత్ యొక్త వేదమంత్రాల పఠనం, అభిషేకాలు, నిత్యపూజలు, వైష్ణవ సంప్రదాయంలోని షోడశోపచార సేవలు వంటి ఆచారాలు ఆలయాన్ని కేవలం దర్శన స్థలంగా కాకుండా సజీవ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెడతాయి. ఆలయం అంటే గర్భగృహంలో ఉన్న విగ్రహం మాత్రమే కాదు; దానిని చుట్టుముట్టి తరతరాలుగా కొనసాగుతున్న మంత్రం, తంత్రం, ఆచారం, ఉత్సవం, సంగీతం, వేదపఠనం, భక్తి, శిల్పం, సామాజిక జీవనం అన్నింటి సమాహారం.

ఇక్కడి ప్రాచీన నిర్మాణాన్ని పరిశీలించినప్పుడు మరో ముఖ్యమైన అంశం గుర్తుంచుకోవాలి. కాలగమనంలో ఆలయాలకు మరమ్మతులు, పునర్నిర్మాణాలు, విస్తరణలు జరగడం సహజం. ఒక ఆలయంలోని ప్రతి రాయి ఒకే కాలానికి చెందినదని భావించడం చారిత్రకంగా సరైనది కాదు. కొన్ని భాగాలు ప్రాచీనమైనవై ఉండవచ్చు; మరికొన్ని తరువాతి కాలంలో పునరుద్ధరించబడి ఉండవచ్చు. అందువల్ల పురాతన నిర్మాణాన్ని కాపాడుతూ ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునర్నిర్మాణం చేయాలంటే శిల్పశాస్త్రం, వాస్తుశాస్త్రం, ఆగమ సంప్రదాయం, పురావస్తు పరిరక్షణ ప్రమాణాలు అన్నింటినీ సమన్వయం చేయాలి.



ప్రస్తుతం ఆలయాల పునర్నిర్మాణం జరుగుతున్న సమయంలో 'పాత రాళ్ల స్థానంలో కొత్త రాళ్లు పెట్టడం' మాత్రమే పునరుద్ధరణ కాదనే అవగాహన అవసరం. అసలు కర్తవ్యం ప్రాచీన నిర్మాణ భావనను, దాని ఆధ్యాత్మిక స్వరూపాన్ని, శిల్ప సంప్రదాయాన్ని, ఆరాధనా విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించడం. నిర్మాణ మార్పులు అవసరమైనప్పుడు అవి ఆలయ మూల స్వరూపాన్ని దెబ్బతీయకుండా ఉండాలి. కొత్త నిర్మాణం భక్తుల సౌకర్యాన్ని పెంచినా, పాత నిర్మాణం యొక్క చారిత్రక గుర్తింపును చెరిపివేయకూడదు.

ధర్మపురి వంటి ప్రాచీన క్షేత్రాలకు ఇదే అసలు సవాలు. భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నిర్మాణాలు చేపట్టినా, అదే సమయంలో శతాబ్దాలుగా నిలిచిన ఆలయ శిల్ప వారసత్వాన్ని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. అభివృద్ధి పేరుతో చరిత్రను తొలగించడం కాదు; చరిత్రను కాపాడుకుంటూనే అభివృద్ధిని సాధించడం సముచిత మార్గం.

ధర్మపురి ఆలయ నిర్మాణంలోని రాతి స్తంభాలను చూస్తే శిల్పి చేతిలో రాయి ఎలా జీవం పొందిందో తెలుస్తుంది. మండపాన్ని చూస్తే సామూహిక ఆరాధనకు భారతీయ సమాజం ఇచ్చిన ప్రాధాన్యం అర్థమవుతుంది. గర్భగృహాన్ని చూస్తే భక్తి యొక్క అంతర్ముఖ ప్రయాణం గుర్తుకొస్తుంది. విమానాన్ని చూస్తే భౌతిక ప్రపంచం నుంచి దైవత్వం వైపు ఎదుగుతున్న ఆధ్యాత్మిక సంకేతం కనిపిస్తుంది. వేదఘోషను వింటే వేల సంవత్సరాల భారతీయ శ్రుతి సంప్రదాయం మనసును తాకుతుంది. అర్చనను చూస్తే ఆచార పరంపర తరతరాలకు ఎలా కొనసాగుతుందో తెలుస్తుంది.

అందుకే ధర్మపురి ఆలయాన్ని కేవలం ఒక నిర్మాణంగా కాకుండా జీవించే వారసత్వంగా చూడాలి. స్మార్త సంప్రదాయం, వైష్ణవ ఆరాధన, వేదపఠనం, శిల్పకళ, దక్షిణ భారతీయ ఆలయ వాస్తు–––ఇవన్నీ తమ తమ పరిధిలో పరిశీలించినప్పుడే ఈ క్షేత్రం యొక్క బహుముఖ వైభవం స్పష్టమవుతుంది.

కనిపించే రాతి స్తంభాలు, మండపాలు, అధిష్ఠానాలు, విమాన నిర్మాణం మనకు ఒక దృశ్య సాక్ష్యాన్ని అందిస్తున్నాయి; అయితే వాటి వెనుక ఉన్న ఆగమ పరంపరను నిర్ధారించడానికి శాస్త్రీయ, చారిత్రక, దేవస్థాన ఆధారాలు అవసరం.

ధర్మపురి క్షేత్రం రాళ్లతో కట్టిన ఆలయం మాత్రమే కాదు... అది కాలంతో సంభాషిస్తున్న సంస్కృతి. గోదావరి ప్రవాహంలా నిరంతరం సాగుతున్న ఆధ్యాత్మిక పరంపర. శిల్పంలో చరిత్ర, వాస్తులో తత్త్వం, మంత్రంలో శక్తి, పూజలో భక్తి, సంప్రదాయంలో సమన్వయం––– ఇవన్నీ కలిసినప్పుడే ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర మహిమ సంపూర్ణంగా అవగతమవుతుంది. ఈ వారసత్వాన్ని కాపాడటం ఒక ఆలయ పరిరక్షణ మాత్రమే కాదు; తెలంగాణ ఆధ్యాత్మిక–– సాంస్కృతిక చరిత్రను భవిష్యత్ తరాలకు అప్పగించే పవిత్ర బాధ్యత.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...944059494**

# దళితులకు క్షమాపణ చెప్పే వరకు పోరాటం

- తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలి
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు అవెలి దామోదర్‌రావు హెచ్చరిక




**కరీంనగర్, సెప్టెంబర్ 12(సింగిడి):** దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నేతలు వెంటనే క్షమాపణ చెప్పాలని, శాసనమండలి సభ్యుడు తాతా మధును బర్తరఫ్ చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి అవెలి దామోదర్ రావు డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియమితులైన అనంతరం తొలిసారి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ, గత 30 నెలల్లో జరిగిన మూడు అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ ఒక్కసారి కూడా హాజరు కాలేదని ఆరోపించారు. సభకు హాజరు కాకుండానే జీతం, భద్రత ఖర్చుల పేరుతో రూ. 22 కోట్లు పొందారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకుండా అడ్డుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు నల్ల దుస్తులతో వచ్చి గందరగోళం సృష్టించారని, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను తాతా మధు దుర్భాషలాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన అనంతరం బీజేపీ శుద్ధి కార్యక్రమం నిర్వహించిందని, అదే తరహాలో ఎర్రవెల్లిలో దళితులు నిరసనకు వెళ్లిన అనంతరం బీఆర్ఎస్ నాయకులు పసుపు నీటితో శుద్ధి కార్యక్రమం నిర్వహించడం దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని దామోదర్ రావు విమర్శించారు. 2026లో కూడా దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు అసైన్డ్ భూములు ఇవ్వడంతో పాటు ఎస్సీ వర్గీకరణను అమలు చేసిందని తెలిపారు. గతంలో మూడు ఎకరాల భూమి, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామనే హామీలతో బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అమలు చేసిందని దామోదర్ రావు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ద్వారా రూ. 11 వేల కోట్ల మేర ఆదా జరిగిందన్నారు. దళిత సమాజానికి బీఆర్ఎస్ బేషరతుగా క్షమాపణ చెప్పే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు దళిత వ్యతిరేక విధానాలను విడనాడాలని హెచ్చరించారు.


**కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ,...**

అంటరానితనాన్ని ప్రోత్సహించే విధానాలను బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు విడనాడాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ పాలన సాగాల్సిన సమయంలో శుద్ధి కార్యక్రమాల పేరుతో సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.

**మాజీ ఎస్‌యూడీఏ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,.**

గత ఐదు రోజులుగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల వ్యవహారశైలిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించకుండా గందరగోళం సృష్టించడం సరికాదన్నారు. ఎర్రవెల్లిలో దళితులు నిరసనకు వెళ్లిన అనంతరం శుద్ధి కార్యక్రమం నిర్వహించడం దుర్మార్గమని, దీనిని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. తాజుద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కంకణాల అనిల్ కుమార్, కుంభాల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి, జగిత్యాల రహదారిపై సీసీ కెమెరాల ఏర్పాటు



- రహదారి భద్రత, నేరాల నియంత్రణకు ఆధునిక నిఘా వ్యవస్థ
- అదనపు డీసీపీ (పరిపాలన) వెంకటరమణ రెడ్డి

**కరీంనగర్, సెప్టెంబర్12(సింగిడి):** ప్రజల భద్రత, రహదారి ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదపడుతుందని అదనపు డీసీపీ (పరిపాలన) వెంకటరమణ రెడ్డి అన్నారు. కొత్తపల్లి, జగిత్యాల ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను ఆయన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, గ్రామీణ ఏసీపీ విజయ్ కుమార్, కొత్తపల్లి సీఐ బి. కోటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రధాన రహదారులు, జాతీయ రహదారులపై సీసీ కెమెరాల ద్వారా 24 గంటల నిఘా, వాహనాల రాకపోకల పర్యవేక్షణ, ప్రమాదాల గుర్తింపు, నేరాలకు సంబంధించిన ఆధారాల సేకరణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు దృశ్యాలను పరిశీలించడం ద్వారా దర్యాప్తును వేగవంతం చేయవచ్చన్నారు. కొత్తపల్లి, జగిత్యాల రహదారిపై ఏర్పాటు చేసిన కెమెరాలతో అనుమానాస్పద కదలికలను గుర్తించడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షించడం, ప్రమాదాలపై తక్షణ స్పందనకు సహకరించడం సాధ్యమవుతుందని వివరించారు. రాత్రివేళల్లోనూ నిఘా, వాహనాల నంబర్ ప్లేట్ల గుర్తింపు వంటి సదుపాయాలు ఉండటంతో రహదారి భద్రత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజా భద్రతకు ఉపయోగపడే కార్యక్రమాలకు సహకరిస్తున్న డా. నరేందర్ రెడ్డిని అధికారులు అభినందించారు. ప్రజలు హెల్మెట్, సీటు బెల్టు వినియోగించడంతో పాటు వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా భద్రతకు తోడ్పడే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రహదారి ప్రమాదాల నివారణతో పాటు ప్రజల్లో బాధ్యతాయుతమైన వాహన నడపడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సూచనల మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో బీసీ కమ్యూనిటీ హాల్‌కు స్థలం



**కోదాడ, సెప్టెంబర్ 12 (సింగిడి):** అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ పంచాయతీ ప్రత్యేక సమావేశంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తీర్మానం ఆమోదించారు. అనంతరం గ్రామంలోని 8 కుంటల ప్రభుత్వ స్థలానికి ఆర్ఐ వెంకటనగేష్ హద్దులు నిర్ణయించి, పంచాయతీరాజ్ డీఈ సాయిరాంకు అప్పగించారు. రూ. 15 లక్షలతో హాల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని డీఈ తెలిపారు. హాల్ మంజూరుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, ఉప సర్పంచ్ కవిత, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

- పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వినియోగించాలి
- నేతాజీ యూత్



**కరీంనగర్, సెప్టెంబర్12(సింగిడి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని నేతాజీ యూత్ సభ్యులు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో శనివారం గాంధీ విగ్రహం వద్ద నేతాజీ యూత్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు, గ్రామ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను వినియోగించి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని వారు సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, నేతాజీ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు

- ఎస్ఐఆర్ ప్రక్రియలో హియరింగ్స్, అనామలీస్, నో మ్యాపింగ్‌పై బీఎల్ఓలు ప్రత్యేకదృష్టి సారించాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 12(సింగిడి):** అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్, మానకొండూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రచార దినం సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గంలోని బెజ్జంకి మండలం తోటపల్లి, ఇల్లంతకుంట మండల కేంద్రం, ముస్కానిపేట తదితర పోలింగ్ కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి సవరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా విచారణలు, అసాధారణ వివరాలు, అనుసంధానం కాని ఓటర్లకు సంబంధించిన అంశాలపై బూత్ స్థాయి అధికారులు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలు, దరఖాస్తులు, వివరాల సవరణలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వివరాలను నిబంధనల ప్రకారం ధ్రువీకరించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా అనుసంధానం కాని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్ఓలకు సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడటం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. సవరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజలు తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత ప్రక్రియ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## మట్టి గణపతి విగ్రహాలు ఉచిత పంపిణీ చేసిన మున్సిపాలిటీ



**మిర్యాలగూడ సెప్టెంబర్ 12(సింగిడి):** వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ నర్రా శ్రీజారెడ్డిలు కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేశారు. ? ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నివారించి మట్టి గణపతులనే పూజించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, 25వ వార్డు కౌన్సిలర్ మనోజ్, మున్సిపల్‌అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బచ్చు భాస్కర్‌కు ఘన సన్మానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (సింగిడి) :** జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు భాస్కర్ ను ఘనంగా సన్మానించిన జమ్మికుంట లారీ అసోసియేషన్ నాయకులు. శనివారం జమ్మికుంట లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏం రామస్వామి ఉపాధ్యక్షులు వజ్జపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న మల్లారెడ్డిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యాపార రంగంలో ఎంతో అనుభవం కలిగిన బస్సు భాస్కర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది తన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పొనగంటి మల్లయ్య దేవేంద్ర కోటి ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్యకు ఘన స్వాగతం పలికిన నేతలు

### వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగలి రమేష్



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి: గరుడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఆగమాన్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాలు భక్తి, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. గరుడ యూత్ అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం గణేష్ ఆగమాన్ కార్యక్రమంలో యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరుడ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తీరుపై కొల్చారం కాంగ్రెస్ నేతల మండిపాటు

- దళిత స్పీకర్ను అవమానిస్తే మేము సహించం
- కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్





**కొల్చారం సెప్టెంబర్ 12(సింగిడి):** ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో స్పీకర్‌ను ఉద్దేశించి అనుచితంగా ప్రవర్తించడం దళిత సమాజాన్ని అవమానించడమేనని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండిపడ్డారు. కొల్చారం మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దళిత వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించి సామాజిక నిబద్ధతను చాటుకుందని అన్నారు. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో స్పీకర్‌ను ఉద్దేశించి అనుచితంగా ప్రవర్తించడం దళిత సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. అసెంబ్లీ నిబంధనలను ఉల్లంఘిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరును ప్రజలు గమనిస్తున్నారని, దళిత స్పీకర్ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న మహిళా పోలీసు అధికారుల పట్ల ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అనుచితంగా ప్రవర్తించడం, సిబ్బందిని నెట్టివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు.

**ఘన్‌పూర్ ఆయకట్టుకు నీరందిస్తాం**

కొల్చారం, పాపన్నపేట పరిధిలోని ఘన్‌పూర్ ఆనకట్ట (వనదుర్గ ప్రాజెక్టు) కింద ఉన్న ఆయకట్టు రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని అన్నారు.

**మండల అభివృద్ధికి ప్రాధాన్యం**

కొల్చారం మండలంలోని గ్రామాలకు లింక్ రోడ్లు, తాగునీటి వసతులు కల్పించడంతో పాటు అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.


## కొలన్ సులోచన మృతికి చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి సంతాపం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి కొలన్ సులోచన ఈ నెల 9 వ తేదీన అకాల మరణం చెందడంతో శనివారం ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి కొలన్ హన్మంత్ రెడ్డి నివాసానికి వెళ్లి కొలను హనుమంతరెడ్డిని పరామర్శించి సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సులోచన మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే నగర నాగరికతకు చిరునామా

- ప్రతి అరకిలోమీటరుకు వ్యర్థాల సేకరణ కేంద్రాలు
- వాణిజ్య భవనాల్లో మహిళా టాయిలెట్లు తప్పనిసరి
- కోర్ అర్బన్ రీజియన్ బిల్లుపై మాట్లాడిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి




**కోదాడ, సెప్టెంబర్ 12 (సింగిడి):** పట్టణాల్లో ఘన వ్యర్థాల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ ఏర్పాటు చేసి, ప్రతి అరకిలోమీటరుకు వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీ రెడ్డి సూచించారు. శనివారం అసెంబ్లీలో కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు--2026పై చర్చలో ఆమె మాట్లాడారు. పర్యావరణ సుస్థిరత, వాతావరణ మార్పులు, లింగ సమానత్వం, సార్వత్రిక ప్రాప్యత, సమ్మిళిత పట్టణ రూపకల్పన, ట్రాఫిక్ నిర్వహణతో పాటు వ్యర్థాల నిర్వహణకు స్పష్టమైన ప్రణాళిక అవసరమన్నారు. పరిశుభ్రమైన రహదారులు, క్రమబద్ధమైన వ్యర్థాల నిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే పౌర సదుపాయాలే నగర అభివృద్ధికి ప్రధాన సూచికలని పేర్కొన్నారు. ఇళ్ల నుంచి వెలువడే ఘన, జీవ వ్యర్థాలతోపాటు నిర్మాణ వ్యర్థాలు, ఆసుపత్రుల జీవవైద్య వ్యర్థాలు, హోటళ్లు, వీధి ఆహార కేంద్రాల నుంచి వచ్చే వ్యర్థాలను వాటి స్వభావానికి అనుగుణంగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో తరలించి, సురక్షితంగా నిర్మూలించే వ్యవస్థ ఉండాలన్నారు. రహదారుల పక్కన, పాదచారి మార్గాల వద్ద, ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన, వీధి కుక్కల బెడదతో ప్రజారోగ్యం దెబ్బతింటోందన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా ప్రతి అరకిలోమీటరుకు ఒక వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇవి సాధారణ చెత్తకుండీలుగా కాకుండా నగర సౌందర్యంలో భాగంగా కనిపించేలా శాస్త్రీయంగా రూపకల్పన చేయాలని కోరారు. పరిశుభ్రత విషయంలో 'జీరో టాలరెన్స్' విధానం అమలు చేయాలని పేర్కొన్నారు.

**మహిళా అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

పట్టణ ప్రణాళికలో మహిళల అవసరాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పద్మావతీ రెడ్డి సూచించారు. కొత్తగా నిర్మించే ప్రతి షాపింగ్ కాంప్లెక్స్, వాణిజ్య భవనం, ప్రజా వినియోగ భవనంలో మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్డి తప్పనిసరి చేయాలని ప్రతిపాదించారు. కనీసం ఆరు అడుగుల పొడవు, ఆరు అడుగుల వెడల్పుతో స్థలం కేటాయించడం భవన యాజమాన్యాలకు పెద్ద భారం కాదన్నారు. భవన నిర్మాణ అనుమతుల్లోనే ఈ నిబంధనను చేర్చి, మరుగుదొడ్ల పరిశుభ్రత, నిర్వహణ బాధ్యతను సంబంధిత యాజమాన్యానికే అప్పగించాలని కోరారు. మహిళలకు మరుగుదొడ్లు ఐచ్ఛిక సదుపాయం కాకుండా తప్పనిసరి పౌర అవసరంగా గుర్తించాలన్నారు. మహిళల గౌరవం, ఆరోగ్యం, సురక్షిత ప్రయాణానికి ఇది కీలకమని పేర్కొన్నారు. కొత్తగా పట్టణ వ్యవస్థ పరిధిలోకి వచ్చిన 24 గ్రామాల్లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అభివృద్ధి చెందని ప్రాంతాలకు సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందించడంతోపాటు, ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ఆర్కిటెక్టులు, పట్టణ ప్రణాళిక నిపుణుల సహకారం తీసుకోవాలని కోరారు.

## పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చోల్లేటి శ్యామ్

### నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, సెప్టెంబర్ 12 (సింగిడి):** జమ్మికుంట పట్టణ పెయింటర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించుకుని ఏకగ్రీవంగా అధ్యక్షులు చొల్లెటి శ్యామ్ ఉపాధ్యక్షులు పొడేటి మొగిలి గౌరవ అధ్యక్షులు జక్కె రవీందర్ తో పాటు ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో పెయింటింగ్, పుట్టి, సీలింగ్ తదితర నిర్మాణ రంగాలకు సంబంధించిన పనులు చేసే కార్మికులు, పెయింటర్లకు నూతన కమిటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. కమిటీ సభ్యులందరూ ఐక్యతతో పనిచేస్తూ, పెయింటర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు పెయింటర్లకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి భవన నిర్మాణం, పెయింటింగ్ పనుల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు, లేబర్ కార్డులు, హెల్త్ కార్డులు తదితర ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా అవసరమైన సహకారం అందిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచూ శివ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జక్కె ప్రభాకర్, చరణ్, నర్సయ్య యాదగిరి, జమీర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి

# నేర నియంత్రణపై ప్రత్యేకదృష్టి సారించాలి

**సంఘవిద్రోహక శక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**




**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సింగిడి):** జిల్లాలో నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, ఎన్ బి డబ్ల్యు, పెండింగ్ కేసుల పరిష్కారం, ఆస్తి నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై తక్షణ , స్పందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు లేకుండా దర్యాప్తులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసును నిర్దేశిత కాలవ్యవధిలో సమగ్రంగా దర్యాప్తు చేసి, అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి నాణ్యమైన చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. ఎన్ బి డబ్ల్యు, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి, పరారీలో ఉన్న నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత కేసుల్లో నిందితుల కదలికలను పరిశీలిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత బ్యాంకులు, సైబర్ క్రైమ్ విభాగాలతో సమన్వయం చేసుకుని మోసపోయిన నగదును వీలైనంత త్వరగా ఫ్రీజ్ చేయించాలని ఆదేశించారు. బాధితుల నగదు ఫ్రీజ్ అయిన అనంతరం అవసరమైన చట్టపరమైన ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, బాధితులకు నగదు తిరిగి అందేలా పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల్లో ప్రతి నిమిషం కీలకమని, బాధితుల ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని ఎస్పీ స్పష్టం చేశారు. దొంగతనాలు, దోపిడీలు, చోరీలు తదితర ఆస్తి నేరాల్లో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తిని పూర్తిస్థాయిలో రికవరీ చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పాత నేరస్థులు, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. జిల్లాలో గంజాయి , మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న ప్రధాన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వాటి విక్రయాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు భరోసా

**మందుముల పరమేశ్వర్ రెడ్డి**



**నాచారం, సెప్టెంబర్ 12 (సింగిడి):** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన మహమ్మద్ రషీద్ ఖాన్ అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని నెమలి అనిల్ కుమార్ తెలుసుకొని వారి పరిస్థితిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేయడంతో 60,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది. మంజూరైన చెక్కును మందుముల పరమేశ్వర్ రెడ్డి మహమ్మద్ రషీద్ ఖాన్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జమీలా బేగం, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, విలాయత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. తమ కుటుంబ పరిస్థితిని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా కృషి చేసిన నెమలి అనిల్ కుమార్ సహకరించిన మందుముల పరమేశ్వర్ రెడ్డికి మహమ్మద్ రషీద్ ఖాన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లు 70శాతానికి పైగా పూర్తి

**మిగిలిన పనులను సెప్టెంబర్ 13లోపు పూర్తి చేయాలి**

**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (సింగిడి):** కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకీష్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి, చింతల్, గాజులరామారం, జీడిమెట్ల సర్కిళ్లలోని నిమజ్జన ప్రదేశాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. అనంతరం జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఇంజినీరింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, చెట్ల కొమ్మల తొలగింపు తదితర పనుల్లో 70 శాతానికి పైగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన పనులను సెప్టెంబర్ 13లోపు పూర్తి చేయాలని బి జి యు ఎస్ కోరింది. పనుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ నల్ల జై శంకర్ గౌడ్, డివిజన్ కన్వీనర్లు మాధవులు, శంకర్ గౌడ్, నరసింహ, ఎల్లస్వామి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను స్థానికంగానే నిమజ్జనం చేసుకుని సహకరించాలి**

**ట్రాఫిక్ సమస్య తలేత్తకుండ ఉండేందుకు సహకరించండి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**హన్మకొండ, సెప్టెంబర్ 12 (సింగిడి):** గణపతి విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. నగరంలోని కాజీపేట బంధం చెరువు, హనుమకొండ సిద్దేశ్వర గుండం, చిన్న వడ్డే పల్లి, ఉర్సు చెరువుల వద్ద గణపతి నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్, కలెక్టర్ లు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులు, గుండం వద్ద ఎన్ని వినాయక విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉందో, గతంలో ఆయా ప్రాంతాల్లో ఎన్ని విగ్రహాలను నిమజ్జనం చేశారని అధికారులను పోలీస్ కమిషనర్, కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గణపతి నిమజ్జన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన సమయంలో అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. బంధం చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చెరువులు, గుండంలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున పెద్ద విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన తగిన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అన్నారు. చెరువు కట్ట వద్ద అవసరమైన మేరకు చదును చేసే పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లు బాగుండేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. విగ్రహాల సంఖ్య, పరిమాణం, నిమజ్జనానికి అవసరమైన సౌకర్యాలపై ముందస్తు అంచనా వేసుకుని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను స్థానికం గానే నిమజ్జనం చేసుకొనే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు నవరాత్రులు పూర్తి కాగానే తొందరగా వినాయకులను కదిలించి నిమజ్జనానికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రవికుమార్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సామ్య నాయక్, సాగునీటిపారుదల శాఖ అధికారులు కిరణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ ఎంహెచ్వో డాక్టర్ రాజేష్, ఆర్అండ్‌బీ ఈఈ దేవిక చౌహాన్, మైనింగ్ ఏడీ రామాచారి, కాజీపేట తహసీల్దార్ రాజు, ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ, కాజీపేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలకు పదేళ్లలో గుర్తుకురాని అభివృద్ధి ఇప్పుడే గుర్తొచ్చిందా?

**ప్రజల కోరిక మేరకు 3.5 మీటర్ల రోడ్డును 5.5 మీటర్లకు పెంచిన మంత్రి సీతక్క**

**జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు మురుకుట్ల నరేందర్**



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 12 (సింగిడి):** మల్లూరు నుంచి నర్సింహసాగర్‌కు నిర్మిస్తున్న నూతన సీసీ బీటీ రోడ్డు పనులపై బీఆర్ఎస్ మండల నాయకులు చేస్తున్న ఆరోపణలు వాస్తవ విరుద్ధమని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. మంత్రి సీతక్క నిర్లక్ష్యం వల్లే రోడ్డు పనులు జరగడం లేదంటూ కొందరు బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో స్వర్గీయ చందూలాల్ మంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపనలు చేసిన పలు రోడ్డు పనులను సైతం ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. మల్లూరు--నర్సింహసాగర్ రోడ్డుకు తొలుత 3.5 మీటర్ల వెడల్పుతో రోడ్డు మంజూరైందని, అయితే పరిసర గ్రామాల ప్రజల కోరిక మేరకు రోడ్డును 5.5 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని మంత్రి సీతక్కను కోరగా, ఆమె వెంటనే స్పందించి సుమారు రూ. 2.50 కోట్ల వ్యయంతో పెద్ద రోడ్డుగా మంజూరు చేయించారని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా హెవీ సీసీ రోడ్డుకు క్యూరింగ్ ప్రక్రియ ఎంతో ముఖ్యమని, అందుకోసం కొంత సమయం పట్టిందని, దీనిని పనుల్లో జాప్యంగా చూపించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో తమ గ్రామాలకు ఏం అభివృద్ధి చేశారో ముందుగా ప్రజలకు చెప్పాలని నరేందర్ ప్రశ్నించారు. ప్రజల అవసరాలను గుర్తించి చిన్న రోడ్డును పెద్ద రోడ్డుగా మార్చేందుకు మంత్రి సీతక్క చర్యలు తీసుకుంటే, దానిని కూడా రాజకీయంగా విమర్శించడం సిగ్గుచేటన్నారు. పనులు ప్రారంభం కాకముందే వచ్చి రాజకీయ బిల్డప్ కోసం బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలని, రోడ్డు పనుల కారణంగా ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేదని తెలిపారు. త్వరలోనే పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతాయని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మంత్రి సీతక్క పనిచేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎక్కడ ఏ ఇబ్బంది ఎదురైనా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయ విమర్శలు మానుకోవాలని నరేందర్ సూచించారు.

## వన్ డే - వన్ వార్డ్' లో పాల్గొన్న సిఎంసి కమిషనర్ డాక్టర్ సృజన





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (సింగిడి):** వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన ఐఏఎస్ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్‌తో కలిసి గాజులరామారం సర్కిల్-57 పరిధిలోని షాపూర్ నగర్ వార్డు (291)లో పర్యటించారు. ఈ సందర్భంగా టీఎస్ఐఐసీ కాలనీ చిల్డ్రన్స్ పార్క్ వద్ద స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల (ఆర్ డబ్ల్యూఎస్) ప్రతినిధులతో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక నివాసితులు తమ ప్రాంతాల్లోని పలు ప్రజాసమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సి.సి రోడ్లు, బి.టి రోడ్ల నిర్మాణం, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, పార్కుల ఆధునీకరణ, వీధి దీపాల మరమ్మతులు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వర్షపు నీటి కాలువల నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, కాలనీల్లో క్రమం తప్పకుండా ఊడ్చడం, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టడం, కమ్యూనిటీ హాళ్లు, మహిళా భవనాలు అభివృద్ధి చేయాలని , గ్రీన్ జోన్ లు, వెండింగ్ జోన్ లు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానికుల వినతులపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజలు సమర్పించిన అన్ని అభ్యర్థనలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు .వెంకట్ రాములు, ఏఎంసి ప్రమీల, ఈ ఈ గోవర్ధన్ గౌడ్, ఎలెక్ట్రికల్ డిప్యూటీ ఈఈ లావణ్య, డిప్యూటీఈఈ (ఎస్ డబ్ల్యూ ఎం) నిఖిల్ రెడ్డి, ఏసిపి సుమిత్ర, డిప్యూటీ ఇంజనీరింగ్ మహదేవ్ అనురాగ్, యు బి డి మేనేజర్ విజయరాణి, జల మండలి అధికారులు, ఐలా అధికారులు, టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ అధికారులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు .

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి చేయాలి


**రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 12 (సింగిడి):** ఈనెల 17న నిర్వహించనున్న "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి" అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో మాట్లాడుతూఈ నెల 17న నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి సందేశానికి అన్ని శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన నివేదికను వెంటనే ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సహా సకాలంలో హాజరు కావాలని చెప్పారు. ప్రజాపాలన దినోత్సవానికి హాజరుకావలసిందిగా రూపొందించే ఆహ్వాన పత్రికలను జిల్లాలోని అందరూ ప్రజా ప్రతినిధులు, అధికారులకు అందేలా చూడాలని నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి ని ఆదేశించారు. పోలీస్ పరేడ్ మైదానంలో తాగునీరు, పారిశుధ్యం ఉండేలా చూడాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ను ఆదేశించారు. ప్రథమ చికిత్స ఏర్పాట్లు, అవసరమైన మందులు, అంబులెన్స్ తో సహా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ను ఆదేశించారు. ఎప్పటిలాగే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేయాలని డి ఈ ఓ ను ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవానికి అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రునాయక్ ను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కుర్చీలు, టెంట్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలన్నింటిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ జాతీయ పతాక నిబంధనలను దృష్టిలో ఉంచుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు వారి సిబ్బందితో సహా నిర్దేశించిన సమయం ప్రకారం పోలీస్ పరేడ్ మైదానంలో హాజరు కావాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ ,జిల్లా అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎన్.డి.ఎ, ఎన్ఏ, సీడీఎస్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు


- అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచన



**హన్మకొండ, సెప్టెంబర్ 12 (సింగిడి):** నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నావల్ అకాడమీ ఎగ్జామ్-2, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ -2 పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాలలో అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారుల ను ఆ. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్ డి ఎ, ఎన్ఏ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పరీక్షలు జరిగే హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ప్రభుత్వ పింగిళి డిగ్రీ, పీజీ కళాశాలలో పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సదుపాయం ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పరీక్షా గదుల నిర్వహణ, తాగునీటి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్డీఏ, నావల్ అకాడమీ పరీక్ష ఈనెల 13న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, అదేవిధంగా వడ్డేపల్లి లోని పింగిళి ప్రభుత్వ బాలికల డిగ్రీ, పీజీ కళాశాలలో సిడిఎస్ పరీక్ష ఉదయం 9 నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12:30 నుండి 2:30 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షలను అధికారులు సమన్వయంతో ప్రశాంతంగా, సజావుగా సాగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పరీక్షలు ఏర్పాట్లకు సంబంధించి కేంద్ర పరిశీలకులు ఉమేష్ మీనా, రాష్ట్ర పరిశీలకులు సురేష్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అధికారులతో మాట్లాడారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, మై భారత్ కోఆర్డినేటర్ భూక్య సంజీవ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, పింగిళి కళాశాల నుండి డాక్టర్ సుహాసిని, పోలీస్ శాఖ నుండి ఎస్సై ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ అలేఖ్య పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు డిమాండ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (సింగిడి):** సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నిజాం పాలన నుంచి తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న విముక్తి లభించిందన్నారు. నిజాం పాలనను అంతం చేసేందుకు అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో'తో తెలంగాణ భారతదేశంలో విలీనమైందని తెలిపారు. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా రైతులు, మహిళలు, యువకులు సాగించిన పోరాటంలో ఎందరో ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను ప్రజలకు తెలియకుండా నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. తెలంగాణతో పాటు అప్పటి హైదరాబాద్ సంస్థానంలోని మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండా ఎగురవేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రాంతంలో 'తెలంగాణ విమోచన స్మారక విగ్రహం' ఏర్పాటు చేయాలని, ఆపరేషన్ పోలో, రజాకార్ల దురాగతాలు, తెలంగాణ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా ప్రత్యేక మ్యూజియం నిర్మించాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో 'తెలంగాణ విమోచన స్మృతి కేంద్రం' ఏర్పాటు చేయాలని, అజ్ఞాత వీరుల వివరాలను సేకరించి అధికారిక అమరవీరుల జాబితా విడుదల చేయాలని అన్నారు. రజాకార్ల అరాచకాలకు, విమోచన పోరాటానికి సంబంధించిన గ్రామాలు, ప్రాంతాల్లో స్మారక స్థూపాలు నిర్మించి, పరకాల వంటి చారిత్రక ప్రాంతాలను కలుపుతూ విమోచన పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయాలని సూచిం చారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన సెప్టెంబర్ 17 అధికారిక నిర్వహణ కోసం బీజేపీ గత 40 ఏళ్లుగా పోరాడుతోందని, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ ఏడాది కూడా అన్ని స్థాయిల్లో విమోచన వేడుకలు నిర్వహిస్తామని యాదగిరి సునీల్ రావు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై వెంటనే స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావుతో పాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు, పుప్పాల రఘు, యువ మోర్చా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మధుమేహం వల్ల చర్మం.. జుట్టు సమస్యలు

# వస్తాయని తెలుసా?





ఇటీవలి కాలంలో మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తంలో చక్కెర (హై బ్లడ్ షుగర్) సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. సాధారణంగా ఈ సమస్య గుండె, మూత్రపిండాలు, కళ్ల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని చాలా మంది భావిస్తారు. అయితే ఆరోగ్య నిపుణుల ప్రకారం, అధిక రక్త చక్కెర స్థాయిలు చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువ కాలం నియంత్రణలో లేకపోతే, శరీరంలోని రక్త ప్రసరణ వ్యవస్థ దెబ్బతింటుంది. దీంతో చర్మం, వెంట్రుకల కుదుళ్లకు అవసరమైన పోషకాలు సరిగా అందక అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.

**అధిక రక్త చక్కెర చర్మంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?**

అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ ప్రకారం, రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు చర్మ కణాలకు తగినంత పోషణ అందదు.

చర్మం పొడిబారడం
తరచూ దురద రావడం
చర్మ ఇన్ఫెక్షన్లు పెరగడం
గాయాలు నెమ్మదిగా మానడం
చర్మం రంగులో మార్పులు రావడం

**జుట్టు ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతుంది?**
అధిక రక్త చక్కెర వల్ల వెంట్రుకల కుదుళ్లకు సరైన రక్తప్రసరణ జరగదు.
జుట్టు బలహీనంగా మారడం
అధికంగా జుట్టు రాలడం
కొత్త జుట్టు పెరుగుదల మందగించడం
జుట్టు నాణ్యత తగ్గిపోవడం
వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది.

ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేయించుకోండి

రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. వాటిని నిర్లక్ష్యం చేయకూడదు.

తరచుగా దాహం వేయడం
తరచూ మూత్రవిసర్జన
కారణం లేకుండా బరువు తగ్గడం
అధిక అలసట
చూపు మసకబారడం
పునరావృతమయ్యే చర్మ ఇన్ఫెక్షన్లు
గాయాలు ఆలస్యంగా మానడం
అధికంగా జుట్టు రాలడం
ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే రక్తంలో చక్కెర పరీక్ష చేయించుకోవడం మంచిది.

**చర్మం, జుట్టును ఆరోగ్యంగా ఉంచాలంటే ఏమి చేయాలి?**


మధుమేహం ఉన్నవారు లేదా అధిక రక్త చక్కెర సమస్యతో బాధపడేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.
పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. తీపి పదార్థాలు, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించాలి.
రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు.
శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.
రోజుకు 7-8 గంటల నిద్రతో పాటు ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా చాలా ముఖ్యం. డాక్టర్ సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలి. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను తరచూ పరీక్షించుకోవాలి.

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవాల సభ



**హైదరాబాద్, (సింగిడి):** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (BIACH&RI) రజతోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని జూన్ 22న హైటెక్ సిటీలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించనున్నట్లు సంస్థ ఛైర్మన్ నందమూరి బాల కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరుకాను న్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి 25 ఏళ్ల సేవలను సమీక్షించడంతో పాటు హైదరాబాద్‌లో నార్త్ బ్లాక్, అమరావతి తుళ్లూరులో నిర్మిస్తున్న నూతన ఆస్పత్రి ప్రాజెక్టుల పురోగతిని వెల్లడించనున్నారు. అంతకుముందు ఆస్పత్రిలో క్యాన్స ర్‌తో పోరాడుతున్న చిన్నారుల మధ్య బాలకృష్ణ తన పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. చిన్నా రులతో కేక్ కట్ చేసి బహుమ తులు అందజేశారు. అలాగే ఆస్పత్రి అభివృద్ధి కోసం అందిన విరాళాలను స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులు సేవా కార్యక్రమాల కోసం సేకరించిన విరాళాలను ప్రత్యేకంగా అభినందించారు.


## డేటా సెంటర్‌లో అగ్నిప్రమాదం.. భారత్‌లో గూగుల్ క్లౌడ్ సేవలకు అంతరాయం




భారత్‌లో గూగుల్ క్లౌడ్ సేవలకు అంతరాయం కలిగింది. దిల్లీలో ఈ సంస్థకు చెందిన థర్డ్ పార్టీ డేటా సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరగడంతో నెట్‌వ ర్కింగ్ పరికరాలు షట్‌డౌన్ అయ్యాయి. ఫలితంగా పలు ప్రాంతాల్లో క్లౌడ్ సేవలకు ఆటంకం ఏర్పడింది.
ఈమేరకు క్లౌడ్ కంప్యూటింగ్ యూనిట్ వెల్లడించింది. అయితే ఈ ప్రమా దం ఎప్పుడు జరిగిందో మాత్రం చెప్పలేదు. ప్రాణ, ఆస్తి నష్టం గురించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఇలాంటి అంతరాయాల వల్ల కంపెనీల కార్యకలాపాలు నెమ్మదిస్తుం టాయి. దిల్లీ, చెన్నై, ముంబయితో పాటు పలు ప్రాంతాల్లో నెట్‌వర్క్ ట్రాఫిక్ ప్రభావితమైంది. పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని సంస్థ వెల్లడించింది. క్లౌడ్ ప్రొవైడర్లలో అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ అజూర్‌తో గూగుల్ క్లౌడ్‌కు గట్టి పోటీ నెలకొంది.


### భాషా సమస్యకు చెక్ పెట్టేందుకు

## జెమినై 3.5 లైవ్ ట్రాన్స్‌లేట్




ఎవరైనా కాల్ చేసినప్పుడు వారి భాష మీకు అర్థం కావట్లేదా? మీటింగ్‌లో బాస్ మాట్లాడే భాషతో ఇబ్బంది పడుతున్నారా? దీనికి చెక్ పెట్టేందుకే గూగుల్ సిద్ధమైంది. మరో సరికొత్త ఏఐ ఫీచర్‌తో ముందుకొచ్చింది. జెమినై 3.5 లైవ్ ట్రాన్స్‌లేట్ స్పీచ్-టు-స్పీచ్ ట్రాన్స్‌లేషన్ మోడల్‌ను తీసుకొచ్చింది (+వఎఱఅఱ 3 5 ూఱఅజవ ుతీఉఅంశ్రీ్‌వ). అవతలి వ్యక్తి మాట్లాడే భాషను సెకన్లలోనే మనకు కావాల్సిన భాషలోకి సహజంగా ఏఐ వాయిస్ అనువాదం చేస్తుంది. దీంతో ఆఫీస్ మీటింగ్‌లు, లైవ్ బ్రాడ్‌కాస్ట్ వంటి సమయాల్లో భాషాపరమైన ఇబ్బందులు తప్పనున్నాయి. ఐఓఎస్‌తో పాటు ఆండ్రాయిడ్ యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి తెచ్చింది. గూగుల్ ట్రాన్స్‌లేట్, గూగుల్ మీట్, గూగుల్ ఏఐ స్టూడియో, గూగుల్ లైవ్ ఏపీఐలో రోల్‌అవుట్ చేసింది. ఏఐ వాయిస్‌లకు సింథ్‌ఐడీ వాటర్ మార్కింగ్ కూడా జోడించింది. ప్రస్తుతం 70కి పైగా భాషల్లో ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

## పరిహార ప్రతిపాదనలు చేశాం: ఎయిరిండియా



ఎయిరిండియా ప్రమాదం జరిగి ఏడాది కావొస్తోంది. ఆ ఘటనలో మృతి చెందిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కుమార్తె రాసిన ఈమెయిల్‌పై ఎయిరిండియా స్పందించింది. నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి పరిహారాన్ని స్వీకరించాలంటూ ఏ కుటుంబంపై తాము ఎలాంటి ఒత్తిడి తేలేదని సంస్థ వెల్లడించినట్లు సమాచారం.
ఎయిరిండియా ప్రమాద ఘటనపై తుది దర్యాప్తు నివేదిక ఇంకా వెల్లడికాలేదు. ఇంతలోనే తుది పరిహారాన్ని స్వీకరించాలనుకునేవారు.. ఎయిరిండియా, ఇతర భాగస్వామ్య సంస్థలపై దావావేసే హక్కును వదులుకోవాలని బాధిత కుటుంబాలను ఎయిర్‌లైన్ కోరడాన్ని రూపానీ కుమార్తె రాధికా మిశ్రా వ్యతిరేకించారు. ఈ మేరకు టాటాసన్స్, ఎయిరిండియా ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌కు మెయిల్ చేసినట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే రాధికకు ఎయిరిండియా నుంచి లేఖ వచ్చింది. పరిహారం తీసుకునే విషయంలో తాము ఎలాంటి కాలపరిమితి విధించలేదని, తుది దర్యాప్తు నివేదిక వచ్చేవరకు వేచి ఉండేందుకు బాధిత కుటుంబాలకు పూర్తి స్వేచ్ఛ ఉందని పేర్కొంది.

**విమాన ఇంధనం మరో 10% భారం**
తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడకుండా.. నష్టపరిహారం నేరుగా పొందాలని పలు కుటుంబాలు కోరుకుంటున్నాయని, అందువల్లే పరిహార ప్రతిపాదనలు చేశామని ఎయిరిండియా వెల్లడించినట్లు తెలుస్తోంది. తాము అంతర్జాతీయ నిబంధనలు పాటిస్తున్నామని, వాటికి అనుగుణంగానే నష్టపరిహారాన్ని ప్రతిపాదించామని స్పష్టత ఇచ్చినట్లు సమాచారం.

## ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి.. సెన్సెక్స్ +64, నిఫ్టీ-27



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఆరంభ లాభాలను కోల్పోయాయి. మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ స్టాక్స్ అండతో ఉదయం లాభాల్లో రాణించిన సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో ఆ లాభాలు ఆవిరయ్యాయి. దీంతో సెన్సెక్స్ 64 పాయింట్లు లాభంతో ముగియగా.. నిఫ్టీ 27.15 పాయింట్లు నష్టపోయింది. ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు మేర క్షీణించింది.

సెన్సెక్స్ ఉదయం 73,988.27 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,918.76) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,613.01 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి ఆరంభ లాభాలను కోల్పోయి 73,983.18కి పరిమితమైంది. నిఫ్టీ 23,214.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.27గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ముడి చమురు బ్యారెల్ ధర 91.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4167 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# తగ్గిన బంగారం, వెండి ధరలు



**ముంబయి:** దేశీయంగా బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.4300 క్షీణించి రూ.1.56 లక్షలకు (అన్ని పన్నులూ కలిపి) చేరింది. కిలో వెండి సైతం దాదాపు రూ.10వేలు తగ్గి రూ.2.45 లక్షలకు (అన్ని పన్నులూ కలిపి) పలుకుతోంది. క్రూడాయిల్ రేట్లు పెరగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం వల్ల డిమాండ్ తగ్గుముఖం పట్టడం కారణంగా ఈ లోహాల ధరలు క్షీణించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర రోజు వ్యవధిలో 90 డాలర్లు క్షీణించి 4168 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 2.24 శాతం క్షీణించి 63.87 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**గోల్డ్‌బాండ్లపై జాక్‌పాట్.. గ్రాముకు 11,500 లాభం**

అమెరికా- ఇరాన్ మధ్య మరోసారి ఘర్షణలు ప్రారంభం కావడంతో క్రూడాయిల్ ధర మరోసారి 90 డాలర్ల ఎగువకు చేరింది. దీనికితోడు అమెరికా డాలర్ బలోపేతం కావడంతో బంగారం ధరలు దిగి వచ్చాయని పీఎల్ వెల్త్ ప్రోడక్ట్ అండ్ ఫ్యామిలీ ఆఫీస్ ఇవడ్ రాజ్‌కుమార్ సుబ్రమణియన్ పేర్కొన్నారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న భయాలు, దీర్ఘకాలం అధిక వడ్డీ రేట్లు కొనసాగే అవకాశం ఉండడంతో వీటికి డిమాండ్ తగ్గి ధరలు తగ్గుముఖం పట్టడానికి ప్రధాన కారణమని చెప్పారు. అమెరికా బాండ్లపై రాబడులు పెరగడం, ద్రవ్యోల్బణ భయాలూ కారణమని లెమన్ మార్కెట్స్ డెస్క్ రీసెర్చ్ అనలిస్ట్ గౌరవ్ గార్గ్ పేర్కొన్నారు.

## స్టాక్ మార్కెట్ Stock Market

## మిడ్‌రేంజ్ యూజర్ల కోసం రియల్‌మీ నుంచి కొత్త ఫోన్




ఒప్పో అనుబంధ సంస్థ రియల్‌మీ పీ4 సిరీస్‌లో మరో ఫోన్‌ను తీసుకొచ్చింది. పీ4ఆర్ 5జీ (Realme P4R 5G) పేరిట దీన్ని విడుదల చేసింది. మిడ్‌రేంజ్ సెగ్మెంట్‌లో స్మార్ట్‌ఫోన్ కోరుకునే వారి కోసం ఈ ఫోన్‌ను తీసుకొచ్చింది. 8000 ఎంఏహెచ్ బిగ్ బ్యాటరీ, 45W ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో ఈ ఫోన్ వస్తోంది.

రియల్‌మీ పీ4ఆర్ 5జీలో 6.8 అంగుళాల హెచ్‌డీం 144 Hz ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇచ్చారు. 1200 నిట్స్ పీక్‌బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తుంది. డైమెన్‌సిటీ 6300 ప్రాసెసర్ ఇచ్చారు. వెనుకవైపు 50 ఎంపీ ప్రధాన కెమెరా, 2 ఎంపీ ఇచ్చారు. ముందు వైపు సెల్ఫీల కోసం 8 ఎంపీ కెమెరా ఉంది. ఆండ్రాయిడ్ 16తో కూడిన రియల్‌మీ యూఐ 7తో పనిచేస్తుంది. 2 ఏళ్లు ఓఎస్ అప్‌డేట్స్, 3 ఏళ్లు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తున్నారు. ఐపీ 65 రేటింగ్, ఏఐ పల్స్ లైట్, మిలిటరీ గ్రేడ్ సర్టిఫికేషన్ వంటి ఫీచర్లు ఉన్నాయి. 8000 ఎంఏహెచ్ బ్యాటరీతో మూడు రోజుల పాటు ఫోన్ వాడుకోవచ్చని కంపెనీ చెబుతోంది. 45W ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో పాటు 27W రివర్స్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది.

**ఇక ధర విషయానికొస్తే..**
ఈ ఫోన్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ.18,999గా నిర్ణయించారు. 6జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ.20,999, 6జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.22,999గా కంపెనీ పేర్కొంది. కార్డు ఆఫర్‌తో రూ.2 వేలు డిస్కౌంట్ లభిస్తుంది. జూన్ 17 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. సిల్వర్ గ్లేర్, టైటానియం గ్లేర్, లావెండర్ గ్లేర్ రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, రియల్‌మీ ఇండియా స్టోర్‌లో కొనుగోలు చేయొచ్చు.

### ఎయిర్‌టెల్ ప్రయారిటీ

## పోస్ట్‌పెయిడ్ ఇకపై ఫాస్ట్‌లేన్

ప్రముఖ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్ పెయిడ్ ప్లాన్‌ను ఫాస్ట్‌లేన్‌గా రీబ్రాండ్ చేసింది (వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో ఈ మేరకు మార్పులు తీసుకొచ్చింది. పోస్ట్‌పెయిడ్ ప్లాన్ పేరు మాత్రమే మారిందని, సేవల్లో ఎలాంటి మార్పులూ ఉండబోవని కంపెనీ స్పష్టంచేసింది. ఇందుకు సంబంధించి ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల 5జీ స్లైసింగ్‌లో భాగంగా ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్‌ను ఎయిర్‌టెల్ తీసుకురాగా.. అది కాస్తా చర్చనీయాంశమైంది. నెట్ న్యూట్రాలిటీకి వ్యతిరేకమన్న వాదనలు వినిపించాయి. ఈ క్రమంలో పేరు మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది. "పోస్ట్‌పెయిడ్ లాంచ్ క్యాంపెయిన్ ముగిసింది. బ్రాండ్ పేరు మాత్రమే మారింది. 5జీ స్లైసింగ్ ప్లాన్‌లో, ప్రయోజనాల్లో ఎలాంటి మార్పులూ ఉండవు. పోస్ట్‌పెయిడ్ కస్టమర్ల కోసం తీసుకొచ్చిన ఫాస్ట్‌లేన్ విధానం వల్ల ప్రీపెయిడ్ యూజర్లపై ఎలాంటి ప్రభావం ఉండబోదు" అని ఎయిర్‌టెల్ ప్రతినిధి తెలిపారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం Singidi



## పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చోల్లేటి శ్యామ్

### నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పట్టణ పెయింటర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించుకుని ఏకగ్రీవంగా అధ్యక్షులు చొల్లేటి శ్యామ్ ఉపాధ్యక్షులు పొడేటి మొగిలి గౌరవ అధ్యక్షులు జక్కే రవీందర్ తో పాటు ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో పెయింటింగ్, పుట్టి, సీలింగ్ తదితర నిర్మాణ రంగాలకు సంబంధించిన పనులు చేసే కార్మికులు, పెయింటర్లకు నూతన కమిటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. కమిటీ సభ్యులందరూ ఐక్యతతో పనిచేస్తూ, పెయింటర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు పెయింటర్లకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి భవన నిర్మాణం, పెయింటింగ్ పనుల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు, లేబర్ కార్డులు, హెల్త్ కార్డులు తదితర ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా అవసరమైన సహకారం అందిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచూ శివ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జక్కే ప్రభాకర్, చరణ్, నర్సయ్య యాదగిరి, జమీర్, జానీ తదితరులు పాల్గొన్నారు..

## 'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్

**హైదారాబాద్, (సింగిడి)::** తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును హైదరాబాద్ మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. వివరాల్లోకి వెళితే.. ఓ యువతి ఈ నెల 9న మియాపూర్ పోలీసులకు రాజుపై ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధించాడని, సినీ రంగంలో అవకాశాల పేరుతో వంచించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, రాజు అరెస్ట్ విషయాన్ని పోలీసులు ఇన్ని రోజులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. యువతి చేసిన ఆరోపణలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు ముగిసిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

### మోర్తాడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ

## అధ్యక్షులుగా సయ్యద్ మన్నా...



**ఆర్మూర్, (సింగిడి):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుగా సయ్యద్ మన్నాబాయ్ ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుగా తన ను నమ్మకంతో నియామకం చేసిన బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, నియామకానికి కృషి జిల్లా డిసిసి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వై. శ్రీ. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కూరి ఆనంద్, మోర్తాడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం మైపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్గుల్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అంజాద్ కు, కృషిచేసిన ప్రతి ఒకరికి ప్రత్యేక ధన్యవాదాలు మోర్తాడ్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ మన్న భాయ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### మండలంలోని అన్ని గ్రామాల కుటుంబాల సభ్యులకు

## నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ...

### ఇందిరమ్మ ఇళ్లపై కాంగ్రెస్ మండల సమావేశంలో శివనోల్ల శివకుమార్ వెల్లడి



**ఆర్మూర్, (సింగిడి):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రేషన్ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు మొత్తం 1,419 కొత్త రేషన్ కార్డులు మంజూ రైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ తెలిపారు. ఏర్గట్లకు 550, దోంచందకు 75, గుమ్మిర్యాల్‌కు 150, తడపాకల్‌కు 190, బట్టాపూర్‌కు 132, తోర్తికి 150, తాళ్లరాంపూర్‌కు 132, నాగేం ద్రనగర్‌కు 40 కార్డులు వచ్చినట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా సుమారు 4,200 కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరు తుందని, పాత రేషన్ కార్డుల్లో మరో 1,500 మంది కుటుంబ సభ్యులను అదనంగా చేర్చినట్లు తెలిపారు. మొత్తంగా మండలానికి సుమారు 306.16 క్వింటాళ్ల అదనపు బియ్యం అందుబాటులోకి వచ్చిందన్నారు.

**. . . 401 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు..**

మొదటి విడతలో ఏర్గట్ల మండలానికి 401 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 313 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని శివన్నోళ్ళ శివకుమార్ తెలిపారు. ఇళ్లు నిర్మించుకోలేమని తెలియజేసిన లబ్ధిదారులను తొలగించి, వారి స్థానంలో మరో 88 ఇళ్లు కొత్తగా మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అధికారులు లబ్ధిదారుల జాబితాను పంపించారని, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కతో ఆమోదం పొందేలా చర్యలు తీసుకున్నా మని, త్వరలోనే మంజూరు అవుతాయని తెలిపారు. ఇళ్లు లేని అర్హులైన వారు ఆధార్, రేషన్ కార్డులతో గ్రామపంచాయతీ లేదా ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ఓటు హక్కు కోల్పోకుండా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి...**

సర్ రెండో విడతలో భాగంగా ఓటర్లకు నోటీసులు అందుతున్నందున కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోల్పోకుండా, ఓటు హక్కు ప్రతి ఒక్కరు పొందేలా కాంగ్రెస్ ప్రతి కాంగ్రెస్ నాయకుడు కృషి చేయాలని శివన్నోళ్ళ శివకుమార్ పిలుపునిచ్చారు.

## బచ్చు భాస్కర్‌కు ఘన సన్మానం..



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు భాస్కర్ ను ఘనంగా సన్మానించిన జమ్మికుంట లారీ అసోసియేషన్ నాయకులు. శనివారం జమ్మికుంట లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏం రామస్వామి ఉపాధ్యక్షులు వజ్జపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న మల్లారెడ్డిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యాపార రంగంలో ఎంతో అనుభవం కలిగిన బస్సు భాస్కర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది తన సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పొనగంటి మల్లయ్య దేవేంద్ర కోటి ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### మోర్తాడ్ లో వెయ్యి రోజుల పాలన

## విజయోత్సవ భారీ సభ...

### చురుకుగా కొనసాగుతున్న సభ వేదిక పనులు..

### వెయ్యి రోజుల పాలన విజయోత్సవ సభకు ఇన్చార్జి మంత్రి సీతక్క రాక...



**ఆర్మూర్, (సింగిడి):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల మార్కెట్ కమిటీ విశాలమైన మైదానంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ మహాసభ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 రోజుల పాలన విజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బాల్కొండ నియో జకవర్గం స్థాయిలో జరిగే వెయ్యి రోజుల పాలన కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన విజయోత్సవ మహాసభకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క విచ్చేస్తున్న నేపథ్యంలో సభ వేదిక పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. సభకు విచ్చే సే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో సభా వేదిక పనులు సక్రమంగా జరుగుతున్నాయి. సభను జయప్రదం చేయడానికి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు. స్థానిక మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల రాములు, బద్దం మహిపాల్, ఎలాల ప్రకాష్, చొక్కాయి గంగారెడ్డి, కమటం ప్రదీప్ కుమార్, సైతం దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు

## శ్రీహరిరావు ప్రత్యేక చొరవతో సరస్వతి కాలువకు నీటి విడుదల



**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** నిర్మల్ నియోజకవర్గంలోని సోన్, లక్ష్మణచాందా, మామడ మండలాల రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సరస్వతి కాలు వకు ఆదివారం ఉదయం నీటిని విడుదల చేయ నున్నట్లు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి తెలిపారు. శనివారం నిర్మల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా మూడు మండలాల్లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిం దని భీమ్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజాప్రతినిధులు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావును కలిసి సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. రైతుల సమస్యను గుర్తించిన శ్రీహరిరావు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ విషయాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారని, అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా విజ్ఞప్తి చేశారని భీమ్‌రెడ్డి తెలిపారు. శ్రీహరిరావు విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో చర్చించి ఆదివారం ఉదయం సరస్వతి కాలువకు నీటిని విడుదల చేయడానికి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. శ్రీహరి రావు ప్రత్యేక చొరవతో నీటి విడుదలకు మార్గం సుగమం కావడంతో మూడు మండలాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సోన్, లక్ష్మణచాందా, మామడ మండలాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నా యని, ఈ నీటి విడుదలతో ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని భీమ్‌రెడ్డి అన్నారు. నీటిని వారాబందీ పద్ధతిలో విడుదల చేయనున్నందున రైతులు సమన్వయంతో నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ కొంద్రు రామ్‌రెడ్డి, గండి రామన్న , దత్తసాయి ఆలయ చైర్మన్ కొట్టె శేఖర్, లక్ష్మణచాందా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, మామడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్, బాపయ్య, ప్రతాప్ రెడ్డి , గంగారెడ్డి కలగిరి తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర పెళ్లికి.. ఇంటినే కూల్చేశారా?

### జెసీబీతో ఇల్లు ధ్వంసం చేశారన్న ఆరోపణలపై విచారణ జరపాలి: చెప్యాల ప్రకాష్

**భీమదేవరపల్లి (సింగిడి):** కులాంతర వివాహం చేసుకున్న ప్రేమజంట ఇంటిని జెసీబీతో కూల్చివేశారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనుర్ లో ఆయన మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రేపల్లె గ్రామంలో జరిగినట్లు చెబుతున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ మాదిగ యువకుడు, బీసీ యువతి కులాంతర వివాహం చేసుకున్నందుకు కొందరు వ్యతిరేకించి ఇంటిని కూల్చివేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ప్రేమను, పెళ్లిని అడ్డుకోవడమే కాకుండా ఇంటినే కూల్చివేయడం



రాజ్యాంగ విలువలకు విరుద్ధమని అన్నారు. వయోజనులు తమకు నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకుని స్వేచ్ఛగా జీవించే హక్కు కలిగి ఉన్నారని, ఇలాంటి జంటలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ఘటనపై నిజానిజాలు తేల్చి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి: మల్యాల సిఐ రాజ్‌కుమార్

**మల్యాల, (సింగిడి):** సోమవారం నుండి మొదలుకానున్న గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మల్యాల సిఐ రాజ్ కుమార్ మండపాల నిర్వాహకులను కోరారు. శనివారం ఓ ఫంక్షన్ హాలులో సిఐ రాజ్ కుమార్ ఎస్సై సందీప్ ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ నవరాత్రులు నిర్వహించే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని ఉత్సవాల సమయంలో ఇలాంటి అవంచనియా సంఘటనలు ఘర్షణలు చోటు చేసుకోకుండా శాంతిభద్రతలు కాపాడేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్నిమాపక జాగ్రత్తలు, తగినంత వెలుతురు త్రాగునీటి సౌకర్యం, పార్కింగ్ వంటి ఏర్పాట్లు కూడా తప్పనిసరిగా చూసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి




అన్నారు. మండపాల వద్ద నిర్వాహకులు, వాలంటీర్లు అందుబాటులో ఉండాలని అనుమతులు లేకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని రెచ్చగొట్టే పాటలు, ప్రసంగాలు, లేదా ఇతర కార్యక్రమాలకు తావివ్వరాదని సూచిస్తూ అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించడం వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వహణ పోలీస్ శాఖకు తమ పూర్తి సహకారం అందిస్తూ శాంతిభద్రతలు మరియు సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వివరించాలని ఆయన కోరారు.

### బెజ్జంకి మండలంలో

## కలెక్టర్ హైమావతి ఆకస్మిక పర్యటనలు...




**బెజ్జంకి, (సింగిడి):** బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు సమయ వేళలు పాటిస్తున్నారా అని ఆరా తీశారు. 24/7 ఆసుపత్రి కావున రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మలేరియా, డెంగ్యూ కేసులు వివరాలను ఏఎన్ఎం, సూపర్ వైజర్లతో ఆరా తీశారు. ప్రతివారం నిర్వహించే శానిటేషన్ డ్రైవ్ లో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు సీజనల్ వ్యాధులకు గురికాకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు. బెజ్జంకి మండలంలోని తెలంగాణ మెడల్ స్కూల్- బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, ప్రతి వంటకం విద్యార్థులకు సరిపోయే విధంగా రుచికరంగా వండి విద్యార్థులకు పెట్టే విధంగా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు తనిఖీ చేస్తూ అసహనం వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థుల హాజరు ప్రకారమే ప్రతిదీ రాయాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రిజిస్టర్ మైంటైన్ చేయడంలో పలు సూచనలు చేశారు.

### స్మార్ట్ రేషన్ కార్డులను

## పంపిణీ చేసిన సర్పంచ్ శ్రావణి



**ధర్మారం (సింగిడి):** మండలంలోని పత్తిపాక గ్రామంలో ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ మాదాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అనుగుణంగా వివిధ కార్యక్రమాలు చేస్తుందని అలాగే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి హరీష్ వార్డు సభ్యుడు అంజయ్య నాయకులు రవీందర్ గౌడ్, ఆకుల లచ్చయ్య, లంక వేణు, గ్రామ రెవెన్యూ అధికారి సంజీవ్ మందాల కర్ణాకర్ కరోబార్ రవికుమార్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ముద్దుబిడ్డకు డాక్టరేట్

### పట్టుదలతో పరిశోధన చేసి డాక్టర్‌గా రాము గౌడ్



**భీమదేవరపల్లి (సింగిడి):** : గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి ఉన్నత విద్యలో డాక్టరేట్ సాధించిన మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం డైరెక్టర్ మూల రాము గౌడ్ అరుదైన ఘనత సాధించారు. అస్సాంలోని జాతీయ సాంకేతిక సంస్థ సిల్చర్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో డీప్ లెర్నింగ్ నమూనాతో మానవ కార్యకలాపాల గుర్తింపుఅంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు. ముల్కనూర్‌కు చెందిన మూల ప్రభాకర్--వజ్రమ్మ దంపతుల మూడో కుమారుడైన రాము గౌడ్ తన విద్యాభ్యాసాన్ని ముల్కనూర్‌లో ప్రారంభించి, బీటెక్, ఎంటెక్ పూర్తి చేశారు. పరిశోధనలో భాగంగా మూడు అంతర్జాతీయ జర్నల్ పత్రాలు, రెండు అంతర్జాతీయ సదస్సు పత్రాలను ప్రచురించారు. ప్రస్తుతం సహాయ ఆచార్యుడిగా పనిచేస్తూ, ప్రజా గ్రంథాలయ సేవల్లోనూ భాగస్వామ్యం అవుతున్నారు. రాము గౌడ్ డాక్టరేట్ సాధించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి వేముల శ్రీనివాసులు, ప్రజా గ్రంథాలయ చైర్మన్ వంగా రవీందర్ గౌడ్‌తో పాటు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## రెండు బోర్లపై కాంగ్రెస్ ప్రచారం హాస్యాస్పదం బీఆర్ఎస్ మండిపాటు

**– అజ్మీరా శంకర్ నాయక్**

**బీఆర్ఎస్ అడ్వాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు**



**మల్హర్, (సింగిడి):** అడ్వాలపల్లి గ్రామంలో రెండు బోర్లు మంజూరైన విషయంపై కాంగ్రెస్ నాయకులు తమఘనతగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ అడ్వాలపల్లి గ్రామ శాఖఅధ్యక్షుడు అజ్మీరా శంకర్ నాయక్ తీవ్రంగా ఖండించారు. మంత్రి శ్రీధర్ బాబుఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సూచనలతో అడ్వాలపల్లి గ్రామ పంచాయతీపరిధిలోని బీసీ కాలనీతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెండు బోర్లుమంజూరయ్యాయని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం విడ్డూరంగాఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సర్పంచ్ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ బీసీకాలనీలో బోర్ ఏర్పాటు చేయని నాయకులు, ఇప్పుడు తామే మంత్రి వద్ద చెప్పిబోర్లు మంజూరు చేయించామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సర్పంచ్ఎన్నికల సమయంలో తమ అభ్యర్థి అజ్మీరా సారక్క, బీఆర్ఎస్ జిల్లా యువజననాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్, ఇతర బీఆర్ఎస్ నాయకులు బీసీ కాలనీ ప్రజలకుబోర్ ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాటప్రకారమే ఎన్నికల అనంతరం ప్రజల నీటి అవసరాలను గుర్తించి బోర్ ఏర్పాటుకుచర్యలు చేపట్టామని అన్నారు. గ్రామ పంచాయతీ అవసరాల కోసం జీపీ కార్యాలయంవద్ద కూడా మరో బోర్ అవసరమని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు వినతులుసమర్పించి, డి ఎం ఎఫ్ టి/సి ఎస్ ఆర్, నిధుల ద్వారా రెండు బోర్లు మంజూరుచేయాలని కోరినట్లు తెలిపారు. అధికారుల సూచన మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగ్రామానికి వచ్చి ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించిన సమయంలో గ్రామంలోనినీటి సమస్యలను వివరించి, రెండు ప్రాంతాల్లో బోర్ల అవసరాన్ని అధికారులదృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. నిరంతర ప్రయత్నాలు చేసి, ప్రజలఅవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వల్లే రెండు బోర్లు మంజూరయ్యాయనిఅజ్మీరా శంకర్ నాయక్ స్పష్టం చేశారు. ఈ బోర్లు కాంగ్రెస్ నాయకుల వల్లగానీ, వారి నాయకుల వల్ల గానీ మంజూరు కాలేదు. ప్రజల కోసం మేము చేసినప్రయత్నాల ఫలితంగానే మంజూరయ్యాయి" అని అన్నారు. అధికారంలో ఉండి ఇన్నాళ్లు గ్రామ ప్రజల నీటి సమస్యను పట్టించుకోని వారుఇప్పుడు బోర్లను తామే మంజూరు చేయించామని చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవపట్టించడమేనని విమర్శించారు. అడ్వాలపల్లి గ్రామానికి ఇప్పటివరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయించలేని కాంగ్రెస్ నాయకులు, రెండు బోర్ల విషయంలో మాత్రం తమ ఘనతగాప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎవరు హామీ ఇచ్చారు, ఎవరు ఆ హామీని నిలబెట్టుకున్నారు, ఎవరు ప్రజల సమస్యలకోసం అధికారుల వద్దకు వెళ్లారన్నది గ్రామ ప్రజలకు బాగా తెలుసని అజ్మీరా శంకర్ నాయక్ పేర్కొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్



**బెజ్జంకి, (సింగిడి):** విద్యా రంగంలోని సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు ఏబీవీపీ నాయకుడు అడుకని వీరేశంను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా వీరేశం మాట్లాడుతూ హక్కుల కోసం గళమెత్తుతున్న విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని మండిప డ్డారు. విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా పోరాడుతున్న వారిని అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయాలని చూడటం సరైన విధానం కాద న్నారు. అరెస్టులతో విద్యార్థుల గొంతును నొక్కలేరని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

## ప్రకృతి హితమే పండుగల పరమార్థం..

### మట్టి గణపతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, (సింగిడి):** ప్రకృతి హితమే పండుగల పరమార్థమని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ సర్కిల్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంటుందని అన్నారు. ప్రకృతితో మమేకమవుతూ నేల, నీరు, చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తులను ఆరాధించడం భారతీయ సంస్కృతిలో భాగమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని సూచించారు. ప్రతి ఏటా బల్దియా ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది సుమారు 600 మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని, వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి,



ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 13-9-2026

రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ పురస్కారాలను

## అందుకున్న డాక్టర్ బాలు-రజని



**కామారెడ్డి రూరల్, (సింగిడి):** వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఈ రోజు హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బాలు, లింగంపేట్ మండల కేంద్రంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బుక్క రజని దంపతులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా రాలు - 2026 ను వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కాచం సత్యనారాయణ,యాదగిరిగుట్ట దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ గుండా మల్లయ్య గుప్త,పవన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవి గుప్త లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీ తలు డాక్టర్ బాలు,బుక్క రజనిలు మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎం పిక చేసిన నిర్వాహకులు కాచం సత్యనారాయణ గుప్తకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అయిపోయిందా ఉపాధ్యా యుడు కేవలం బోధననే కాకుండా విలువలను,సామాజిక సేవా దృక్ప థాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

మట్టి గణపతులను పూజించి

## పర్యావరణాన్ని కాపాడాలి




**కమలాపూర్, (సింగిడి):** వినాయక చవితి సంద ర్భంగా ప్రకృతి సిద్ధంగా మట్టితో తయారైన వినాయక ప్రతిమలను పూజించాలని మండలంలోని ఉప్పల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రదనిపాధ్యాయురాలు నిర్మల ప్రజలను కోరారు. పాఠశాల ఏకోక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు .వాటిని గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు, గ్రామ స్తులు రసాయ నాలతో తయారైన వినాయక ప్రతిమలను పూజించ కుండా మట్టితో తయారైన వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. రసాయనలతో తయారైన విగ్రహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. వినాయక విగ్రహాలను తొమ్మిది రోజుల పూజానంతరం చెరువులో నీటి గుంటలలో నిమజ్జనం చేయడం వల్ల వాటిలో ఉండే నీరంతా కలుషితమవుతుందని తెలిపారు. నీట లో ఉన్న జంతుజాలం చనిపోతాయని కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలనే ఉద్దేశంతోనే పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా జక్కు రాజు గౌడ్ నియామకం



**కమలాపూర్, (సింగిడి):** ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జక్కు రాజు గౌడ్ ను నియామకం జరిపినట్లు ఎఐటియుసి నాయకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగవ మహాసభలు కరీంనగర్ పద్మనా యక కల్యాణ మండపంలో జరిగాయన్నా రు. ఈ మహాసభలో పీపుల్‌స్టార్ ఆర్ నారా యణ మూర్తి జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, తక్కల్లపల్లి శ్రీనివాసరావు, జాతీయ ఏఐటీయూసీ కార్యదర్శి అమరచిత్ కౌర్‌లతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ మహాసభలో ఎఐటియుసి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తున్న జక్కు రాజు గౌడ్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జక్కు రాజు గౌడ్ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో కార్మికుల హక్కులకోసం కార్మికుల పక్షాన పోరాటాలు కొనసాగిస్తానని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందచేత



**కమలాపూర్, (సింగిడి):** మండలంలోని వంగపల్లి గ్రామంలో ఈ మధ్య మృతి చెందిన పోలోజు భాగ్యమ్మ, మూల కనుకయ్య కుటుంబాలను గ్రామ సర్పంచ్ నకీర్త రాజు పరామర్శిం చారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 75 కిలోల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇంజపల్లి రామస్వామి, బిఆర్ఎస్ నాయకులు అంకిల్ల సదానం దం,వార్డుసభ్యులు శనిగరం రవి,చిలువేరు రఘు, దోనికేల తిరు పతి, ధర్మేందర్,చంద్రమోహన్, ముక్కెర అనిల్, మూల రమేష్ , రాజు, శ్రీనివాస్,పవన్, పోలోజు భిక్షపతి, రమేష్, ఎలబోయిన రవి పాల్గొన్నారు.

## శనిగరంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన



**కమలాపూర్ (సింగిడి):** శాసనసభాపతి గడ్డం ప్రసాద్ పై బి ఆర్ ఎస్ శాసన మండలి సభ్యులు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా టిపిసిసి ఆదేశాల మేరకు శనివారం మండ లంలోని శనిగరం గ్రామ కూడలిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దళిత వ్యతిరేక పునాదులపై ఏర్పడ్డ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. శాసనసభాపతి దళితుడని బి ఆర్ ఎస్ నాయకులు చిన్న చూపు చూస్తున్నారని తెలిపారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌కు నిరసన తెలపడా నికి వెళితే పసుపు నీళ్ళు చల్లి శుద్ధిచేయడం దళితులను అవమానిం చడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఇన్చార్జ్‌లు పాడి కల్పన, రాజేశ్వరరావు, నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ మౌటం కుమారస్వామి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, బొల్లం రాజిరెడ్డి, విష్ణుదాసు వంశీధర్ రావు,ఆడెపు విజయ, పుల్ల శోభన్, రెక్కల నారాయణరెడ్డి,గూడెపు మొగిలయ్య, నాంపల్లి ప్రభాకర్ ,జనగాని శివకృష్ణ, గట్టు శ్రీధర్, నెగ్గుల లింగయ్య, మాట్ల కళ్యాణ్, కొండ తిరుపతి, పరశురాములు, పల్లె సమ్మిరెడ్డి, దూడ శ్రీకాంత్ రెడ్డి, గాలిబు నవీన్ ,భాష బోయిన రమేష్, తాటిపాముల రాములు, పూజారి రమేష్, పైసా శరత్ ,చీరాల రోహిత్, దేశిని ప్రవీణ్ ,అబ్బరవీణ అనిల్, శనిగరపు రమేష్, గంధసిరి అనిల్, మౌటం నాగరాజు, జన్ను బిక్షపతి ,వసంతరావు ,వీరేశం,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మవి డిజైనర్ బోటిక్ షాప్ ప్రారంభోత్సవం

పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్





**కామారెడ్డి (సింగిడి):** కామారెడ్డి లో నూతనంగా ఏర్పాటు చేసిన 'మవి డిజైనర్ బోటిక్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి బోటిక్‌ను ప్రారంభించిన అనంతరం, నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మవి డిజైనర్ బోటిక్ ప్రజలకు నాణ్యమైన డిజైనర్ దుస్తులు,ఆధునిక ఫ్యాషన్ వస్త్రాలను అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా మహిళలకు,యువతకు ఉపాధి అవకా శాలు పెరగడంతో పాటు పట్టణంలో వ్యాపార రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఛైర్‌పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శ్రీనివాస్,దాసు, ప్రేమ్,రాములు, దిలీప్, పుల్యా,బోటిక్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు,సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు కృషి

ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తాం



**బిజినపల్లి, (సింగిడి):** భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సీపీఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. సీతా రాం ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా శుక్రవారం బిజినపల్లి మండల కేంద్రం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా గుంపల్లి అశోక్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణతో పాటు పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం సీతారాం ఏచూరి జీవితాంతం పోరాడారని కొనియాడా రు. ప్రజా సమస్యలపై ఆయన చూపిన పోరాట పంథా స్ఫూర్తిదాయకమ న్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయడమే సీతారాం ఏచూరికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సీపీఎం కార్యక ర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు రాములు, నర్సింహా, ఎల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాటు సార జీవితాలను నాశనం చేస్తుంది...

సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్
500 లీటర్ల బెల్లం పానకం,
20 లీటర్ల నాటుసారా ధ్వంసం.
మరిపెడ సీఐ పవన్ కుమార్





**దోర్నకల్ /మరిపెడ (సింగిడి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు శనివారం తెల్లవారు జామున మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమ నాటుసారా తయారీ,విక్రయాలు,ఇతర చట్టవ్య తిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపు తూ విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టా రు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి.ఐపీఎస్ ఆదేశాల మేరకు మరిపెడ సీఐ ఎల్.పవన్ కుమార్,ఎస్సై గండ్రాతి సతీష్ ఆధ్వర్యంలో మరిపెడ సర్కిల్ పోలీసులు గుర్రప్ప తండా,లచ్చ తండా,తండా ధర్మారం గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన ఇళ్లు, వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు.
తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 02 కార్లు,02 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అక్ర మ నాటుసారాపై ఉక్కుపాదం తనిఖీల్లో అక్రమ నాటుసారా తయారీకి వినియోగిస్తున్న సుమారు 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అలాగే 20 లీటర్ల నాటుసారాను గుర్తించి ధ్వంసం చేశారు. అక్రమ మద్యం తయారీ,నిల్వ,విక్రయా లకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

**గ్రామస్తులకు అవగాహన**

తనిఖీల అనంతరం గ్రామస్తులకు పోలీసులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమా దాల నివారణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా అనుమానా స్పద కార్యకలాపాలు కనిపించినా, అక్రమ మద్యం లేదా మత్తు పదార్థాలకు సంబం ధించిన సమా చారం తెలిసినా వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా యువ త చెడు స్నేహాలకు దూరంగా ఉండేలా తల్లిదం డ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని పోలీసులు సూచించారు. పిల్లలను తల్లిదం డ్రులు ఎప్పటి కప్పుడు గమనిస్తూ,వారు ఎవరితో స్నేహం చేస్తు న్నారు,ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు అనే విషయాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. యువత చెడు స్నేహాల వైపు వెళ్లకుండా వారికి సమాజంలో జరుగుతున్న మంచి,చెడు పరిణామాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వివరించాలని సూచించారు. తమ గ్రామాల్లో ఉద్యోగాలు చేస్తూ,వ్యాపారాలు నిర్వహిస్తూ జీవితంలో స్థిరపడిన వారిని పిల్లలకు ఆదర్శంగా చూపించాలని తెలిపారు. కష్టపడి జీవితంలో స్థిరపడిన వారి గౌరవం,విజయాలను పిల్లలకు తెలియజేసి,వారు కూడా భవిష్యత్తులో మంచి మార్గంలో పయనించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. యువత మత్తు పదార్థాలకు,చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య,ఉద్యోగం,ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలా పాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మరిపెడ ఎస్ఐ మైబూబీ,సీరోల్ ఎస్ఐ సంతోష్,చిన్న గూడూరు ఎస్ఐ కుశకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శలో విద్యార్థులకు మాక్ పోలింగ్

స్కూల్ లీడర్‌తో పాటు పలు పదవులకు ఎన్నికలు..ప్రజాస్వామ్య విలువలపై అవగాహన





**కాటారం, (సింగిడి):** విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో శనివారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై ప్రత్యక్ష అనుభవం కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులే అభ్యర్థులుగా, ఓటర్లుగా, పోలింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బందిగా వివిధ పాత్రలను పోషించారు. పాఠశాల స్కూల్ లీడర్‌తో పాటు హౌస్ కేప్టెన్స్ , స్పోర్ట్స్ లీడర్ , పలు నాయకత్వ పదవులకు ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల గుర్తింపు, ఓటింగ్ విధానం, పోలింగ్ కేంద్రం నిర్వహణ, ఓటు నమోదు, ఈవీఎం వినియోగం, ఎన్నికల నియమ నిబంధనలు తదితర అంశాలను విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ప్రత్యేకంగా ఈవీఎంలను ఏర్పాటు చేసి విద్యార్థులతో మాక్ ఓటింగ్ నిర్వహించడం ద్వారా ఎన్నికల ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. మాక్ పోలింగ్‌కు ముందు విద్యార్థులకు ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత, బాధ్యతాయుతమైన ఓటరు పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. "మాక్ పోలింగ్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు, ఎన్నికల నిర్వహణపై పుస్తక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ అవగాహన కలుగుతుంది. చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా ఎదిగేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మంజూరు చేస్తే ఎన్నికల హామీ అని చెప్పుకోవడం సిగ్గుచేటు

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజ్‌నాయక్



**మల్హర్, (సింగిడి):** ప్రభుత్వం మంజూరు చేసిన బోరు బావులను తన ఎన్నికల హామీ మేరకు వేయిస్తున్నానని చెప్పుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు అజ్మీరా రాజ్‌నాయక్ విమర్శించారు. శనివారం విడుదల చేసిన ఒకప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పల్లెల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా రాష్ట్రప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రిదుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు, జయశంకర్ భూపా లపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీఎం ఎఫ్‌టీ నిధుల ద్వారా మంథని నియోజక వర్గంలో పలు బోరు బావులకుమంజూరు లభించిందని తెలిపారు. ఈ క్రమంలో మల్హర్‌రావు మం డలంలో సుమారు 18బోరు బావులు మంజూరయ్యా యని, వాటిలో భాగంగా ఆద్వాలపల్లి గ్రామంలో బీసీకాలనీతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెండు బోరు బావులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన బోరు బావులను గ్రామపంచాయతీతీర్మానాల ప్రకారం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కొన్ని గ్రామాల్లోసర్పంచులు, మరికొన్ని చోట్ల కాంట్రాక్టర్ల ద్వారా పనులునిర్వహిస్తున్న ట్లు వివరించారు. ఆద్వాలపల్లి గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వంమంజూరు చేసిన బోరు బావులను ఏర్పాటు చేస్తుండగా, వాటిని తాను ఎన్నికలహామీలో ఇచ్చిన మాట ప్రకారం వేయిస్తున్నానని సర్పంచ్ చెప్పుకోవడం సరైనదికాదని రాజ్‌నాయక్ అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, గ్రామపంచాయతీతీర్మానం మేరకే బోరు బావుల ఏర్పాటు జరుగుతోం దని, ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా ఎన్నికల హామీగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

# మట్టి వినాయకుల పంపిణీ



**భిక్కనూరు, (సింగిడి):** వినాయక చవితిని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా భారతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భిక్కనూరు గాంధీచౌక్ వద్ద ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు మొహమ్మద్ ఇలియాస్ హాజరై, తన చేతుల మీదుగా భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఈ సందర్భంగా సూచించారు. భారతీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లింగాల రాజబాబు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్న గారి నరేందర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేశ్, తిప్పాపూర్ పిఎసిఎస్ చైర్మన్ భీంరెడ్డి, అంతంపల్లి పిఎసిఎస్ చైర్మన్ చిట్టెడి సుధాకర్ రెడ్డి, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,కాంగ్రెస్ నాయకులు గాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మూడు చెక్కలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

సాయి శ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సేవలు.




**నల్లబెల్లి, (సింగిడి):** నల్లబెల్లి మండ లంలో మూడు చెక్కలపల్లి గ్రామంలో సాయి శ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ శిబిరాన్ని ప్రారం భించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్థులు, రోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శిబిరంలో సాయి శ్రీ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు డాక్టర్ ధరావత్ రామచంద్ నాయక్, డాక్టర్ హైమావతి, ఇతర వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సల హాలు, సూచనలు అందించారు. ఉచిత వైద్య సేవలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కవిత దేవు నాయక్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆమె అన్నారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుం డాఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలుదోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయి శ్రీ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీనియర్ నేత బీజేపీలో చేరిక



**నల్లబెల్లి, (సింగిడి):** నల్లబెల్లి మండలంలో మామిండ్ల వీరయ్యపల్లెకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇన్‌చార్జి మామిండ్ల మోహన్‌రెడ్డి బీజేపీలో చేరారు. నల్లబెల్లి మండల బీజేపీ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నా రు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీ వైపు వస్తుండటం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకునిదర్శ నమన్నారు. రాబోయే రోజుల్లో నర్సంపేటనియోజకవ ర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి గ్రామం లో సంస్థాగతంగా బీజేపీని విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బీజేపీలో చేరిన మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలతో పాటు నర్సంపేట నియోజక వర్గంలో రాణా ప్రతాప్‌రెడ్డి చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్‌రావు, మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి,ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారం క్రాంతికుమార్, యువ మోర్చా నాయకుడు తిమ్మాపురం శివ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలతో


## పేదలపై పెనుభారం



**నల్లబెల్లి, (సింగిడి):** నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుం బాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని AIFDW ఏఐ ఎఫ్డి డబ్ల్యు వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఆమె ప్రకటన విడుదల చేశారు. వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.వెయ్యికి చేరుకోవడంతో సామాన్యులపై అదనపు భారం పడుతోందన్నారు. గ్యాస్ ధరలను భరించలేక పేద కుటుంబాలు తిరిగి కట్టెల పొయ్యిలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మార్కెట్‌లో ఉల్లిగడ్డలు, వంటనూనెతో పాటు కందిపప్పు, పెసరపప్పు, బియ్యం, చింతపండు, పంచదార తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు. ధరల పెరుగుదలతో రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నాయని అన్నారు. పరిమిత ఆదా యం తో పెరిగిన నిత్యావసర ధరలను తట్టుకోలేక కుటుంబ నిర్వ హణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని మార్త సుధ విమర్శించారు. ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేలా తక్షణ చర్యలు చేపట్టాలని, వంటగ్యాస్ ధరతో పాటు నిత్యావసర సరుకుల ధరలను తగ్గిం చాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఉప శమనం కలిగించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు.

శ్రీశనేశ్వర స్వామికి భక్తి శ్రద్ధలతో

## భాద్రపద మాస తిలతైల అభిషేక పూజలు



**బిజినపల్లి (సింగిడి):** శ్రీ పరాభవ నామ సంవ త్సరం భాద్రపద మాసం శుక్ల పక్షం పాడ్యమి విదియ శనివారం ఉత్తర హస్త నక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు వేద మంత్రోచ్ఛారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అ-ర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తి మేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభి షేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi ఆదివారం 13-9-2026

కార్మికకర్షక గ్రామీణ పేదల కోసం

# నిరంతరం పోరాటం

**నడిపిన మహనీయుడు సీతారాం ఏచూరి**
**సిపిఎం మరిపెడ మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న**



**డోర్నకల్ /మరిపెడ (సింగిడి):** దేశంలో మత్తత శక్తులకు దోపిడి శక్తులకు వ్యతిరేకంగా కార్మిక కర్షక గ్రామీణ పేదల పక్షపాతిగా నిరంతరం పోరాటం సలిపిన మహనీయుడు సీతారాం ఏచూరి అని సిపిఎం మరిపెడ మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న కొనియాడారు. సెప్టెంబర్ 12న సీతారాం ఏచూరి రెండో వర్ధంతి మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించారు తాటికొండ అనంత చారి అధ్యక్షతన జరిగిన వర్ధంతిలో రాజన్న మాట్లాడుతూ నేడు దేశంలో రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకికవాదం ప్రమాదంలో ఉన్నాయని ఇలాంటి సమయంలో ఏ చూరి ఆశయాలు ఆయన చూపిన మార్గం ఎంతో అవసరమని ఆయన ఆశించిన విధంగా మతతత్వానికి వ్యతిరేకంగా ప్రజల ఐక్యత కోసం ప్రజాస్వామ్యం సోషలిస్టు వ్యవస్థ కోసం పోరాటం చేయడమే నిజమైన ఆయనకిచ్చే నివాళి అని అన్నారు. ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని కార్మిక కర్షక పోరాటాలు చేస్తామని వారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తాటికొండ అనంత చారి,ప్రజా సంఘాల నాయకులు పూల బోయిన వీరయ్య, శ్రీనివాస్,బద్రు,గుగులోతు రామదాసు, ఇస్లావత్ శీను, సాయిబాబా,ఉమేష్, లింగమూర్తి,సైదులు, బాలు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**మల్యాల, (సింగిడి):** మండల కేంద్రానికి చెందిన గుండేటి కవిత తన కొడుకుతో కలిసి బావిలో పడి మృతి చెందిన కుటుంబాన్ని శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు ప్రభుత్వం మృతురాలి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ హిందూజా ఫైనాన్స్ ఒత్తిడితో కవిత ఆత్మహత్య చేసుకుందాని ఫైనాన్స్ నిర్వాహకుల నుండి బెదిరింపులు లేకుండా చూడాలని ఆమె మృతికి కారణమైన ఫైనాన్స్ పై చర్యలు తీసుకోవాలని మల్యాల సీఐ రాజ్ కుమార్ కు ఫోన్ ద్వారా సూచించారు. మహిళా సంఘంలో తీసుకున్న అప్పును పూర్తిగా మాఫీ చేసి బీమా పథకం కింద పది లక్షలు మంజూరు చేయాలని పిడి రఘువరన్ ను ఫోన్ ద్వారా కోరారు. పెద్ద కుమారుడు నిఖిలేష్ కు చదువుకు అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొంతర వేణి శేఖర్, మిట్టపల్లి దశరథం, తదితరులు ఉన్నారు.

## నిరసనల్లో సంయమనం పాటించాలి: ఎస్పీ



**బిక్కనూర్, (సింగిడి):** నిరసనలు, ఆందోళనల సమ యంలో పోలీసులు సంయమనం పాటిస్తూ శాంతిభద్రతలను పరిరక్షిం చాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సూచించారు. శనివారం పోలీసు సిబ్బందికి బందోబస్తు విధులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన హక్కును గౌరవిస్తూ, చట్టబద్ధంగా వ్యవహరించాలని తెలిపారు. సోషల్ మీడియాలో నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయవద్దన్నారు. అలాగే ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమ్స్‌కు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆర్థిక, కుటుంబ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అనంతరం సిబ్బంది అభిప్రాయాలను ఎస్పీ తెలుసుకున్నారు.

### ముస్తాబవుతున్న గణేష్ మండపాలు



**వెల్గటూర్, (సింగిడి):**రానున్న వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో మండపాల నిర్మాణం జోరుగా సాగుతోంది. గణనాథుడు కొలువు తీరిన రోజు నుండి నిమజ్జనం వరకు వేడుకలు అంగరంగ వైభవంగా జరిపేందుకు యువత,ఉత్సవ కమిటీ సభ్యులు సమాయత్తం అవుతున్నారు. మండపాల ఏర్పాటు పనులను శరవేగంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా కూడా భక్తులు ఏ మాత్రం తగ్గడం లేదు. పలు మండపాల్లో ఇప్పటికే వినాయక విగ్రహాలు చేరుకుని,మండపం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నవ రాత్రులు జరుపుకోవాలని,మండపాల నిర్వాహకులు పోలీస్ వారు సూచించిన పోర్టల్ లో వివరాలు నింపి అనుమతి పొంది సహకరించాలని ఆలయ,ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

## ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి బోధన్ ఏసిపి శ్రీనివాస్



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బోధన్ ఏసిపి శ్రీనివాస్ సూచించారు. సాలురా మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో రాబోయే గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, విద్యుత్, అగ్నిప్రమాదాలు తదితర అంశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మం డపం వద్ద నిర్వాహకులు రాత్రి సమయాల్లో కచ్చితంగా కాపలా ఉండా లన్నారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖకు సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్అజ్మత్ నవాజ్, బోధన్ రూరల్ సీఐ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్లలో డీఈ తనిఖీ

**లోడ్, వోల్టేజ్ పరిస్థితిపై సమీక్ష.. భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచన**





**కాటారం, (సింగిడి):**కాటారం మండలంలోని ధన్వాడ, గం గారం 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను డీఈ(ఆపరేషన్ )నాగరాజు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్లలో విద్యుత్ లోడ్ పరిస్థితి, వోల్టేజ్ ప్రొఫైల్‌ను పరిశీలిం చారు. వల్లెం కుంట, తాడిచర్ల 33 కేవీ ఫీడర్లకు సంబంధించిన 33 కేవీ, 11 కేవీ ఫీడర్లపై లోడ్, వోల్టేజ్ పరిస్థితిని సమీక్షించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ స్తంభాలపై విధులు నిర్వహించే సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిం చాలని, రక్షణ పరికరాలను వినియోగిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని డీఈ నాగరాజు సూచించారు. తనిఖీలో కాటారం సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, లైన్‌మ్యాన్ ప్రవీణ్, కాటారం సెక్షన్‌కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం



**కమలాపూర్ (సింగిడి):**ప్రజలందరి భాగస్వామ్యం తోటే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ప్రతి శనివారం నిర్వహిస్తున్న ఊరు కోసం ఒక రోజు శ్రమదాన కార్యక్రమం 18వ వారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ పాలక వర్గం, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు ముళ్ళపొదలు తొలగించి శుభ్రం చేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు ఎవరి పరిసరాలను వారు పరిశుభ్రంగా చేసుకుంటే గ్రామం స్వచ్ఛ కమలాపూర్ గా మారుతుందన్నారు. పారిశుధ్య పరిరక్షణతోటే ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదనిపాధ్యాయురాలు చంద్రకళ,వార్డు సభ్యులు మార్క అశోక్, అవునూరి తిరుపతి, పిల్లి సతీష్, ఎండవెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, తుమ్మ రాజేష్, గంధసిరి బిక్షపతి, పుల్ల ఐలయ్య, మౌటం సంపత్, ఓస్కుల రత్నం, కనుకుంట్ల అరవింద్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల గళానికి కొత్త నాయకత్వం

**జిల్లా కమిటీ ఎన్నికల్లో చిట్టంపల్లి కుమారస్వామి, కండె స్వామికి కీలక బాధ్యతలు**







**భీమదేవరపల్లి (సింగిడి):** రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు మరింత బలమైన స్వరం వినిపించేలా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది. జిల్లా అధ్యక్షుడిగా గురిజాల తిరుపతి ఎన్నిక కాగా, భీమదేవరపల్లి మండలానికి చెందిన, జనరల్ సెక్రటరీగా చిట్టంపల్లి కుమారస్వామి, జాయింట్ సెక్రటరీగా కండె స్వామి కీలక బాధ్య తలు చేపట్టారు. ఉద్యోగుల సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధన, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం సమ ష్టిగా పనిచేయడమే తమ ప్రధాన లక్ష్యమని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ముఖ్యంగా చిట్టంపల్లి కుమారస్వామి, కండె స్వామి నాయ కత్వంలో ఉద్యోగుల సమస్యలకు మరింత ప్రాధా న్యం లభిస్తుందని సహచర ఉద్యోగులు ఆశాభా వం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉపాధ్యక్షు రాలిగా తాలపల్లి పావని, జనరల్ సెక్రెటరీలుగా ఎస్. సతీష్, జాయింట్ సెక్రెటరీగా నాగార్జున, ఆర్గనై జింగ్ సెక్రెటరీలుగా చక్రపాణి, మేకల రజిత, ట్రెజరర్లుగా ఇంతియాజ్, వి. రమదాన్ తదిత రులు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి ఉద్యో గులు, సహచరులు అభినందనలు తెలిపారు. “ఐక్యతే బలం.. హక్కుల సాధనే లక్ష్యం” అంటూ నూతన నాయకత్వం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# అంతర్గాం సర్పంచుల ఫోరమ్‌కు కొత్త సారథ్యం

**అధ్యక్షుడిగా ముక్కెర రాజా మౌళి ఏకగ్రీవ ఎన్నిక..**
**గ్రామాల అభివృద్ధికి సమష్టి కృషి**



**గోదావరిఖని, (సింగిడి):** అంతర్గాం మండల సర్పంచుల ఫోరమ్ నూతన కమిటీ కొలువు దీరింది. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్పంచుల సమావేశంలో గ్రామాల అభివృద్ధి, పంచాయతీల సమస్యలు, సర్పంచుల హక్కులు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం సర్పంచులందరి సమక్షంలో నూతన ఫోరమ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన మద్దిర్యాల గ్రామ సర్పంచ్ ముక్కెర రాజా మౌళిని అంతర్గాం మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గాదె స్రవంతి--సుధాకర్‌ను ఉపాధ్యక్షురాలిగా, గుంట బాపును జనరల్ సెక్రటరీగా ఎంపిక చేశారు.

**గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

నూతన కమిటీ ఎన్నిక అనంతరం సర్పంచులు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామపంచాయతీలకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఫోరమ్ వేదికగా సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. సర్పంచుల హక్కులు, పంచాయతీల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

**సర్పంచుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: రాజా మౌళి**

నూతనంగా ఎన్నికైన ఫోరమ్ అధ్యక్షుడు ముక్కెర రాజా మౌళి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మండలంలోని సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ఫోరమ్‌ను మరింత బలోపేతం చేస్తాం**

ఉపాధ్యక్షురాలు గాదె స్రవంతి--సుధాకర్, జనరల్ సెక్రటరీ గుంట బాపు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచులందరి సహకారంతో ఫోరమ్‌ను మరింత బలోపేతం చేసి, గ్రామాల సమస్యల పరిష్కానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

**పలువురు సర్పంచుల హాజరు**


ఈ సమావేశంలో అంతర్గాం మండలంలోని పలువురు సర్పంచులు అంగోతు రవినాయక్, గద్దల విమల, రాజయ్య, జూపాక శ్రీనివాస్, కొలిపాక చంద్రారెడ్డి, దార వేణి, జ్యోతి పరమేష్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకుడు మగ్గిడి రాకేష్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



**బోధన్ ప్రతినిది (సింగిడి):** బోధన్ పట్టణంలోని విజేత జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ జిఎంటి ఎండి 320 లయన్ బసవేశ్వర రావు హాజరై మాట్లాడారు. సమాజ నిర్దేశకులు గురువులేనని కొనియాడారు. విద్యతోనే ప్రతి ఒక్కరు రాణించడం జరుగుతుందని, విద్య నేర్పిన గురువును, జన్మనిచ్చిన తల్లితండ్రులను ఎప్పటికీ మరవకూడదని తెలిపారు. అనంతరశీ ప్రభుత్వ, ప్రవేట్ విద్యా సంస్థలకు చెందిన 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంఈఓ నాగయ్య, లయన్స్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ వేమూరి లక్ష్మి, జి ఈ టి పల్లెంపాటి శ్రీధర్, జీఎస్టీ శ్యాంసుందర్,జోన్ చైర్మన్ జెరూష, రీజినల్ చైర్మన్ రంగారావు, ఆచన్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు దుర్గారావు, సెక్రెటరీ రమణారెడ్డి, ట్రెజరర్ కైలాసప్ప, ప్రోగ్రాం చైర్మన్ రమణారెడ్డి, కో చైర్మన్ వెంకటేశ్వరరావు, మాస్టర్ ఆఫ్ శర్మని కృష్ణమోహన్, చార్టర్ ప్రతినిధులు గాంధీ,హరిబాబు, సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ఇ. శంకర్, మిద్దెల రాజు, చక్రవర్తి, సురేష్, బండారి ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి



**బోధన్ ప్రతినిధి (సింగిడి):**బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలోసిపిఎం పార్టీ బోధన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతిని నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఏషాలగంగాధర్. మాట్లాడుతూ సీతారాం ఏచూరి రాజ్యసభ సభ్యుడిగా పనిచేస్తూ ప్రజలు, రైతులు వ్యవసాయ కూలీలు, కార్మికులు,విద్యార్థుల సమస్యలపై పోరాడారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్ష ఉద్య మాల బలోపేతానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ సభ్యులు బాలయ్య,మండల కమిటీ సభ్యులు ప్రకాష్, నల్ల సాయిలు. లింగం. దండు సాయిలు. శ్రీనివాస్, బోయి సాయిలు రాజేందర్. గంగాధర్. ఎగొండ, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వద్దు-భవిష్యత్తు ముద్దు...



**ఆర్మూర్ , (సింగిడి):** జీవితాలను చిత్తు చేస్తున్న మత్తును వీడితేనే మంచి భవిష్యత్తు, కుటుంబ సభ్యులు సైతం ఏలాంటి ఓడు దుడుకులు సంతోషంగా ముందుకు సాగుతుందని,ఈగల్ ఫోర్స్ అడ్వైజర్ కొండవీటి శ్యామ్ ప్రసాద్, మోర్తాడ్ మండల ఎస్సై, బి.రాము, మోర్తాడ్ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ స్పష్టం చేశారు. కొందరి లాభాపేక్ష,మరికొందరికి ప్రాణ సంకటంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ సేవించడం వల్ల కుటుంబానికి నష్టమే మిగులుతుందని,పల్లె పొలిమేరలోకి చేరుతున్న గంజాయిని తరిమేందుకు ప్రజలు సిద్ధం కావాలని వారుపిలుపునిచ్చారు. చిన్నారులను గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి స్థితిగతులను పరిశీలించాలన్నారు. ప్రజల భద్రతే పోలీస్ ల భాధ్యత అని, ప్రజలు సమాచారం అందిస్తే తప్పుడు విధానాలకు పాల్పడే వారిని అరికట్టవచ్చని స్పష్టం చేశారు. గ్రామాల్లో మత్తు పదార్థాలు విక్రయించే వారి సమాచారం అందించాల్సిన బాధ్యత మనపైనే ఉందని, సమాచారం అందించే వ్యక్తుల పేర్లను పోలీస్ శాఖ గోప్యంగా ఉంచుతుందన్నారు. తొందరగా వారిని పట్టుకొని వారిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా సి.పి. ఆదేశాల మేరకు ఇప్పటికి అనేక గ్రామాల్లో అనేక చైతన్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోగా ఆనంద్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వై. శ్రీ. ఎలాల శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఏలాల రమేష్ రెడ్డి, పోలీసులు, నాయకులు, పాల్గొన్నారు.



## చనిపోతూ మరొకరికి చూపు నిచ్చాడు

**వెల్గటూర్, (సింగిడి):**ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ఎండపల్లి మండల తెరాస పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ అకాల మరణంతో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శనివారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సింహాచలం జగన్ నేత్రాలను కుటుంబసభ్యుల సమ్మతితో ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి దానం చేసి ఉదారత చాటుకున్నారు. గ్రామంలో,మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో మంచి పేరు సంపాదించుకున్న జగన్ చనిపోయాక కూడా మరొకరికి చూపునివ్వడం పట్ల ఆయన మంచి మనసుపట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**కొల్చారం (సింగిడి):** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోని ఏడుపాయల ఫస్ట్ బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. చిన్నచింత కుంట గ్రామానికి చెందిన గొల్ల అనిల్ కుమార్ (22) తన స్నేహి తులతో కలిసి స్కూటీ నం. TS08 HZ 2294పై ఏడుపాయల ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా, సాయంత్రం సుమారు 5 గంటలకు ఏడుపాయల నుంచి ఏడుపాయల టీ-జంక్షన్ వైపు ప్రయా ణిస్తున్న సమయంలో, అతివేగం నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో గొల్ల అనిల్ కుమార్ తలకు తీవ్ర గాయమైంది. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారిం చారు. మృతుడి భార్య గ్యారంగుల అనిత , చిన్న చింతకుంట గ్రామం, ఆత్మకూర్ మండలం, వనపర్తి జిల్లా, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసి, ఘటనపై దర్యాప్తు చేపట్టారు.


హిందీ భాషా వైభవం..

## కేజీబీవీలో వేడుక



**కాటారం, (సింగిడి):**కాటారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ముందస్తుగా హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాష ఔన్నత్యాన్ని చాటేలా విద్యార్థినులు పాటలు, నృత్యాలు, ఉపన్యాసాలు, నాటికలు, చిత్రలేఖన ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ చల్ల సునీత రచించిన ‘దేవనాగరి లిపిలో వ్రాయబడిన భాషరా’ పాటను ఇంటర్మీడియట్ విద్యార్థినులు వర్షిణి, అర్చనలు ఆలపించారు. హిందీ భాష గొప్పతనం, ప్రాధాన్యతను హిందీ ఉపాధ్యాయురాలు రాజమణి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ “కోట్లాది ప్రజల గుండెచప్పుడు హిందీ భాష” అని పేర్కొన్నారు. విద్యార్థినులు హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు రాజమణి, విజయ, సుజాత, స్వప్న, సరిత, కవిత, మౌనిక, శ్రావ్య, లక్ష్మి, రిబ్కా, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మహిళ మృతి



**కొల్చారం, (సింగిడి):**కొల్చారం మండలం పోతం శెట్టిపల్లిలో శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బ్రహ్మాండ్లపల్లి పారిజాత (50), గృహిణి, ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె చీరకు మంటలు అంటుకు న్నాయి. దీంతో ఆమెకు తీవ్ర కాలిన గాయాలు కాగా, అక్కడికక్కడే మృతి చెందారు. మంట లను గమనించిన పొరుగువారు రాచమల్ల శ్రీనివాస్ గౌడ్ , ముద్దంగుల యెల్లమ్మ వెంటనే అక్కడికి చేరుకున్నప్పటికీ, అప్పటికే పారిజాత తీవ్రంగా గాయపడి మృతి చెందారు. సమాచారం అందుకున్న ఆమె కుమారుడు బ్రహ్మాండ్లపల్లి నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన బాల్కొండ కాంగ్రెస్ నాయకులు సునీల్ రెడ్డి



**ఆర్మూర్ , (సింగిడి):**తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనంల, సినిమాటోగ్రఫి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో స్వయంగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్లో ఉన్న వాళ్ళు అభివృద్ధి పనుల, పలు అభివృద్ధి పనులను చేపట్టాలని, వాటికి 250 కోట్ల రూపా యలు నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన అందజేశారు. అంతేకాకుండా గోదావరి పుష్కరాల నేపథ్యంలో నియోజకవర్గంలో ఉన్న పుష్కర ఘాట్ల రోడ్ల నిర్మాణాలకు, పలు అభివృద్ధి పనులకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు కృషి చేయాలని రాష్ట్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి విన్నవించిన పలు అభివృద్ధి పనుల నిమిత్తమై మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రికిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

**మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత**
**ప్రజల చెంతకే ఆరోగ్య సేవలు**
**ప్రజా ఆరోగ్యం పై వైస్ చైర్మన్ ప్రత్యేక దృష్టి**
**10 వ వార్డులో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన**





**సుల్తానాబాద్,(సింగిడి):** ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్‌లోఉన్న ఆమె కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి మం చి స్పంద న లభించింది. ఈ సందర్భంగావైస్ చైర్‌పర్సన్ అం తటి పుష్ప లత మాట్లాడుతూ.. సుల్తానాబాద్ ప ట్టణ ప్రజలతో పాటు 10వ వార్డు ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యం లో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు. డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యా ధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజారోగ్య ప రిరక్షణలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, దోమ ల నివారణ చ ర్యలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు అందు బాటులో ఉంటానని పేర్కొన్నారు. ప్రజలకు అవస రమైన ఆరోగ్య సేవలను చేరువ చేయడమే ల క్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిర నిర్వా హకులు, వార్డు పెద్దలు, స్థానిక ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

# నమ్మకానికి పదవి.. బాధ్యతలకు నర్సింగ్

**ఎస్సీ సెల్ వైస్**
**చైర్మన్‌గా నర్సింగ్**

**మంచిర్యాల, (సింగిడి):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా నర్సింగ్ జె నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు బాధ్యతలు అప్పగించారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వానికి నర్సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్‌తో పాటు తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**ఎస్సీ సెల్ బలోపేతమే ధ్యేయం..**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీకి అంకిత భావంతో సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎస్సీ సెల్‌ను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ ఇచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతానని తెలిపారు.

# పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛకు బాటలు!

**సొంత ఆదాయంపై చట్ట సవరణకు సర్పంచుల హర్షం**
**ప్రభుత్వ పెద్దల చిత్రపటాలకు పాలాభిషేకం**



**గోదావరిఖని (సింగిడి):** గ్రామపం చాయతీల ఆర్థిక స్వావలం బనకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసిందని సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామపంచాయ తీలు సమకూర్చుకునే సొంత ఆదాయాన్ని ట్రెజరీ లో జమ చేయకుండా, పంచాయతీ బ్యాంకు ఖాతాలోనే నిల్వ ఉంచి.. గ్రామసభ తీర్మానం మేరకు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా పంచాయతీరాజ్ చట్టంలో సవరణకు అసెంబ్లీ ఆమోదం తెలపడాన్ని స్వాగతించారు.

**గ్రామాభివృద్ధికి మరింత ఊతం**

ఈ చట్ట సవరణతో గ్రామపంచాయతీలకు తమ అవసరాలకు అనుగుణంగా నిధులను వినియోగించుకునే అవకాశం కలుగుతుందని సర్పంచులు పేర్కొన్నారు. స్థానిక అవసరాల పై గ్రామసభలో నిర్ణయం తీసుకుని నిధులు ఖర్చు చేసే వెసులుబాటు రావడం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

**సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**

చట్ట సవరణకు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే



మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.

**సర్పంచుల కష్టాలకు పరిష్కారం**

అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్‌కుమార్ గౌడ్‌తో పాటు పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. గతంలో గ్రామపంచాయతీలకు నిధుల కొరత కారణంగా అభివృద్ధి పనులు చేపట్టడంలో సర్పంచులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం తీసుకున్న నిర్ణయం గ్రామపంచాయతీలకు ఆర్థిక పరిపుష్టిని అందించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాప్రయోజన నిర్ణయాలకు ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్‌కుమార్ గౌడ్, సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్, సర్పంచులు ముక్కెర మొగిలి, గుంట బాపు, గద్దల విమల-రాజయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డు లింగమూర్తి, పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పంటల సర్వేకు రైతులు సహకరించాలి

**72 గంటల్లో వివరాల సవరణకు అవకాశం**
**చిన్నబొంకూర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన**
**వ్యవసాయ అధికారి పైడితల్లి**

**సుల్తానాబాద్,(సింగిడి)::** సుల్తానాబాద్ మండ లంలోని చిన్నబొంకూర్ గ్రా మం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న డిజిటల్ పంటల సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోం ది. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి పైడితల్లి క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే పనులను పరిశీలి ంచారు. వాలంటీర్లు మొబైల్ ద్వారా చేప డుతున్న భౌగోళిక గుర్తింపు, పంట వివరాల నమో దును ఆమె స్వయంగా పర్యవేక్షిం చారు. ప్రతి ఎక రాసాగు వివరాల ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కాగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులు కూడా సర్వే సమయంలో వాలంటీర్లకు పూర్తి సహకారం అందించాలని కో రారు.

**రైతుల మొబైల్‌కు సందేశం..**

వాలంటీర్లు రైతుల సమక్షంలో నమోదు చేసిన పంట వివరాలు సంబంధిత రైతు నమోదిత ఫోన్ నంబర్‌కు సంక్షిప్త సందేశం ద్వారా పంపిస్తారని పై డితల్లి తెలిపారు. సందేశం అందిన వెంటనే సాగు విస్తీర్ణం, పంట రకం, సర్వే నంబర్ తదితర వివ రాలను రైతులు పరిశీలించుకోవాలని సూచిం చారు. వివరాల్లో ఏదైనా తప్పు ఉన్నట్లు గుర్తిస్తే సందేశం అందిన 72 గంటల్లోపు స్థానిక వ్యవసా య సిబ్బందిని సంప్రదించి సవరణలు చేయించుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన అనం తరం వివరాల్లో



మార్పులకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. మండ లంలోని రైతులందరూ డి జిటల్ పంటల సర్వేకు వాలంటీర్లకు సహకరించా లని వ్యవసాయ అధికారి పైడి తల్లి విజ్ఞప్తి చేశారు.

# మండపం పెడుతున్నారా..? ముందే నమోదు చేసుకోండి!

**అనుచిత**
**పోస్టులకు ఇక చెక్!**
**శ్రీరాంపూర్ సీఐ అశోక్**

**మంచిర్యాల(సింగిడి):** సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా విమర్శలు చేయడం, విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు, ఫొటోలు ప్రచారం చేయడంపై కఠినంగా వ్యవహరిస్తామని శ్రీరాంపూర్ సీఐ అశోక్ హెచ్చరించారు. రానున్న వినాయక చవితి వేడుకల సందర్భంగా పలు సూచనలు తెలిపారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీ సేలా దుష్ప్రచారం చేయడం, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా ధ్రువీకరణ లేని సమాచారాన్ని పోస్టు చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణిస్తామని తెలిపారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో అనుచిత, అభ్యంతరకర పోస్టులను షేర్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గ్రూపుల్లో ఇలాంటి పోస్టులు షేర్ అయితే సంబంధిత పోస్టు చేసిన వారితో పాటు గ్రూప్



అడ్మిన్‌పై నా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రూపులో జరుగుతున్న సమాచార మార్పి డిపై అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**24 గంటలూ నిఘా..**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాకుండా పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సీఐ వెల్లడించారు. 24/7 సామాజిక మాధ్యమాలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అనుచిత పోస్టులను రూపొందిం చడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**మండపం పెడుతున్నారా..?**
**ముందే నమోదు చేసుకోండి!**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న వేళ.. గణేష్ మం మండ పాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సీఐ సూచించారు. మండపాల వివరాలు ముందుగానే పోలీసు శాఖకు అందితే.. ఆయా ప్రాంతాల పరిస్థితు లకు అనుగుణంగా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను సమర్థంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలి పారు. మండపాల సంఖ్య, ప్రాంతాలు ముందుగానే తెలిసినందున రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచ రణ రూపొందించవచ్చన్నారు. వినాయక ఉత్సవాల సమయంలో మండపాల వద్ద భక్తుల రాకపోకలు పెరగడంతో పాటు వాహ నాల రద్దీ కూడా అధికమయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముం దస్తు చర్యలు తీసుకునేందుకు ఆన్‌లైన్ నమో దు ఉపయోగపడుతుందని అధికారు లు పేర్కొంటున్నారు. మండపాల నిర్వాహకులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసుశాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. గణేష్ మండపాల ఆన్‌లైన్ నమోదు కేవలం అనుమతి ప్రక్రియగా కాకుండా.. భద్రతా నిర్వహణకు అవసరమైన ముందస్తు సమాచార వ్యవస్థగా చూడాల్సిన అవసరం ఉంది. భక్తిశ్రద్ధలతో జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా సాగేందుకు నిర్వాహకులు, భక్తులు, పోలీసుశాఖ పరస్పరం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా మండపాల నిర్వాహకులు పోలీసుశాఖ అధికారిక పోర్టల్‌లో వివరాలను నమోదు చేసుకుని సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# గురువుల సేవలకు నీరాజనం

**ఉత్తమ ఉపాధ్యాయులకు**
**సన్మానం**
**కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,(సింగిడి):** ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమో దు పెరగడంలో ఉపాధ్యాయుల కృషి కీలక మని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల లో నమ్మకం పెంపొందించేందుకు ఉపా ధ్యాయుల అంకితభావం ప్రధాన కారణ మని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లో సైతం విద్యార్థుల నమోదును మరింత పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, బోధనలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్‌ను పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయ వృత్తి లో కీలకమైన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో వ్యవహరి స్తూ అదే లక్షణాలను విద్యార్థులలో పెంపొ ందించాలని, విభిన్న బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. సాంకేతి కత ఆధారంగా ప్రతి ఒక్కరికీ నేర్చుకునే అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించ డం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యా యులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అంది ంచామని, ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలను, సాంకేతికతను నేర్చుకుం టూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని నిర్మాణాత్మకంగా స్వీకరించి విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడేలా పని చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యార్థుల నమోదు, ఉత్తీర్ణతలో ముందు వరుసలో ఉండటం ఉపాధ్యాయ వర్గానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భం గా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనలో, పాఠశాలల అభివృద్ధిలో తమ వంతు పాత్ర, అనుభవాలను వివరించారు. ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ని 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్రోల్మెంట్ సాధించిన 20 పాఠశా లల ప్రధానోపాధ్యాయులకు అవార్డులు, ఎన్.ఎం.ఎం.ఎస్. ద్వారా అధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లు సాధించిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్.ఎస్.సి. ఎన్రోల్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్‌ను అధికారులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

# భక్తితో వినాయక వేడుకలు

**పర్యావరణ పరిరక్షణపై అవగాహన**
**ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్,(సింగిడి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తితో పా టు పర్యావరణ పరిరక్ష ణకు ప్రాధాన్యం ఇవ్వాల ని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి సూచించారు. వినాయక చవితిని పురస్కరించు కుని శుక్రవారం సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాల లో ముందస్తుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడు తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా పండుగ ను జరుపుకోవాల్సి న అవసరాన్ని విద్యార్థులకు వివరించా రు. పండు గల విశిష్టత, ఆధ్యాత్మిక-సాంస్కృతిక ప్రాధాన్య తను విద్యార్థులకు ప్రత్యక్ష కార్యక్రమాల ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు. అనంతరం వి ద్యార్థులు భక్తిగీ



తాలు, ప్రసంగాలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పా ల్గొన్నారు.

# వృద్ధుల చెంతకు విద్యార్థుల ఆప్యాయత





**పాఠ్యాంశాన్ని ఆచరణలో చూపించిన**
**శ్రీ చైతన్య విద్యార్థులు**
**వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం**
**మానవీయ విలువలపై అవగాహన**

**రామగుండం (సింగిడి):** పుస్తకాల్లో చదివిన పాఠాలను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా వాటిని ఆచరణలో చూపిస్తూ శ్రీ చైతన్య హైస్కూల్, ఎన్టీపీసీ టౌన్‌షిప్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థులు మానవీయతను చాటుకున్నారు. తెలుగు పాఠ్యాంశంలోని "నాయనమ్మ అద్భుతమైన సెలవులు" అంశాన్ని ఆధారంగా చేసుకుని ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని సందర్శించారువృద్ధాశ్రమంలోని పెద్దలను ఆత్మీయంగా పలకరించిన విద్యార్థులు వారితో కొంత సమయం గడిపారు. అనంతరం వృద్ధులకు పండ్లు, ఫలాలు, వంట సామాగ్రిని అందజేసి తమ వంతు సహాయాన్ని అందించారు. విద్యార్థుల ఆప్యాయతతో వృద్ధాశ్రమంలో ఆనంద కర వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పెద్దలను గౌరవించడం, కుటుంబ బంధాలను కాపాడుకోవడం, బంధుత్వాల విలువను గుర్తించడం, ఆప్యాయత-అనురాగాలతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వివరించారు. విద్యార్థుల్లో కేవలం విద్యా జ్ఞానమే కాకుండా సేవాభావం, బాధ్యత, క్రమశిక్షణ, మానవత్వం, సామాజిక స్పృహ వంటి విలువలను పెంపొందించాలనే లక్ష్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫౌండర్ ఝాన్సీ మేడం రూపొందించిన వ్యక్తిత్వ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్, అడ్మిన్ ఆఫీసర్ నరేంద్ర, డీన్ రమేష్, ప్రైమరీ ఇన్‌చార్జి శైలజ, తెలుగు ఉపాధ్యాయురాలు సుమతి, పీఈటీ శృతి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్ వస్తోంది.. వైద్యానికి దారేది?

**పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో**
**ఏఐటీయూసీ విఫలం**

**మంచిర్యాల,(సింగిడి):** పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో గుర్తింపు పొందిన కార్మిక సంఘం ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని అఖిల భారతీయ కోల్ మైన్స్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షు డు పులి రాజారెడ్డి విమర్శించారు. సింగరే ణి ప్రధాన కార్యాలయంలో యాజమాన్యంతో గుర్తింపు పొందిన కార్మిక సంఘం ప్రతినిధులు నిర్వహించిన చర్చల్లో పెన్షనర్లకు సంబంధించిన ప్రధాన సమస్యలను ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. పెన్షన్ జీవితం అంటే ప్రశాంతంగా గడపాల్సిన వృద్ధాప్యం. అయితే సింగరేణి పెన్షనర్లకు మాత్రం అనేక సమస్యలు ఆ ప్రశాంతతను దూరం చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా వైద్య బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా వృద్ధులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసర వైద్యం అవసరమైన సమయంలో చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి రావడం ఆందోళనకరమన్నారు. ప్రిస్క్రిప్షన్ పేరుతో ఆస్పత్రుల్లో పెన్షనర్ల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పరిస్థితిని ఆయన ప్రస్తావించారు. పదవీ విరమణ అనంతరం పరిమిత ఆదాయంతో జీవిస్తున్న వృద్ధులకు ఇలాంటి అదనపు ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయని తెలిపారు. సీపీఆర్ఎంఎస్ కార్డు లేని పెన్షనర్లకు కూడా ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య ఖర్చుల పరిమితిని రూ. 8 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినప్పటికీ.. ఆ నిర్ణయం అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ప్రతి సంవత్సరం వైద్య ఖర్చుల కోసం రూ. 25 వేల చొప్పున అందించే విధానాన్ని అమలు చేయాలని కోరారు. సీపీఆర్ఎంఎస్ కార్డు పొందలేకపోయిన పెన్షనర్లకు మరోసారి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెన్షనర్ల సమస్యలపై సమావేశాలు, చర్చలు జరుగుతున్నప్పటికీ.. ఒక్క ప్రధాన సమస్యనైనా పరిష్కరించినట్లు ప్రకటించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన కార్మిక సంఘం పదవీకాలం ముగిసే దశకు చేరుకున్నా పెన్షనర్ల సమస్యలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం విచారకరమన్నారు పెన్షనర్ల వైద్య సమస్యలతో పాటు ఇతర సమస్యలను కూడా భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. సింగరేణి అభివృద్ధిలో జీవితకాలం భాగస్వాములైన పెన్షనర్లకు వృద్ధాప్యంలో గౌరవప్రదమైన, భరోసాతో కూడిన జీవితం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు.



# ఒప్పంద ప్రాతిపదికన వైద్య పోస్టుల భర్తీ

**కొమురం భీం ఆసిఫాబాద్(సింగిడి):** జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న వైద్య బోధనా సిబ్బంది పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ల పోస్టులను ఏడాది కాలపరిమితితో



ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య, శిక్షణ అందించడంతోపాటు అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన బోధనా సిబ్బందిని సమకూర్చనున్నట్లు వివరించారు. వైద్య విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతోపాటు ఆసుపత్రిలో రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్లు తెలిపారు.

# రేవంత్ రెడ్డి పాలనలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు

**చదువుకునే పిల్లలకు కౌన్సిలర్**
**పద్మ అబ్బయ్య గౌడ్ చేయూత**
**14వ వార్డులో ఉచిత యూనిఫామ్‌లు,**
**షూస్ పంపిణీ**
**హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్**
**బిరుదు రాధాకృష్ణ**





**సుల్తానాబాద్,(సింగిడి):** పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువుకు అండ గా నిలుస్తూ సుల్తా నాబాద్ మున్సిపల్ పరిధి లో ని పూసాల 14వ వార్డులో సేవా కార్యక్రమం నిర్వ హించారు. కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వి ద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, షూస్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మె ప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫాం లను మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, స్థానిక కౌన్సిలర్ తో విద్యార్థులకు అందజేశారు. అనం తరం చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు విద్యా ర్థుల తో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ వారితో ఆ త్మీయంగాముచ్చటించారు. విద్యార్థులవిద్యాభ్యా సం, భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకుని వా రిని ప్రోత్సహించారు. విద్యా ర్థులకు అవసరమైన సహకారం అందిస్తూ చదువుపై భరోసా కల్పించ డం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఈర్ల స్వరూ పశేఖర్, ఉట్ల వరప్రదీప్, గాదాసు మం జుల-రవీందర్, తొర్రికొండ ప్రభాకర్, శంకరమ్మ ఓ దెలు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బండ మాధ వి, మెప్మా మహిళా సంఘాల ప్రతినిధులు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నా సినిమాలను నేను చూడలేను



ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.



singidinews@gmail.com

## నవ్వులు పూయిస్తున్న 'ఆదర్శ కుటుంబం' టీజర్




**వెండితెరపై కుటుంబ కథా చిత్రాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన విక్టరీ వెంకటేష్ , మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో తెరకెక్కిన మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'ఆదర్శ కుటుంబం'. మొదటి నుంచి సినీ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తున్న ఈ చిత్రం నుంచి ఎట్టకేలకు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసిన టీజర్ అధికారికంగా విడుదలైంది. తొలుత ప్రకటించిన సమయానికి కాస్త ఆలస్యమైనప్పటికీ చిత్ర బృందం రీ-షెడ్యూల్ చేసిన సమయానికి టీజర్‌ను యూట్యూబ్ వేదికగా విడుదల చేసి అభిమానులకు పసందైన వినోదాన్ని పంచింది.**

తాజాగా విడుదలైన 'ఆదర్శ కుటుంబం' టీజర్ ఆద్యంతం ఆహ్లాదకరమైన వినోదం, ఆకట్టుకునే భావోద్వేగాలతో సాగింది. విక్టరీ వెంకటేష్ మార్క్ సహజ నటన, టైమింగ్‌తో పలికించిన సంభాషణలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు త్రివిక్రమ్ తనదైన శైలి చమత్కారమైన డైలాగ్స్, కుటుంబ బంధాల ప్రాధాన్యతను చాటే సన్నివేశాలతో మరోసారి మ్యాజిక్ చేశారు. వెంకీలోని ఫ్యామిలీ మ్యాన్ ఇమేజ్‌ను, త్రివిక్రమ్ రాతలోని పదునును సరిగ్గా మేళవించి ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మలిచినట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. డబ్బుకి సబ్బుకి ఓ పోలికుంది... మొదటిది చూస్తుండగానే కరిగిపోద్ది, రెండో ఆలోచించేలోపే అరిగిపోద్ది, అడుక్కునేవాళ్లకైనా ఆదివారం ఉంటుంది గానీ ఈ అప్పులోళ్లకి ఉండదు' అనే డైలాగ్స్ త్రివిక్రమ్ మార్క్‌ని చూపిస్తున్నాయి. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండటంతో మొదటి నుంచే ఈ జోడీపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి ఉంది. టీజర్‌లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వెంకటేష్‌తో ఆమె మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఫ్రెష్‌గా ఉండటంతో పాటు ఆమె పాత్రకు కూడా కథలో బలమైన ప్రాధాన్యత ఉన్నట్లు విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఇప్పటివరకు సినిమా నేపథ్యంపై పూర్తి గోప్యత పాటించిన చిత్ర బృందం.. ఈ టీజర్ ద్వారా కథా వాతావరణాన్ని, పాత్రల స్వభావాన్ని పరిచయం చేస్తూ అంచనాలను ఒక్కసారిగా రెట్టింపు చేసింది. ఫ్యామిలీ ఫన్, ఎమోషన్స్‌తో పాటు క్రైమ్ అంశాలు కూడా ఈ కథలో జోడించినట్లుగా టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. మరోవైపు ఈ మూవీ రిలీజ్ వాయిదా అంటూ జరుగుతోన్న ప్రచారానికి మేకర్స్ మరోసారి చెక్ పెట్టారు. 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 2నే థియేటర్లలోకి రానుందని టీజర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.

## తెలుగులోకి 'హనుమాన్ అంశ్'

రూ. 2 కోట్లతో తీసిన సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 150 కోట్లకు పైగా కలెక్ట్ చేసిందంటే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. అది కూడా ఎలాంటి స్టార్ కాస్ట్, ప్రమోషన్లు, అంచనాలు లేకుండా సైలెంట్ బాలీవుడ్ లో రిలీజ్ అయిన ఓ చిన్న సినిమా గురించి ఇప్పుడు యావత్ దేశం మొత్తం మాట్లాడుకుంటుంది. అదే "హనుమాన్ అంశ్" చిత్రం.. ఈ సినిమాను ఇంతలా ఆదరించడానికి గల కారణం ఏంటి..? అని అనుకుంటున్నారా..? ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవితం ఆధారంగా ఈ సినిమా రూపొందింది. కేవలం ప్రేక్షకుల మౌత్ టాక్ తో పుంజుకుని ఇప్పుడు ఏకంగా రూ. 150 కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది. అయితే ఇప్పుడు ఈ మూవీ తెలుగులోనూ రాబోతోంది. టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ హనుమాన్ అంశ్ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. త్రివిక్రమ్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18 న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయనుంది. నీమ్ కరోలి బాబా భక్తుల భావోద్వేగాలను, ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించిన ఈ ఆధ్యాత్మిక సినిమా తెలుగు ప్రేక్షకులను కూడా ఎంతగానో ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. భక్తి రస చిత్రాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ముందుంటారు. ఆ కారణంతోనే ఈ సినిమాను తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఇక హనుమాన్ అంశ్ చిత్రానికి విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించారు. అలాగే ఈ చిత్రంలో శోభినావ్ సత్య, విహాన్ శెడ్గే ప్రధాన పాత్రల్లో నటించారు.





## కొత్త సినీ యుగానికి శ్రీకారం శ్రీమద్భాగవతం

సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ భారతీయ సినిమా ప్రపంచంలో ఒక నూతన శకానికి శ్రీకారం చుడుతోంది. ఒకప్పుడు 'రామాయణ్', 'శ్రీ కృష్ణ' వంటి అజరామరమైన దృశ్య కావ్యాలతో కోట్లాది మంది భారతీయుల ఇళ్లల్లో, హృదయాల్లో భక్తిపరవశాన్ని నింపిన రామానంద్ సాగర్ కుటుంబం.. ఇప్పుడు అదే ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని వెండితెరపై అత్యంత వైభవంగా ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. భారతీయ పురాణ చరిత్రలోనే అత్యంత విస్తృతమైన కథా సముద్రం 'శ్రీమద్భాగవతం'. ఈ పవిత్ర గాథను కేవలం రెండు మూడేళ్ల వ్యవధిలో లేదా ఒకే సినిమాలో చూపించడం సాధ్యం కాదు. అందుకే దీనిని ఒక భారీ సినిమాటిక్ యూనివర్స్‌గా మలచి, మొత్తం ఏడు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ ఆధ్యాత్మిక మహాగాథలో తొలి అడుగుగా 'శ్రీమద్భాగవతం: పార్ట్ వన్ – విష్ణురథ' రూపుదిద్దుకుంటోంది. దివంగత రామానంద్ సాగర్ వారసత్వపు బాధ్యతలను ఆయన మనవళ్లు ఆకాశ్ సాగర్ చోప్రా, అమృత్ సాగర్ తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. '1971' చిత్రంతో జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని అందుకున్న అమృత్ సాగర్, అనుభవజ్ఞుడైన ఆకాశ్ సాగర్‌తో కలిసి ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పాత తరం భావోద్వేగాలను, భక్తి శ్రద్ధలను కాపాడుతూనే.. నేటి తరం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఆధునిక సినిమాటిక్ శైలిలో ఈ కథను మలుస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ రామోజీ ఫిల్మ్ సిటీలో వైభవంగా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ కోసం అత్యంత భారీ సెట్లు, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాచీన పౌరాణిక ప్రపంచాన్ని విజువల్ వండర్‌గా మార్చేందుకు అంతర్జాతీయ సాంకేతిక నిపుణులు భాగస్వాములవుతున్నారు. వంటి ప్రపంచ ప్రసిద్ధ చిత్రాలు, సిరీస్‌లకు పనిచేసిన ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ నిపుణుడు క్లైడ్ ఎడ్వర్డ్స్ ఈ చిత్రానికి పనిచేస్తుండటం విశేషం.


Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737